ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

22-10-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 262, పేజీలు : 10+4 వెల : 6.50

**లిజ్‌ట్రస్ రాజీనామాతో సందిగ్ధంలో భారత్ వాణిజ్య ఒప్పందం** 5లో

**అగ్నిప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతం**

# ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రణాళిక



## వెలిగొండ టన్నెల్-2లో 3.4 కిలో మీటర్లు సొరంగం పనులు పూర్తి చేయాలి

## జూన్ నాటికి కుప్పం బ్రాంచి కెనాల్ పూర్తి

## ఆర్‌అండ్‌ఆర్ పనుల్లో 41.15 మీటర్ల వరకు సహాయ పునరావాసంపై దృష్టి

## సాగునీటి ఎత్తిపోతల పథకాల పర్యవేక్షణకు రైతు కమిటీలు

## జలవనరుల శాఖ, పోలవరం పనులపై సిఎం జగన్ సమీక్ష

**విజయవాడ, అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్వహణపై ప్రభుత్వం పూర్తి దృష్టిని కేంద్రీకరించిందని సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. సాగునీటి వనరులను సమృద్ధి అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా రాష్ట్రంలోని అన్ని ఎత్తిపోతల పథకాలు(లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్) నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.విజయవాడ ప్రకాశం బ్యారేజీకి దిగువన మరో ఆనకట్ట నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.పోలవరం ప్రాజెక్టు సంబంధించి అన్ని సాంకేతిక అడ్డంకులను తొలిగించుకుని,నిర్మాణ పనుల్లో వేగవంతంగా ముందుకు వెళ్ళేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వెలిగొండ టన్నెల్-2లో మిగిలి ఉన్న 3.4 కిలో మీటర్లు సొరంగం పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చినట్లు వివరించారు.కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు కుడా జూన్ కల్లా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారుల నివేదికనుసరించి చెప్పారు.ఏపీలో జలవనరుల శాఖ, పోలవరం ప్రాజెక్టు పనులపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తన వ్యక్తిత కార్యాలయంలో శుక్రవారం సమీక్షను నిర్వహించారు.ఈ సమావేశంలో పోలవరం ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ ఈసీఆర్ఎఫ్ డ్యాంలో కోతకు గురైన ప్రాంతంలో చేపట్టే పనుల ప్రణాళికపై అధికారులతో సీఎం జగన్ చర్చించారు.డ్యాం ప్రస్తుత పరిస్థితులను అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.గోదావరిలో వరద కొనసాగుతుందని, ప్రస్తుతం రెండున్నరలక్షల క్యూసెక్కుల వరద నీరుఉందని అధికారులు సీఎం జగన్‌కు వివరింఆరు.ఈసీఆర్ఎఫ్ డ్యాంలో ఎటువంటి పనులు చేపట్టాలన్నా ముందు కోతకు గురైన ప్రాంతంలో పరీక్షలు చేయాలని అధికారులు సీఎం తెలిపారు.ఈ పరీక్షల్లో వెల్లడైన అంశాలు,దాని తరువాత డిజైన్లు ఖరారు పూర్తయితే తప్పించి పనులు చేయలేమని అధికారులు స్పష్టం చేసారు.కోతకు గురైన ప్రాంతంలో పరిస్థితులు, డయాఫ్రం వాల్ పటిష్టతపై నిర్ధారణల కోసం పరీక్షలు నవంబర్ మధ్యంతరం నుంచి మొదలవుతాయని అధికారులు సీఎంకు వివరించారు.వీటి తుది నిర్ణయం రావడానికి డిసెంబరు నెలాఖరు వరకు పట్టే అవకాశం ఉందన్నారు.ఆ తరువాత సీడబ్ల్యూసీ డిజైన్లు. మెథడాలజీ ఖరారు చేయాల్సి ఉంటుందన్నారు.ఈ పరీక్షలు నడుస్తున్న సమయంలోనే దిగువ కాఫర్ డ్యాం పూర్తి చేస్తామని అధికారులు వివరించారు.ఆ ప్రాంతంలో డీ వాటరింగ్ పూర్తి చేసి,డిజైన్ల మేరకు ఈసీఆర్ఎఫ్ పనులు ప్రారంభిస్తామన్నారు.ఈ లోగా ఆర్‌అండ్‌ఆర్ పనుల్లో ప్రాధాన్యతగా నిర్దేశించుకున్న విధంగా 41.15 మీటర్ల వరకు సహాయ పునరావాస పనులు పూర్తిచేయడంపై దృష్టి పెట్టాలని అధి కారులను సీఎం జగన్ ఆదేశించారు. విజయనగరంజిల్లా >>2



శుక్రవారం ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్ మందిరంలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్న ప్రధాని మోడీ

# దేవ భూమిలో ప్రధాని మోడీ

**డెహ్రాడూన్, అక్టోబరు 21:** ప్రధాని నరేంద్రమోడీ దేవభూమిలో శుక్రవారం ఉదయం ప్రఖ్యాత కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించి అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యటన సందర్భంగా సంప్రదాయ తెలుపు వస్త్రాలను ధరించారు. హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన చంబా ప్రాంత మహిళలు వాటిని చేతితో రూపొందించారు. ఆ దుస్తులకు చోళ డోరాఅని పేరు. ఇటీవల హిమాచల్ పర్యటనలో భాగంగా మోడీకి ఆ మహిళలు వాటిని అందించారు. చల్లని ప్రదేశానికి వెళ్లిన సమయంలో ఆ దుస్తులను ధరిస్తానని అప్పుడు ప్రధాని వారికి హామీకూడా ఇచ్చారు. కేదార్‌నాథ్‌కు వచ్చిన సమయంలో ఆ మాటనునిలబెట్టుకున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షించారు. మరి కొన్ని కొత్త ప్రాజెక్టులను శంకుస్థాపన చేయనున్నారు. శుక్రవారం ఉదయం డెహ్రాడూన్ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనను ఉత్తరాఖండ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ గుర్మిత్‌సింగ్, ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి సాదరంగా >>2

# మూడు రాజధానులతోనే అభివృద్ధి

## రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రులు, వక్తలు

**అనకాపల్లి, అక్టోబరు 21, ప్రభాతవార్త:** అనకాపల్లి, పెంటాకోట ఫంక్షన్ హాల్‌లో వికేంద్రీకరణకు మద్దతుగా ఏర్పాటుచేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జేఏసి చైర్మన్ ప్రొఫెసర్ లాజపతిరాయ్, మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ విప్ కరణ ధర్మశ్రీ అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి, పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మేధావులు, విద్యావేత్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా ఉద్యోగులు మేధావులు వివిధ సంఘాల నాయకులు మాట్లాడుతూ మూడు రాజధానుల వల్ల రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెం దుతుందని అన్నారు. గతంలో హైదరాబాద్ రాజధానిగా పెట్టుబడులన్నీ అక్కడే పెట్టడం వల్ల మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి చెందలేదని కావున మూడు ప్రాంతాల్లో వికేంద్రీకరణ పెడితే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో అనకాపల్లి ఎంపీ బి సత్యవతి మాట్లాడుతూ ప్రజలు ఆకాంక్ష విశాఖ రాజధాని రావాలని రాష్ట్రముఖ్యమంత్రి వినూత్నమైన పరిపాలన అందించాలన్న సద్దు



శుక్రవారం విశాఖలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రులు

దేశంతో సచివాలయాలు రైతు భరోసా లాంటి కార్యక్రమాలు పెట్టారని కొంతమంది ఉత్తరాంధ్ర అభివృద్ధి చేయకుండా చూస్తున్నారని ఉత్తరాంధ్ర ప్రజలు అందరూ కలిసికట్టుగా వుండాలని >>2

# జూడాలకు భారీగా స్టైఫండ్



2లో

## పాదయాత్రలో అనుమతించిన రైతులే పాల్గొనాలి

### హైకోర్టు ఆదేశాలు

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పాదయాత్రలో అనుమతినిచ్చిన 600 మంది రైతులు,నాలుగు వాహనాలు మాత్రమే ఉండాలని స్పష్టీకరించింది.సంఘీభావం పేరుతో ఎవ్వరు ఈ యాత్రలో వచ్చి చేరకుండా చూసుకోవాలని పోలీసులను ఆదేశించింది. యాత్రకు మద్దతు తెలిపై వారు ప్రదర్శనకు అటు ఇటువైపు మాత్రమే ఉండాలని ఆదేశాలు జారీ చేసింది.ఈ కేసులో అమరావతి పరిరక్షణ సమితి కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది.తదుపరి విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది.అమరావతి >>2

### ఉత్తరాంధ్ర కోసం రాజీనామాకు

## సిద్ధమైన మంత్రి ధర్మాన

### వారించిన సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరాంధ్ర అభివృద్ధి, విశాఖలో పరిపాలన కోసం రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు రాజీనామాకు సిద్ధమయ్యారు.విశాఖ రాజధాని ఉద్యమం చురుగ్గా, చైతన్యవంతంగా సాగేందుకు ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. సీఎం జగన్‌తో ధర్మాన ప్రసాదరావు శుక్రవారం భేటీ అయ్యారు. సీఎం జగన్ పరిపాలన వికేంద్రీ కరణ అన్నిప్రాంతాల అభివృద్ధికి నిర్దేశించిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రజల అభిలాషను నెరవేర్చడం కన్నా మంత్రి పదవి గొప్పది కాదన్నారు.తన రాజీనామాను అనుమతిచాలని ముఖ్యమంత్రిని కోరారు.అయితే రాష్ట్ర సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ధర్మానకు పునరు >>2



శుక్రవారం పోలీసు అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# శాంతిభద్రతలకు ప్రాధాన్యం

## వీక్లీఆఫ్ విధానంలో జాప్యం, కొత్తగా 6,511 ఖాళీల భర్తీకి అనుమతి

## పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో తీవ్రవాదం తగ్గుముఖం పట్టిందన్నారు.గత మూడేన్నర ఏళ్ళ కాలంలో రాష్ట్రంలో పోలీసుల పనితీరు బాగా మెరుగుపడిందన్నారు. మహిళలపై నేరాలు జరిగితే తక్షణ విచారణ చేసి నేరస్తులను శిక్షించే కార్యక్రమం చాలా వేగవంతంగా జరుగుందన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక సంస్థ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం ఉదయం పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఉదయం 8గంటలకు క్రీడా మైదానానికి చేరుకున్న సీఎం జగన్‌కు హోంమంత్రి తానేటి వనిత,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(ఐ/సి) విజయానంద్,డీజీపీ కసిరెడ్డి వెంకట రాజేంద్రనాథ్‌రెడ్డి,ఇతర పోలీసు అధికారులకు పోలీసు సంప్రాయక విధానంలో ఘనస్వాగతం లభించిందన్నారు.వేదికకు సమీపంలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల స్థూపానికి సీఎం జగన్ హోంమంత్రి,పోలీసు ఉన్నతాధికారులతో కలిసి నివాళిని అర్పించారు.పోలీసు శాఖ అమరులైన పోలీసుల త్యాగాల ప్రచురితం చేసిన ప్రత్యేక చిరుపొత్తాన్ని సీఎం జగన్ ఆవిష్కరించారు, అనంతరం సీఎం జగన్ మాట్లాడుతూ విధి నిర్వాహణలో ప్రాణాలను అర్పించిన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. పోలీసుల పనిభారం తగ్గించేందుకు ఈఏడాదికొత్తగా 6,511ఖాళీల >>2

# కొండపై ఇక ఉచిత విద్యుత్ బస్సులు!

## ఒలెక్ట్రా సంస్థతో ఒప్పందం



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధ హిందూ పుణ్యక్షేత్రం....నిత్యం లక్షమంది భక్తులు వస్తున్న తిరుమలకొండపై పర్యావరణ పరిరక్షణలో భాగంగా భక్తులను ఒక చోట నుంచి మరోచోటుకు ఉచితంగా చేరవేసే ధర్మరథాలు(ఉచిత బస్సులు) స్థానంలో విద్యుత్‌తో నడిచేవి తీసుకురావడానికి తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు ఒలెక్ట్రా సంస్థతో టిటిడి ఒప్పందం కుదుర్చుకుంది. దాతల సహకారంతో, టిటిడి కొనుగోలుచేసిన ఉచిత బస్సుల స్థానంలో తొలుత 15కోట్ల రూపాయలు విలువ చేసే 10బస్సులను ఒలెక్ట్రా సంస్థ విరాళంగా అందించనుంది. ఈ ఒప్పందం విషయంపై శుక్రవారం తిరుమలలోని అన్నమయ్యభవనంలో ఒలెక్ట్రా సంస్థ ప్రతినిధులు, టిటిడి, ఆర్‌టిసి అధికారులు సంయుక్తంగా చర్చించారు. తిరుమలలో ప్రస్తుతం 12 ఉచిత బస్సులు (ధర్మరథాలు) నడుపుతున్నారు. ఇవన్నీ టిటిడి రవాణావిభాగం ఆధ్వర్యంలో >>2

# జోడో యాత్రకు బ్రేక్

## ఢిల్లీ వెళ్లనున్న రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్రకు తాత్కాలిక బ్రేక్ పడనుంది. ప్రస్తుతం కర్ణాటకలో కొనసాగుతున్న ఈ యాత్ర మూడు రోజుల పాటు ఆగిపోనుంది. పార్టీ మాజీ అధ్యక్షుడు, ఈ యాత్రను చేపట్టిన ఎంపి రాహుల్ గాంధీ ఢిల్లీకి వెళ్లనుండటంతో ఈ నెల 24 నుంచి 26వ తేదీ వరకు యాత్రను నిలిపివేయనున్నట్లు సమాచారం. దీపావళి పండుగతో పాటు మల్లిఖార్జున ఖర్గే పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనుండడంతో రాహుల్ గాంధీ ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యాలయంలో ఖర్గే బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి రాహుల్ హాజరవుతారు. అనంతరం ఈ నెల27న భారత్ జోడో యాత్రను తిరిగి >>2





పోలీసుల అమరవీరులపై ప్రచురించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన సీఎం జగన్

# శాంతిభద్రతలకు ప్రాధాన్యం

≫ర్లకి అనుమతినిచ్చినట్లు తెలిపారు.తమ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థలో మార్పులు వచ్చాయన్నారు.దిశ యాప్,పోలీసు స్టేషన్లు అందుబాటులోకి వచ్చాయన్నారు.ఇప్పటి దాకా 1.33 కోట్ల అక్కచెల్లెమ్మలు దిశ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు.పోలీసు శాఖలో 16వేల మంది మహిళా పోలీసులను నియమించామన్నారు.మహిళలకు మంత్రివర్గంలో అత్యంత ప్రాధాన్యతను ఇచ్చా మన్నారు. హోంమంత్రిగా దళిత మహిళలను నియమించామన్నారు. గత ఏడాది కాలంగా దేశ వ్యాప్తంగా 377 మంది పోలీసులు విధి నిర్వాహణలో అమరులయ్యారు. మన రాష్ట్రానికి చెందిన వారు 11మంది ఉన్నారు. ఈ అమరవీరులందరికి నేడు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నామన్నారు. మొట్టమొదటిసారిగా వారికి వీక్లీఆఫ్ ప్రకటించిన ప్రభుత్వం మనదే అని తెలుపుతున్నాను.వారికి వీక్లీ ఆఫ్ ప్రకటించడం అన్నది తన కోరిక అన్నారు.అయితే కోవిడ్ కారణంగా కొంత,సిబ్బంది కారణంగా కొంత దీనిని అమలు చేయలేకపోయాం. త్వరలోనే ఈ విధానం అమలులోకి వస్తుందన్నారు.. శాంతి భద్రతల విషయంలో రాజీ పడాల్సిన అవసరంలేదన్నారు. పోలీసులు అమరవీరుల కుటుంబాలకు సంపూర్ణ న్యాయం చేస్తామన్న మాట ఇస్తున్నానన్నారు.సీఎం జగన్ ప్రసంగానికి ముందు డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ అనేక మంది పోలీసులు వీరమరణం పొందారన్నారు.వారు మొత్తం పోలీసు వ్యవస్థలోని వారం దరికి ఆదర్శంగా నిలిచారన్నారు. కరోనాతో మృతి చెందిన పోలీసు కుటుంబాలకు రూ.50లక్షలపరిహారాన్ని సీఎం జగన్ ప్రకటించారన్నారు.హోంగార్డులకు జీతాలు పెంపు, పోలీసులకు వారాంతపు సెలవును వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు.టెక్నాలజీని ఉపయోగించడంలో ఏపీ పోలీసుకు జాతీయ స్థాయిలో అవార్డులు వచ్చాయన్నారు. హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ పోలీసు సంక్షేమానికి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందన్నారు.ప్రతి ఏడాది అక్టోబరు21 అమరవీరుల సంస్మరణ దినోత్స వాన్ని జరుపుతున్నామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పోలీసులకు వీక్లీ ఆఫ్ ప్రకటించిన ఘనత సీఎం జగన్‌దే. కొంత మంది నాయకులు నోరు ఉంది కదా అని నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకోమన్నారు. ముఖ్య మంత్రి జగన్ హోంగార్డుల ప్రత్యేక వేతనాన్ని కూడా పెంచారన్నారు. గత ప్రభుత్వం పోలీసులను బకాయిపెట్టిన నిధులను విడుదల చేసామన్నారు.అధికారం కోసం కులాలు,మతాలు మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రతిపక్షం దిగజారిందన్నారు.సీఎం జగన్మోహనరెడ్డిపై రాజ్యాంగ విరుద్ధంగా ఆరోపణలు చేసిన పక్షాలను వదిలిపెట్టమన్నారు.పోలీసు శాఖలో మహిళా రక్షణ కోసం దిశ చట్టం.మహిళా మిత్ర, జీరో ఎఫ్ఐఆర్‌ను సీఎం జగన్ తీసుకుని వచ్చారన్నారు.

# జూడాలకు భారీగా స్టయిఫండ్

**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వం స్టైఫండ్ పెంపుతూ వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటి వరకు పీజీ ఫస్టియర్ విద్యార్థులకు రూ.44 వేల నుంచి రూ.50,686కు. సెకండియర్ విద్యార్థులకు రూ.46వేల నుంచి రూ.53 వేలకు,థర్డ్ ఇయర్ విద్యా ర్థులకు రూ.48.973నుంచి రూ.56,319కు, ఎంబీబీఎస్ విద్యార్థులకు రూ.19,589 నుంచి రూ.22,527 స్టైఫండ్ పెంచింది.వివిధ క్యాటగిరీలు.చదువుతున్న సంవత్సరాలను బట్టి స్టైఫండ్ పెంపుదల ఉంటుందని ఉత్తర్వులు జారీ చేసింది.తమకు చెల్లించే స్టైఫండ్‌ను 42శాతం పెంచాల్సిందేనని జూనియర్ డాక్టర్లు కొంత కాలం నుంచి డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడబతో శుక్రవారం వారు ప్రభుత్వానికి సమ్మె నోటీసును ఇచ్చారు.ఈ నెల 25వ తేది వరకు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరవుతామని తెలిపారు.26వ తేది నుంచి ఓపి నిధులకు హాజరు కాబోమని స్పష్టం చేసారు.ప్రభుత్వం అప్పటికి స్పందించకుంటే 27వతేది నుంచి అత్యవసర సేవలు తప్ప మిగతా వైద్యసేవలన్ని బహిష్కరిస్తామని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపకార వేతనాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది.దీంతో జూనియర్ డాక్టర్లు సమ్మె నోటీసును వెనక్కు తీసుకునే అవకాశం ఉంది.

# ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రణాళిక

≫తారక రామ తీర్థసాగర్ పనులు నవంబర్‌లో ప్రారంభిస్తామని అధికారులు వెల్లడించారు. సీఎం జగన్ ఆదేశించినట్లుగానే మహేంద్ర తనయ పనులు పునరుద్ధరణకు అన్ని రకాల చర్యలను తీసుకున్నట్లు తెలిపారు. రూ.852 కోట్లతో రివైజ్డ్ ఎస్టిమేట్స్ చేసి త్వరలో టెండర్ ప్రక్రియను ఖరారు చేస్తామన్నారు.అవుకు టన్నెల్ పనులు కూడా పూర్తికావస్తున్నాయని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి నిర్వహణ సరిగ్గా లేక చాలా ఎత్తిపోతల పథకాలు మూలన పడుతున్నాయని సమావేశంలో అధికారులు సీఎం జగన్ దృష్టికి తీసుకువచ్చారు. అయితే వీటి నిర్వహణపై ఒక ఎస్‌ఓపీని రూపొందించాలని అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.సంబంధిత ఎత్తిపోతల పథకాల పరిధిలో రైతులను కమిటీలు వేయాలని అధికారులకు సూచించారు.వారి పర్యవేక్షణలో ఈ ఎత్తిపోతల పథకాలు నడిచేలా తగిన ఆలోచన చేయాలన్నారు.వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న మంచి విధానాలను గురించి వాటిపై కసరత్తు చేయాలన్నారు.ప్రభుత్వం నుంచి ఒక కార్పస్ ఫండ్ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు.కరెంటు బిల్లులను ప్రభుత్వమే చెల్లిస్తున్నందున, నిర్వహణ రైతుల పర్యవేక్షణలో సమర్థవంతంగా నడిచేలా తగిన అవగాహన,వారికి శిక్షణ ఇప్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గోదావరి నదికి1990 తరువాత అత్యధిక వరద నీరు ఈ ఏడాది వచ్చిందని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.దీని వలన 136 రోజుల్లో వరద ప్రవాహం ద్వారా 6,010 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లిందన్నారు.కృష్ణానది ద్వారా 1164.10 టీఎంసీల నీరు సముద్రంలోకి చేరిందన్నారు.వంశధార ద్వారా 119.2 టీఎంసీలు, నాగావళి ద్వారా 34.8 టీఎంసీలు,పెన్నా నుంచి 92.41 టీఎంసీల నీరు సముద్రంలోకి చేరిందన్నారు.ఫ్లడ్ కుష్టన్ పెట్టుకోగా రిజర్వాయర్లు అన్నింటిలో 90శాతం నీటి నిల్వలు ఉంచాలన్నారు.ఈ సమావేశానికి జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు,జలవనరులశాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్‌కుమార్, నీటి పారుదల ఈఎన్‌సీ సి నా రాయణరెడ్డిఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## పాదయాత్రలో అనుమతించిన రైతులే పాల్గొనాలి

≫ పాదయాత్రను అడ్డుకుంటున్నారని,ప్రదర్శన పోటీగా ఇతరుల నిరసన లేకుండా అడ్డుకోవాలని కోరుతూ రైతులు హైకోర్టులో రైతులు లంచ్‌మోషన్ వేసారు.దీనిపై హైకోర్టు రెండురోజులు విచారణ జరిపింది.పిటిషనర్ల తరఫున న్యాయవాది ఉన్నం మురళీధర్ హైకోర్టులో వాదిస్తూ పాదయాత్ర రాజమహేంద్రవరంలోకి ప్రవేశించగానే అధికార పార్టీ నాయకులు అక్కడి ప్రజా ప్రతినిధి అడ్డగించారని నిరసన తెలిపారని వివరించారు. రాళ్లు,వాటర్ బాటిళ్లు విసిరారని తెలిపారు.అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ప్రభుత్వం తరఫున వాదనలు వినిపిస్తూ హైకోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తున్నవారు అడుగడుగునా న్యాయస్థానం విధించిన నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని వివరించారు. ముఖ్యమంత్రి వ్యతిరేకంగా రాజకీయంగా నినాదాలు చేస్తున్నారని తెలిపారు. పాదయాత్రలో రైతులకన్నా బయట వారే అధికంగా ఉంటున్నారని తెలిపారు. వారంతా సంఘీభావం తెలిపేందుకు వస్తున్నారని పిటిషనర్ తరఫు న్యాయవాది చేసిన వాదనతో కోర్టు ఏకీభవించలేదు.ఎందుకు అలా చేస్తున్నారని ఈ సందర్భంగా హైకోర్టు ప్రశ్నించింది. అనుమతినిచ్చిన రైతులే పాదయాత్రలో పాల్గొనాలని ఆదేశించింది.రైతుల పాదయాత్రలకు రక్షణ కల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. అనుమతి లేకుండా ధర్నాలు,నిరసన ప్రదర్శనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించింది.

## ఉత్తరాంధ్ర కోసం రాజీనామాకు సిద్ధమైన ధర్మాన

≫ద్దాటించారు. అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు పంచుతూ,వికేంద్రీకరణ-సమగ్రాభివృద్దే విధానమని స్పష్టం చేసారు.మూడు ప్రాంతాలకు సమ న్యాయమే ప్రభుత్వ ధ్యేయమని సీఎం జగన్ మంత్రి ధర్మానతో వ్యాఖ్యానించారు.మన పాలనా వికేంద్రీకరణ పట్ల ఉత్తారంధ్రాలో ప్రజల్లో మంచి ఆదరణ ఉందని సీఎం జగన్ తెలిపారు.తీవ్ర వానలో లక్ష మంది గర్జన వచ్చిన అంశాన్ని గమనిస్తే ప్రజలకు ఈ విషయంపై మరింత అవగాహన కల్పించాలని సీఎం జగన్ ధర్మానను ఆదేశించారు.మనకు ప్రజల మద్దతు ఉంది.మనం చేస్తున్న మంచి పనులకు అనుగుణంగా మౌత్ పబ్లిసిటీ ఉందన్నారు.సీఎం జగన్ మాట్లాడటంతో ధర్మాన రాజీనామ విషయంలో వెనక్కు తగ్గారు.

## తెలంగాణలో కొత్తగా 81 పాజిటివ్ కేసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్21:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 81 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,39,493 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 8573 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,78,52,761మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,34,839 మంది కోలుకోగా (99.45 శాతం) శుక్రవారం 87 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 543కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జీహెచ్ఎంసి పరిధిలో 39 కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:21/10/22

DAY - SINGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 167238
2nd Prize Rs.7000/- 23592
3rd Prize Rs.3500/-
11043 17652 26942 34957 41347
45439 54802 59376 60172 70677
4th Prize Rs.200/-
1590 2469 4078 4736 4763 4776 5272
7449 7886 8481
5th Prize Rs.100/-
1873 4192 4425 5003 5232 7950 9035
9594 9669 9723
6th Prize Rs.50/-
0041 1236 2933 4614 6062 7235 8995
0065 1341 2973 4624 6100 7246 9062
0196 1636 2993 4682 6110 7405 9088
0251 1763 3078 4921 6159 7442 9243
0297 1836 3250 4955 6203 7540 9582
0387 1876 3284 4968 6251 7589 9634
0613 1938 3554 4984 6327 7632 9710
0627 2079 3609 5252 6697 7775 9771
0687 2179 3620 5284 6751 7831 9837
0710 2222 3653 5338 6804 8014 9926
0759 2281 3705 5448 6981 8226
0942 2292 3707 5496 7020 8236
1048 2468 4102 5616 7093 8278
1052 2524 4265 5647 7179 8483
1081 2697 4274 5822 7190 8837

DAY - KUIL SERIES Dr No:157
1st Prize Rs.100000/- 292874
2nd Prize Rs.7000/- 96768
3rd Prize Rs.3500/-
19742 25346 33029 35561 46244
48265 49703 74717 96142 97446
4th Prize Rs.200/-
0050 0321 1097 1120 1991 3184 4606
5144 5657 6479
5th Prize Rs.100/-
1063 2773 3418 4265 7005 7960 7996
8473 9412 9459
6th Prize Rs.50/-
0038 1269 3051 5363 6528 7861 9321
0055 1341 3096 5364 6580 7936 9371
0061 1534 3408 5552 6697 8065 9421
0106 1579 3459 5630 6713 8100 9586
0245 2073 3639 5708 6733 8116 9738
0271 2211 4011 5863 7275 8147 9747
0425 2383 4184 6032 7322 8386 9842
0575 2425 4291 6080 7388 8606 9860
0637 2485 4435 6113 7608 8700 9917
0780 2506 4485 6131 7651 8795 9989
0792 2521 4615 6150 7761 8922
0820 2587 4906 6162 7763 8956
0989 2855 4952 6209 7765 8961
1149 2864 5126 6337 7797 9093
1175 2883 5350 6489 7839 9184

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:21/10/22

DAY - ROSA SERIES Dr No:157
1st Prize Rs.100000/- 398769
2nd Prize Rs.7000/- 40310
3rd Prize Rs.3500/-
08146 10053 19325 35750 48776
48800 61751 79036 86646 98664
4th Prize Rs.200/-
0996 1616 2968 3604 4666 5823 5877
7617 9683 9997
5th Prize Rs.100/-
1513 2122 3415 4565 5406 6120 6938
7010 7123 7559
6th Prize Rs.50/-
0043 1305 2429 4693 6031 7412 9104
0115 1509 2527 4771 6176 7511 9189
0383 1575 2666 4807 6291 7561 9302
0557 1589 2778 4852 6300 7780 9338
0666 1604 2977 4873 6395 7791 9394
0708 1679 3021 4880 6446 7856 9675
0788 1690 3437 4901 6520 8207 9710
0791 1836 3602 5053 6555 8213 9742
0876 1999 3948 5598 6758 8251 9833
0938 2072 3955 5627 6803 8406 9841
0986 2136 4124 5799 6805 8429
1015 2281 4157 5817 7005 8443
1135 2285 4238 5866 7077 8466
1143 2363 4449 5985 7091 8568
1267 2426 4660 6022 7229 8986

DAY - DEER SERIES Dr No:157
1st Prize Rs.100000/- 915826
2nd Prize Rs.7000/- 76258
3rd Prize Rs.3500/-
07765 13860 14467 34883 58136
58372 58542 82279 91816 94103
4th Prize Rs.200/-
0043 2573 3550 4852 6086 6873 6921
7911 9564 9988
5th Prize Rs.100/-
1329 2967 4740 4945 5185 5240 6271
6758 8010 8545
6th Prize Rs.50/-
0033 1801 3468 4855 6429 7510 9115
0084 1979 3557 4856 6440 7526 9170
0175 2002 3564 4890 6622 7587 9214
0300 2210 3595 4980 6754 7881 9383
0669 2366 3619 5002 6776 8105 9436
0670 2377 3824 5104 6798 8115 9530
0834 2600 3995 5310 6814 8193 9741
0971 2841 4133 5370 6874 8337 9812
0973 2935 4262 5481 6949 8409 9817
1078 3124 4339 5591 7083 8490 9847
1242 3194 4518 5961 7127 8540
1323 3292 4744 6000 7285 8770
1333 3382 4770 6119 7307 8834
1739 3418 4828 6209 7338 8905
1744 3421 4846 6294 7357 9076

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:21/10/22

DAY - THANGAM SERIES Dr No:157
1st Prize Rs.100000/- 588183
2nd Prize Rs.7000/- 82752
3rd Prize Rs.3500/-
06568 22861 34958 42097 55640
59292 74663 82265 83075 99671
4th Prize Rs.200/-
0070 0451 1308 2051 2360 2457 2518
4054 5677 9336
5th Prize Rs.100/-
0297 0376 1352 3469 3931 6347 6434
6439 8319 8644
6th Prize Rs.50/-
0151 1433 2904 4189 5436 7195 8848
0264 1567 3028 4254 5573 7354 8927
0293 1834 3138 4296 5608 7431 9023
0444 1871 3271 4448 5645 7749 9107
0523 1925 3301 4496 6037 7750 9166
0666 2020 3332 4600 6048 7766 9658
0687 2064 3401 4701 6050 8005 9732
0717 2190 3491 4729 6243 8279 9782
0905 2384 3551 4747 6376 8341 9849
0943 2414 3627 4757 6684 8481 9939
1160 2420 3682 4791 6695 8512
1235 2483 4006 4825 6866 8601
1346 2739 4084 5224 6948 8818
1347 2841 4100 5374 7036 8828
1395 2901 4122 5415 7147 8840

DAY - VAIRAM SERIES Dr No:16
1st Prize Rs.50000/- 549612
2nd Prize Rs.7000/- 47865
3rd Prize Rs.3500/-
05857 07095 15947 44646 46001
47384 67030 74418 85683 93859
4th Prize Rs.200/-
0420 3973 4543 5377 5775 5911 5968
6020 6818 9743
5th Prize Rs.100/-
1618 2181 2664 3208 3921 4186 4793
6623 6794 7601
6th Prize Rs.50/-
0037 2058 3355 4324 5747 7050 8564
0096 2107 3404 4447 5805 7105 9124
0257 2126 3494 4453 5818 7220 9400
0770 2273 3571 4465 6063 7266 9410
0858 2353 3653 4503 6070 7349 9502
1081 2504 3705 4667 6077 7391 9686
1136 2541 3726 4768 6214 7409 9699
1428 2602 3742 4855 6228 7447 9738
1514 2749 3744 5040 6237 7524 9786
1552 2865 3778 5124 6419 7554 9873
1634 2881 3780 5266 6444 7690
1732 3159 3962 5336 6538 7886
1817 3165 4133 5387 6588 7980
1832 3197 4252 5582 6944 7991
2012 3213 4273 5595 7011 8366

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:21/10/22

DAY - NALLANERAM SERIES Dr No:157
1st Prize Rs.50000/- 759803
2nd Prize Rs.7000/- 87967
3rd Prize Rs.3500/-
13956 14579 21715 31716 41107
54763 76398 82175 97772 98049
4th Prize Rs.200/-
0258 2552 4267 5344 6785 7275 7992
8140 8570 9564
5th Prize Rs.100/-
0271 1492 3151 4576 4718 4902 4930
5730 7437 9608
6th Prize Rs.50/-
0247 1276 3176 4334 5492 7124 8230
0461 1289 3441 4361 5602 7246 8709
0531 1293 3445 4627 5731 7367 8734
0622 1339 3497 4658 5959 7491 8962
0632 1361 3515 4667 6067 7539 9482
0641 1387 3571 4805 6140 7559 9535
0669 1480 3639 4814 6249 7605 9707
0713 1530 3709 4828 6285 7687 9760
0720 1791 3749 4903 6323 7709 9862
0782 1891 3840 4967 6412 7780 9866
0965 2017 3970 5087 6476 7798
1082 2627 4085 5176 6561 7813
1120 2737 4127 5263 6587 7840
1240 2941 4227 5268 6687 7877
1264 3155 4330 5417 6699 8081

DAY - MANI SERIES Dr No:16
1st Prize Rs.50000/- 921109
2nd Prize Rs.7000/- 42898
3rd Prize Rs.3500/-
18703 28805 37530 44852 47077
55748 75156 89807 89903 98716
4th Prize Rs.200/-
1136 1470 1957 2746 2823 2854 4083
5503 6831 8951
5th Prize Rs.100/-
0811 2832 3755 3824 6768 7422 7598
7730 8374 9561
6th Prize Rs.50/-
0132 1616 3137 4618 5876 7431 9492
0272 1624 3243 4637 5913 7516 9548
0349 1712 3411 4686 5929 7593 9813
0533 1854 3453 4739 5979 7613 9823
0536 2035 3574 4763 6104 7746 9917
0548 2355 3657 4946 6207 7828 9921
0589 2433 3742 5022 6358 7919 9923
0596 2519 3830 5146 6374 7999 9977
0684 2535 3984 5205 6447 8077 9979
0732 2562 4181 5296 7016 8334 9992
0819 2608 4195 5370 7196 8561
0959 2646 4256 5401 7250 8685
1016 2730 4263 5500 7306 8697
1063 2812 4386 5675 7338 9448
1164 2870 4421 5805 7362 9450

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:21/10/22

DAY - KUMARAN SERIES Dr No:157
1st Prize Rs.50000/- 524311
2nd Prize Rs.7000/- 43719
3rd Prize Rs.3500/-
02128 14952 22216 35679 36065
45345 45819 53466 92250 96747
4th Prize Rs.200/-
1260 2041 2108 2387 2828 2872 4963
5878 7076 7671
5th Prize Rs.100/-
1264 1403 1559 1809 1850 4401 4517
4755 5834 6767
6th Prize Rs.50/-
0013 1492 2502 3404 4980 6588 8945
0149 1514 2528 3499 5332 7066 9003
0233 1612 2562 3537 5565 7085 9152
0264 1726 2586 3645 5643 7499 9228
0534 1763 2595 3856 5674 7522 9245
0703 1830 2601 3874 5707 7556 9634
0713 1838 2621 3928 5715 7598 9747
1003 1956 2623 4173 5717 7610 9902
1084 1962 2714 4338 5850 7825 9907
1108 1997 2915 4363 6071 7868 9919
1338 2182 2943 4440 6255 8068
1417 2206 3111 4628 6357 8273
1448 2283 3162 4728 6429 8409
1456 2391 3271 4777 6548 8653
1487 2396 3304 4842 6584 8658

DAY - VISHNU SERIES Dr No:157
1st Prize Rs.50000/- 635609
2nd Prize Rs.7000/- 75111
3rd Prize Rs.3500/-
03579 07119 27892 41357 44101
50314 57698 61553 81570 84276
4th Prize Rs.200/-
0661 0675 2133 4405 4557 5772 6002
7947 8458 9768
5th Prize Rs.100/-
0392 1096 3383 4973 6550 6867 7466
7696 8599 8829
6th Prize Rs.50/-
0086 1735 3279 4466 6327 7838 9303
0234 1930 3394 4471 6398 7896 9480
0529 1936 3415 4865 6526 7976 9548
0758 1995 3421 5100 6960 8081 9561
1141 2356 3465 5151 6990 8342 9653
1300 2375 3494 5190 7093 8433 9697
1329 2600 3511 5543 7157 8580 9716
1399 2629 3529 5592 7210 8709 9762
1454 2669 3575 5696 7216 8784 9933
1530 3134 3626 5815 7246 8828 9983
1580 3188 3772 5832 7439 8849
1596 3232 3849 6065 7448 8877
1684 3238 4155 6067 7598 9084
1692 3246 4242 6120 7622 9140
1733 3258 4255 6197 7688 9300

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:21/10/22

SWARNALAXMI SERIES Dr No:157
1st Prize Rs.50000/- 843928
2nd Prize Rs.7000/- 54626
3rd Prize Rs.3500/-
19637 21346 21522 32225 43427
54101 65326 76528 87704 98902
4th Prize Rs.200/-
1741 2028 2307 2738 4028 4396 4723
5856 7014 8869
5th Prize Rs.100/-
0562 0573 3066 3742 4011 4269 4783
5233 5905 7072
6th Prize Rs.50/-
0201 2254 3644 4990 6044 7573 9043
0280 2262 3655 5143 6070 7766 9406
0452 2316 3872 5172 6112 7793 9429
0609 2449 3900 5203 6443 7929 9477
0631 2830 3938 5371 6481 8002 9502
0703 2887 3993 5392 6564 8042 9716
0772 2917 3997 5476 6645 8065 9735
0842 3185 4043 5501 7062 8146 9750
0994 3188 4231 5589 7110 8383 9950
1393 3224 4420 5732 7194 8495 9987
1636 3279 4559 5754 7248 8531
1641 3448 4602 5761 7370 8578
1845 3451 4624 5787 7372 8811
1986 3534 4695 5842 7376 8915
2110 3541 4969 5989 7526 9024

DAY - LION SERIES Dr No:16
1st Prize Rs.50000/- 697684
2nd Prize Rs.7000/- 31595
3rd Prize Rs.3500/-
18740 29471 31103 42302 53177
53861 64780 75600 86231 97249
4th Prize Rs.200/-
1424 2155 2261 2309 3712 5075 6038
7094 8178 9909
5th Prize Rs.100/-
1892 2981 3138 3237 3612 4063 4837
7688 7821 8886
6th Prize Rs.50/-
0072 1504 2856 4883 6049 7820 9308
0098 1769 2944 4932 6066 7931 9338
0626 1878 2965 5125 6087 7938 9346
0726 1911 3277 5218 6478 7942 9359
0772 1926 3408 5336 6526 7961 9511
0969 1950 3514 5342 6963 8082 9579
1036 2163 3729 5465 6975 8259 9672
1041 2203 3971 5513 7036 8279 9890
1091 2222 3977 5586 7070 8572 9925
1219 2325 4125 5686 7275 8666 9984
1240 2346 4312 5722 7384 8840
1304 2553 4325 5789 7437 8917
1322 2819 4681 5832 7589 8920
1361 2826 4765 5966 7614 9021
1450 2828 4866 5993 7670 9027

# మూడు రాజధానులతోనే అభివృద్ధి

≫ కోరారు. అనంతరం మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖ గత నెలలో సెప్టెంబర్ 27న నాన్ పొలిటికల్ జేఏసీ మీటింగ్లో ప్రకటించిన ఆదేశాల మేరకు ఈ సమావేశం జరుగుతుందని ఎలక్షన్లో రాష్ట్రానికి మూడు రాజధానులు ఉండాలని సీఎం అన్నారని, అమరావతిలో పెట్టుబడులు పెట్టిన పెత్తందారులు ఆటలు సాగవని ఈ ప్రాంత ప్రజలు తరిమితరిమి కొడతారని అన్నారు. నర్సీపట్నం ఎమ్మెల్యే ని ప్రజలను రెచ్చగొట్టే విధంగా అక్కడ నాయకుడు మాట్లాడుతున్నాడని కాళ్ళు విరిగిపోయాయని విమర్శించారని జాయింట్ యాక్షన్ కమిటీ వేదిక చెబుతున్నాను, పాదయాత్ర ఆపివేసి వెనక్కి వెళ్ళిపోవాలని రైతులను కోరుకుంటున్నానని అన్నారు. దాడి వీరభద్రరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అయినా ఐదు సంవత్సరాలు పరిపాలిస్తుందని ఆ సమయంలో కొంతమంది చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటారని మరి కొంతమంది కాలగర్భంలో కలిసిపోయే నిర్ణయాలు తీసుకుంటారని చారిత్రాత్మక నిర్ణయాలు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకుంటే కాలగర్భంలో కలిసిపోయే నిర్ణయాలు చంద్రబాబు నాయుడు తీసుకున్నడని అన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో 13 జిల్లాలు 26 జిల్లాలు చేశారని అమరావతి పాదయాత్రకు వస్తున్న రైతులను జిల్లా ఎంట్రన్‌సలో శాంతియుతంగా బ్లాక్ బ్యాడ్జీలు, నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేయాలని పాదయాత్ర జరుగుతున్న ప్రాంతాల్లో స్వచ్ఛందంగా బంధు ప్రకటించాలని స్కూల్, ఆఫీసులు, షాపులు మూసివేయాలని కోరారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ త్వరలో జిల్లా అంతా ప్రణాళిక రూపొందిస్తామని, మానవహారం, మీటింగులు, రూట్ వ్యాప్ తయారు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# కొండపై ఇక ఉచిత విద్యుత్ బస్సులు!

≫ ప్రతిరోజూ తెల్లవారు జామున 2గంటల నుంచి రాత్రి 11గంటల వరకు కొండపై పలు ప్రాంతాలకు "ఎ","బి"రూట్‌ల ప్రకా రం నడుస్తున్నాయి. రోజుకు సరాసరి 40వేలమంది వరకు భక్తులను అన్నిచోట్లకు చేరవేస్తున్నాయి. ముఖ్యంగా సిఆర్‌ఓ కార్యాలయం వద్ద నుంచి ఎఎన్‌సి, జిఎన్‌సి, హెచ్‌విసి, సన్నిధానం, పద్మావతి విచారణ కార్యాలయం, ఎస్‌ఎంసి, గోకులం అతిథిగృహం, ఎంబిసి, ఏటిసి, ఎస్వీ మ్యూజియం, మేదరమిట్ట, పాపవినాశనం మార్గం, మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం భవనం, శ్రీవారి ఆలయం సమీపంలోని రాంభగీచా అతిథి గృహాల ప్రాంతం, నందకం, కౌస్తుభం తదితర ప్రాంతాలకు భక్తులను ఉచితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. కాలుష్యనివారణ చర్యలు కూడా ఈ బస్సులు పాటించేలా టిటిడి చర్యలు తీసుకుంది. దేశంలోనే మరే ఇతర ఆలయాలు, పుణ్యక్షేత్రాల్లో భక్తులకు కల్పించని విధంగా ఏడుకొండలపై తిరుమలక్షేత్రంలో భక్తులను ఉచితంగా గమ్యస్థానాలకు చేరవేస్తుండటంలో టిటిడి అధిక ప్రాధాన్యతనిస్తోంది. ఇందుకు ధర్మరథాలు ఉపయోగం ఎంతైనా ఉంది. ప్రస్తుతం డీజిల్‌తో నడుస్తున్న ఈ ఉచిత బస్సులను పూర్తిగా విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకురావడానికి టిటిడి పాలకమండలి కార్యాచరణ రూపొందించింది. దీనికి తగ్గట్లు అవసరమైన ప్రణాళికలు కూడా రూపొందించారు.

-కాలుష్యరహిత ఏడుకొండలకే ప్రాధాన్యత!:

శేషాచలంఅటవీప్రాంతంలో ఏడుకొండల్లో వెలసిన తిరుమలక్షేత్రం కాలుష్యరహితంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం పదేళ్ళ క్రిందటే ప్రణాళికలు రూపొందించింది. ఇందులో భాగంగానే కొండపై వ్యర్థాలతో సేంద్రీయ ఎరువులు తయారీ, ప్లాస్టిక్ వినియోగం నిషేధంవంటివి అమలుచేస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రంగా తిరుమల ఉండటం, రోజువారీగా దేశవిదేశాల నుంచి లక్షమందివరకు భక్తులు వస్తుండటంతో కాలుష్యరహితంగా ఉండేలా చూడాలని పర్యావరణ శాస్త్రవేత్తలు కూడా సూచించారు. ఇందుకోసం ఇప్పటికే టిటిడి డీజిల్‌తో నడిచే వాహనాల స్థానంలో విద్యుత్‌తో నడిచేవి ప్రవేశపెట్టారు. ఆర్టీసి కూడా తిరుమల-తిరుపతి మధ్య తొలుత 10బస్సులను విద్యుత్‌వి తీసుకువచ్చి విజయవంతంగా ప్రయాణీకులతో తిరుగుతున్నాయి. ఇప్పుడు కొండపై ఉచిత ధర్మరథాల బస్సులను పూర్తిగా విద్యుత్‌తో నడిచేవి అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ విషయంపై శుక్రవారం ఒలెక్ట్రా సంస్థ అధినేత కృష్ణారెడ్డి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, సిఎండి ప్రదీప్, ఆర్టీసి ఇడి గోపీనాథరెడ్డి,తిరుమల ఆర్టీసి డిపో మేనేజర్ విశ్వనాథ్ సుదీర్ఘంగా చర్చించారు. 10బస్సులు విరాళంగా ఇచ్చేందుకు, ప్రయాణీకులైన భక్తులను తరలించేందుకు సహకారం అందిస్తున్నారు. ప్రయోగాత్మకంగా ఉచిత విద్యుత్ బస్సును తిరుమలలో అన్నమయ్యభవనం నుంచి లేపాక్షి కూడలి వరకు నడిపి అధికారులు,టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి ప్రయాణించారు. త్వరలోనే ఏడుకొండలపై ధర్మరథాలు స్థానంలో ఉచిత విద్యుత్ బస్సులు రోడ్డెక్కనున్నాయి. అంతేగాక తిరుమల-తిరుపతి మధ్యనడిచే ట్యాక్సీ వాహనాలు, అద్దె వాహనాల స్థానంలో విద్యుత్‌తో నడిచేవి తీసుకురావడానికి ఆయా వాహనాల యజమానులకు అవసరమైన బ్యాంకు రుణాలు ఇప్పించి మార్పులు చేసే దిశగా కూడా టిటిడి చర్యలకు ఉపక్రమించనుంది.



# సిఎం జగన్‌ను కలిసిన తూర్పు నావికా దళాధికారులు

**విశాఖపట్నం, అక్టోబర్ 21, ప్రభాతవార్త:** తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని శుక్రవారం తూర్పు నావికా దళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్, వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాసు కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. అనంతరం సీఎంకు వైస్ అడ్మిరల్ బిశ్వజిత్ దాసు జ్ఞాపికను అందజేశారు. వైస్ అడ్మిరల్‌తో పాటు సీఎం జగన్‌ను కలిసిన వారిలో పలువురు నావికా దళ అధికారులు కూడా వున్నారు.

# దేవ భూమిలో ప్రధాని మోడీ

≫ఆహ్వానించారు. తర్వాత ఆయన కేదార్‌నాథ్ ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆదిగురు శంకరాచార్యుల సమాధి స్థల్‌ను సందర్శించారు. 9.7 కిలోమీటర్ల పొడవైన గౌరీకుండ్, కేదార్‌నాథ్ రోప్‌వే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అక్కడ కూలీలతో ముచ్చటించారు. మధ్యాహ్నం కల్లా బద్రినాథ్‌కు చేరుకోనున్నారు.

**శంకరాచార్య సమాధి సందర్శన**

ఉత్తరాఖండ్ పర్యటనలో భాగంగా కేదార్‌నాథ్ ఆలయాన్ని సందర్శించిన ప్రధాని మోడీ, అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోడీ రాక సందర్భంగా కేదార్ నాథ్ ఆలయంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోడీ కేదార్ నాథ్‌లోని ఆదిగురువు శంకరాచార్య సమాధిని సందర్శించారు. ఇక్కడ శంకరాచార్యుడి భారీ ప్రతిమ ఉంది. దాని ముందు నిలబడి ప్రధాని ప్రార్థన చేశారు. సంప్రదాయ వస్త్రధారణలో కేదార్‌నాథ్‌లో పర్యటిస్తున్న ప్రధాని మోడీ, శంకరాచార్య సమాధి వద్ద ఉన్న ప్రత్యేక దుస్తుల్లోనే కనిపించారు. మోడీ తన టూర్‌లో కేవలం ఒక్కరే ఆలయాలను సందర్శిస్తున్నారు. అనంతరం ప్రధాని మోడీ కేదార్ నాథ్‌లో చేపడుతున్న పలు అభివృద్ధి పథకాల పురోగతిని అధికారులతో కలిసి సమీక్షించారు. స్వయంగా వాహనం నడుపుతూ మందాకిని అష్ఠపథ్, సరస్వతీ అష్ఠపథ్ పనుల్ని పరిశీలించారు. అధికారులు అక్కడ పనులు జరుగుతున్న తీరును ప్రధానికి వివరించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని ప్రధాని మోడీ ఆదేశాలు ఇచ్చారు.

# జోడో యాత్రకు బ్రేక్

≫ కొనసాగిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో 96 కిలో మీటర్లకు పైగా కొనసాగిన భారత్ జోడో యాత్ర శుక్రవారం తిరిగి రాయచూర్ వద్ద కర్ణాటక లోకి అడుగుపెట్టింది. మూడు రోజులపాటు ఎపిలో కొనసాగిన యాత్రలో స్థానిక నేతలు రాహుల్‌తో కలిసి నడిచారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాహుల్ గాంధీ కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటకలోని రాయచూరు జిల్లాలో ప్రజలు రాహుల్‌గాంధీకి ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక అధ్యక్షుడు డికె శివకుమార్‌తో పాటు ఎమ్మెల్యేలు రాహుల్ గాంధీతో కలిసి యాత్రలో పాల్గొన్నారు. కాగా, భారత్ జోడో యాత్ర ఈ నెల 23న తెలంగాణలోకి ప్రవేశిస్తుందని పార్టీ వర్గాల సమాచారం.

**26న అధ్యక్షుడిగా ఖర్గే ప్రమాణం**

కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా మల్లికార్జున్‌ఖర్గే ఈ నెల 26న బాధ్యతలు చేపట్ట నున్నారు. ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పాల్గొననున్నట్లు సమాచారం. భారత్ జోడో యాత్రను మధ్యలో వదిలేసి మొదటిసారిగా రాహుల్ బయటకు వెళ్లనున్నారు.

**వారం - వర్జ్యం**

22-10-2022 శనివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త
ద్వాదశి మ.03-43; పుబ్బ మ.12-40
వర్జ్యం రా.08-13 ల 09-53
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

**వార్తాఫలం**

**మేషం:** దీర్ఘకాల సమస్యలు పరిష్కారం. వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది.

**వృషభం:** సామాన్యంగా ఉంటుంది. క్రీడాకారులకు సన్మాన యోగం.

**మిథునం:** కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది. ముఖ్యమైన పనులు పూర్తి.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విద్యార్థులకు శుభ యోగం.

**సింహం:** సాహస నిర్ణయాలు తీసుకుంటారు. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. ఊహించని సంఘటనలు ఎదురవుతాయి.

**తుల:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. వృథా ఖర్చులుంటాయి.

**వృశ్చికం:** అన్ని వ్యవహారాల్లో మీదే పైచేయి. స్త్రీలకు ఆరోగ్య సమస్యలు.

**ధనుస్సు:** ఉద్యోగంలో పనివత్తిడి అధికం. కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** అకారణంగా మానసిక సంఘర్షణకు లోనవుతారు. వాహన యోగం.

**మీనం:** హోల్ సేల్ వ్యాపారులకు లాభం. పెట్టుబడులు వాయిదా వేయటం ఉత్తమం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**కరోనా సమాచారం**

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.21 కోట్లు
మరణాలు-65.80 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2114
మరణాలు - 5

**తెలంగాణలో**
తాజా కేసులు- 81
మృతులు -0






శుక్రవారం రాహుల్‌గాంధీకి వినతిపత్రం అందిస్తున్న ఆర్‌ఏవిఎఫ్ నాయకులు, మహిళా అభిమానులతో రాహుల్

# జోడో యాత్రకు ప్రజల నీరాజనాలు

**● మహిళా అభిమానుల గృహంలో అల్పాహారం ● తుంగభద్ర నది మీదుగా కర్ణాటకలోకి ప్రవేశం**

**మంత్రాలయం,అక్టోబర్ 21,ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు రాహుల్‌గాంధీ చేస్తున్న భారత్ జోడో యాత్ర శుక్రవారం మంత్రాలయం నుండి కొనసాగింది. మంత్రాలయం నుండి చెట్నహళ్ళి,మాధవరం మీదుగా కర్ణాటకలోకి ప్రవేశించారు. ఈ పాదయాత్రలో రాహుల్ గాంధీకి స్థానిక ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. మహిళలు,పురుషులు,యువకులు రాహుల్‌గాంధీ తో కలిసి పాదయాత్ర చేశారు.రాహుల్‌గాంధీ పాదయాత్ర సందర్భంగా ఆర్‌ఏవిఎఫ్ నాయకులు విభజన హామీలు, శ్రీబాగ్ ఒప్పందంపై కర్నూలులో పూర్తిస్థాయి రాజధానిని ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని మాధవరం గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహంలో రాహుల్‌గాంధీ అల్పాహారం సేవించారు. మాధవరంలోని తుంగభద్ర నదివంతెనపై నుండి రాహుల్‌గాంధీని పాదయాత్రతో కర్ణాటకలోకి వెళ్ళారు.రాహుల్‌గాంధీని తిలకించడానికి ప్రజలు మేడలు, మిద్దెలపై ఎక్కి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వీరివెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు జైరాం రమేష్, తులసిరెడ్డి,ఏపిసిసి అధ్యక్షులు శైలజానాథ్,మంత్రాలయం ఇంచార్జి బాబురావు, జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు తదితరులు ఉన్నారు.



## తిరుపతిలో డేటా కేంద్రం, అధునాతన ప్లానిటోరియం

### కేంద్రమంత్రి నిర్మలకు తిరుపతి ఎంపి గురుమూర్తి వినతి

**తిరుమల,అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికక్షేత్రం, స్మార్ట్‌సిటీ తిరుపతి నగరంలో ఖగోళ గమనం, ఖగోళ అధ్యయనం సంబంధిత ప్రయోజనాలు వాటి శిక్షణకు తిరుపతిలో అధునాతన సాంకేతికతతో అంతరిక్ష అధ్యయనం కోసం ప్లానిటోరియం ఏర్పాటు చేయాలని తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి కోరారు. ప్రపంచం డిజిటల్ పరివర్తనలో ఉన్న ఈ సమయంలో, దాదాపు అన్ని రంగాల్లో డిజిటల్ సాంకేతికతను సమగ్రపరచడం, సేవలను నవీకరించడంలో ,కొత్త పద్ధతులు ప్రవేశ పెట్టే సమయంలో వ్యూహాత్మకతను దృష్టిలో చర్య తీసుకోవడంలో డిజిటల్ డేటా ప్రధాన పాత్ర పోషిస్తుందని ఎంపి గురుమూర్తి వివరించారు. మూడురోజుల తిరుమల పర్యటనలో భాగంగా తిరుమలలో ఉన్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌ను శుక్రవారం ఉదయం తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి కలిశారు. తిరుపతినగరంలో ఇది వరకే ఉన్న ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలో అందుబాటులో ఉన్న ప్లానిటోరియంను సాంకేతికతతో అంతరిక్ష అధ్యయనం కోసం అధునిక సాంకేతికతతో ఆధునీకరించడం, ప్రాంతీయ విజ్ఞాన కేంద్రంలోనే అందుబాటులో ఉన్న స్థలంలో కొత్త ప్లానిటోరియం ఏర్పాటు చేయవచ్చని కేంద్రమంత్రికి వివరించారు. ఆర్థికమంత్రిత్వ శాఖకు మద్దతునివ్వడానికి ,మన దేశంలో జరుగుతున్న మార్పులకు మద్దతు ఇవ్వడానికి కీలకమైన ఎకనామిక్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌ను అమలుచేయడానికి భారతదేశానికి డేటా ఆధారిత ఇన్స్టిట్యూట్ అవసరం ఉందని అన్నారు. రెండు అత్యంత ముఖ్యమైన రంగాలకు సంబంధించిన డేటా సెంటర్, ప్లానిటోరియం తిరుపతిలో స్థాపించి తిరుపతి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని తిరుపతి ఎంపి డాక్టర్ గురుమూర్తి కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.

# దీపాల వెలిగింపునకు ప్రత్యేక ఏర్పాట్లు: ఇఒ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 21 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా ప్రముఖ శైవ క్షేత్రంగాను, పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తిక మాసం మహిళ మనోభావాలకు అనుగుణంగా దీపాలు వెలిగించుటకు ప్రత్యేక స్థానం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు శుక్రవారం తెలిపారు.ఈ మేరకు గతంలో దీపాలు వెలిగించుటకు కేటాయించిన శివయ్య గోపురం, రంగుల గోపురం మధ్య స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభాతవార్తతో మాట్లాడుతూ కార్తీక మాసం శివయ్య సన్నిధిలో దీపాలు వెలిగిస్తే శుభం అనే భావం ఉంది.ఈ మేరకు శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా దీపాల వెలిగింపు సమస్యగా మారింది. నాలుగైదు సంవత్సరాల ముందు వరకు దీపాలను ఆలయం ప్రాకారం లోపల వెలిగించే వారు.అయితే కాలుష్యం ఆలయం మసిబారిపోతుందనే భావంతో దీపాలను ప్రాకారం బయట ఏర్పాటు చేస్తున్నారు. కొంత కాలం



ఇఓ వికె సాగర్‌బాబు

ప్రస్తుతం సప్త గోకులం ఏర్పాటు చేసిన చోట వెలిగించేవారని రికార్డుల్లో ఉందని ఇఓ వివరించారు.

**ప్రత్యేక స్థలం:** కార్తీక మాసం ప్రతి రోజూ, ప్రత్యేకంగా సోమవారం దీపాలు వెలిగించాలనే లక్ష్యం మహిళల్లో ఉంటుందని వివరించారు. ఈ మేరకు స్థానిక భక్తులతో పాటు, చుట్టుపక్కల గ్రామాలకు సంబంధించిన మహిళలు వస్తుంటారు. కాబట్టి మహిళ మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వివరించారు.స్థానిక మహిళల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.అంతేకాక నేతిని ఏర్పాటు చేస్తామని మంచినూనెను అనుమతించే విధంగా ధర్మకర్తల మండలితోనూ, స్థానిక శాసనసభ్యునితో చర్చిస్తామని ఇఓ వివరించారు. కార్తీక మాసం ఏ ఒక్కరు అసంతృప్తి చెందకుండా దర్శనం చేసుకునేందుకు స్థానిక మహిళా భక్తులకు అవకాశం కల్పిస్తామని ఇఓ వివరించారు.

**పార్కింగ్ అప్పగిస్తాం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో గత కొంత కాలంగా దేవస్థానమే పార్కింగ్‌ను నిర్వహిస్తుంది. కరోనా కాలంలో పాడుకున్న కాంట్రాక్టర్ తనకు నష్టం వచ్చిందని కోర్టును ఆశ్రయించటం వల్ల ఈ సమస్యను పరిష్కరించి ఇటీవల కార్‌పార్కింగ్‌కు టెండర్లు నిర్వహించి కాంట్రాక్టర్‌ను ఫిక్స్ చేసామన్నారు. అయితే దేవాదాయ శాఖ కమిషనర్ నుంచి అనుమతి లభించిన వెంటనే కాంట్రాక్టర్‌కు అప్పగిస్తామని ఇఓ వివరించారు. కార్‌పార్కింగ్‌ను రూ.1.06కోట్లు దేవస్థానంకు ఆదాయం వచ్చిందన్నారు.

**మున్సిపాలిటికి ఎందుకివ్వాలి?:** శ్రీకాళహస్తీశ్వరాలయం, మున్సిపాలిటి గతంలో కలసి పార్కింగ్ ఫీజులను వసూలు చేసే వారని దేవస్థానంకు స్థలాలు లేనందువల్ల మున్సిపల్ స్థలాల్లో పార్కింగ్ చేయటం వల్ల 2004 నుంచి వారికి దేవస్థానం రూ.30లక్షలు చెల్లించే వారని ఇఓ సాగర్‌బాబు తెలిపారు.అయితే 2017లో అప్పటి ఇఓ భ్రమరాంబ ఇక్కడ దేవస్థానం మాస్టర్‌ప్లాన్ అమలుకు రూ.100కోట్లు వెచ్చించి స్థలం సేకరించారని తమ స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేసుకుంటున్నాము కాబట్టి ఎందుకు చెల్లించాలని నివేదికలు సిద్ధం చేసి దేవాదాయశాఖ కమిషనర్‌కు పంపారని కాబట్టి చెల్లించలేదని వివరించారు.



## 24న దీపావళి ఆస్థానం: ఆర్జితసేవలు రద్దు

**తిరుమల,అక్టోబరు 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 24వతేదీ (ఎల్లుండి)సోమవారం"దీపావళి ఆస్థానం"శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళిరోజు ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలోని ఘంటామండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీదేవి భూదేవిలతో కలసి మలయప్పస్వామి ఘంటామండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాలత వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపుచేస్తారు. సేనాధిపతి విశ్వక్సేనులవారిని స్వామివారి ఎడమపక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపుచేస్తారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. అదేరోజు సాయంత్రం 5గంటల నుంచి 7గంటల వరకు మలయప్పస్వామి ఉభయనాంచారులతో కలసి సహస్రదీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగుతారు. దీపావళి ఆస్థానం సందర్భంగా 24న ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టిటిడి రద్దుచేసింది.

## 25న తిరుమల ఆలయం 12గంటలు మూసివేత

### 24,25న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

**తిరుమల,అక్టోబర్ 21ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఈనెల 25వతేదీ మంగళవారం 12గంటలు పాటు నిరవధికంగా మూసి వేస్తున్నారు. 25వతేదీ అమవాస్య సూర్యగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేస్తున్న టిటిడి ఆ రోజు అన్నిరకాల ప్రత్యేక దర్శనాలు, విఐపి బ్రేక్ దర్శనాలు, శ్రీవాణి దర్శనాలు, ఆర్జితసేవలను రదుచేసింది. సర్వదర్శనం భక్తులను మాత్రమే అనుమతించనున్నారు. 25వతేదీ మంగళవారం



సాయంత్రం 5.11గంటల నుంచి రాత్రి 6.27 గంటల వరకు సూర్యగ్రహణం ప్రభావం ఉంటుంది. ఈ కారణంగా ఉదయం 8.11గంటల నుంచి రాత్రి 7.30గంటల వరకు తిరుమల శ్రీవారి ఆలయ తలుపులు మూసివేస్తారు. సాధారణంగా గ్రహణం రోజు ల్లో గ్రహణం తొలగిపోయే వరకు వంట చేయరు. తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం,వైకుంఠం క్యూకాంప్లెక్స్, ఇతర ప్రాంతాల్లో అన్నప్రసాద వితరణఉండదు. భక్తులు 25వతేదీ గ్రహణం సమయంలో ఆలయాన్ని మూసివేస్తున్న విషయం తెలుసుకుని తిరుమలయాత్రను రూపొందించుకోవాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఈ కారణంగా సోమవారం విఐపి బ్రేక్ దర్శనం రద్దు చేయడంతో 23వతేదీ ఆదివారం సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. 25న సూర్యగ్రహణం కారణంగా విఐపి దర్శనాలు రద్దుతో 24న కూడా సిపార్సులేఖలు తీసుకో బడవని టిటిడి తెలిపింది. భక్తులు ఈ విషయాన్ని తెలుసుకుని తమ తిరుమల యాత్రను బుక్ చేసుకోవాలని కోరారు.

# ఎఎన్‌యులో అతిథి అధ్యాపకులకు వరాలు




మాట్లాడుతున్న వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, అక్టోబరు21, ప్రభాత వార్త:** వర్సిటీలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు వర్సిటీ త్వరలో తీపికబురు చెప్పనుంది. ఎన్నో ఏళ్ళుగా అతిధి అధ్యాపకుడు అనే హోదా మార్చాలని చేస్తున్న అభ్యర్థనలను ప్రస్తుత వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పట్టేటి రాజశేఖర్ పరిగణ లోకి తీసుకున్నారు. త్వరలోనే అతిధి అధ్యాపకుల హోదాను మార్చేందుకు చర్యలు తీసుకుంటామని వీసి హామీ ఇచ్చారు. శుక్రవారం వర్సిటీలోని అతిధి అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీసి రాజశేఖర్ మాట్లాడుతూ వర్సిటీలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న వీరు ఇతర యూనివర్సిటీల్లో అధ్యాపక పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అతిధి అధ్యాపకుడు అనే పదానికి గుర్తింపు ఇవ్వడంలేదని పలువురు తనదృష్టికి తెచ్చారని, వారి భవిష్యత్ దృష్ట్యా వర్సిటీ నిర్ణయం తీసుకుం టుందన్నారు. అలాగే వారికి తగిన వేతనాలు కూడా పెంచే ఆలోచనలో ఉన్నట్లు స్పష్టం చేశారు. పెద్దపెద్ద యూనివర్సిటీలలో పోస్టులకు దరఖా స్తులు చేసుకోవచ్చునని, కేంద్రీయ యూనివర్సిటీలలో జరుగబోతున్న టీచింగ్ పోస్టులకు కూడా సిద్ధపడాలని సూచించారు. ముఖ్యంగా అతిధి అధ్యాపకులు అనవసర విషయాలజోలికి వెళ్ళకుండ బోదనపై దృష్టి సారించాలని, ఆంగ్ల మాధ్యమంలోనే బోధించాలని అందుకు తగిన నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని ఆదేశించారు. ప్రతీ ఒక్కరు విద్యార్థులతో తత్స బంధాలు కలిగి స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే వర్సిటీ నియమ నిబంధనల ప్రకారం కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడబోదని హెచ్చరికలు జారీచేశారు. వర్సిటీ త్వరలో నాక్ రీఅక్రిడిటేషన్‌కు వెళ్ళనుందని దానికి అతిధి అధ్యాపకులంతా తమవంతు సహకారం అందించాలన్నారు. వర్సిటీకి ఉన్నత స్థానం వస్తే అది వర్సిటీ కుటుంబం మొత్తానికి వచ్చే గుర్తింపుగా పేర్కొన్నారు. అటువంటి గుర్తింపులతో సమాజంలో వర్సిటీపై మంచి ప్రభావం చూపుతాయని అన్నారు. ముందుగా రెక్టార్ ఆచార్య వరప్రసాద మూర్తి మాట్లాడుతూ చాలా మంది అతిధి అధ్యాపకులు సమయపాలన పాటించ డంలేదని ప్రతీ ఒక్కరు తప్పనిసరిగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ, ఆర్ట్స్, సైన్స్,ఇంజనీరింగ్ ఆర్కిటెక్చర్ కళాశాలల అతిధి అధ్యాపకులు పాల్గొన్నారు.

# గజ్జెలకొండ-తర్లుపాడు స్టేషన్లమధ్య పూర్తైన డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో కీలకమైన సెక్షన్‌లో డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం అందుబాటులోకి వచ్చింది. రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వేరాయలసీమ, తీర ప్రాంతంతోపాటు దక్షిణాధి ప్రాంతాలను కలిపి అత్యంత కీలకమైన గుంటూరు-గుంతకల్లు ప్రధాన రైలు మార్గంలోని గజ్జెలకొండ-తర్లపాడు రైల్వే స్టేషన్ల మధ్య 25 కిలోమీటర్ల డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గంలో పనులు పూర్తయ్యాయి. ప్రారంభంలో మీటర్ గేజ్ రైలు మార్గంలో రైలు రవాణా వ్యవస్థ ఉండగా, యూనిగేజీ ప్రాజెక్టులో భాగంగా 1997 జులై 05 నుంచి ఈ రైలు మార్గాన్ని బ్రాడ్‌గేజ్‌గా మార్చారు. 405 కిలోమీటర్ల ఈ మార్గంలో డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గం పనులను చేపట్టేందుకు 2016-17 ఆర్థిక సంవత్సరంలో రూ.3,887 కోట్ల రూపాయల నిధులను రైల్వే శాఖ మంజూరు చేసింది. దీంతో ఇప్పటి వరకు నల్లప్పాడు-సాతలూరుల మధ్య 32 కిలోమీటర్లు , మద్దికెర-పెండేకల్లు-ద్రోణాచలంల మధ్య 58 కి.మీలు, గజ్జెలకొండ-గుండ్లకమ్మల మధ్య 37 కి.మీ.లు వెరసి ఈ మార్గంలో ఇప్పటి వరకు మొత్తం 152 కిలోమీటర్ల మేరా డబ్లింగ్, విద్యుత్ రైలు మార్గాం పనులు పూర్తయ్యాయి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గజ్జెలకొండలో 51 రూట్లతో కూడిన ఎలక్ట్రానిక్ ఇంటర్లాకింగ్ విధానంతో, మర్కాపురంలో 42 రూట్లలో, తర్లుపాడులో 40 రూట్లతోపాటు గజ్జెలకొండలో యార్డు పునర్నిర్మాణ పనులు పూర్తయ్యాయి. దీంతో ఈ వర్గంలో విస్తృత తనిఖీలు నిర్వహించిన రైల్వే భద్రత కమిషనర్ అభయ్‌కుమార్‌రాయ్ ఈ మార్గంలో ప్రారంభంలో 90 కిలోమీటర్ల వేగంతో రైళ్లను నడిపేందుకు అనుమతించారు.




గజ్జెలకొండ-తర్లుపాడు స్టేషన్ల మధ్య పూర్తైన డబ్లింగ్ విద్యుత్ రైలు మార్గం

# అభివృద్ధి, సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు


### డిఆర్‌సి సమావేశంలో పురపాలక శాఖ మంత్రి ఆది మూలపు సురేష్

**కడప, అక్టోబరు 20, ప్రభాతవార్త:** అభివృద్ధి సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ళ లాంటి వని పురపాలక శాఖ మంత్రి ఆధి మూలపు సురేష్ పేర్కొన్నారు. శు క్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో కలెక్టర్ విజయరామరాజు అధ్యక్షతన అన్ని శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో జిల్లా స్థాయి సమీక్ష కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆధి మూలపు సురేష్, ఉప ముఖ్య మంత్రి ఎస్‌బి అంజాద్‌భాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు. మాట్లాడుతూ ఒక వైపు సంక్షేమ పథకాలను, మరోవైపు అభివృద్దిని సంతృప్తి స్థాయిలో ప్రజలకు అందిస్తూ ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారని రెండు సంవత్సరాల పాటు కరోనా సమయంలో విపత్తును అధిగమించి భవిష్యత్‌లో



ముఖ్యమంత్రి ఆలోచన విధానాన్ని అందుకొని జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

అర్హులందరికి సంక్షేమ ఫలాలు అందేల చర్యలు తీసుకున్నామన్నారు. జడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆలోచన, ప్రభుత్వ ఉద్ధేశాలను అర్థం చేసుకొని ప్రజల సమస్యల పట్ల అవగాహన కల్పించుకొని వాటిని పరిస్కరిస్తే ప్రజలకు మేలు చేయగలుగుతామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా కృషి చేయాలన్నారు. పారదర్శకత, అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో సాదరణ వర్షపాతం నమోదైందని, పై ప్రాంతాల్లో కురిన వర్షాలకు జిల్లాలో నీటి మట్టం పూర్తి స్థాయిలో పెరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కడప నగర మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీలు, రామచంద్రయ్య, శివనాథరెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ సుధా, రవీంద్రనాథరెడ్డి, ఆప్కబ్ చైర్ పర్సన్ మల్లేల ఝాన్సిరాణి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మెన్ శివప్రసాద్‌రెడ్డి, జిల్లా సంయుక్త కలెక్టర్ సాయి కాంత్ వర్మ, నగర కమిషనర్ జిఎస్ఎస్ ప్రవీన్ చంద్, డిఆర్ఓ గంగాధర్‌గౌడు, కడప, బద్వేల్, జమ్మలమడుగు, పులివెందుల ఆర్‌డిఓలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



నాడు-నేడు పనుల నిర్వహణపై హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మురళి

## నాడు-నేడు పనులపై రాష్ట్ర ఇన్‌ఫ్రా అడ్వయిజర్ మురళి అసంతృప్తి

**ఎ కొండూరు, అక్టోబరు 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి నాడునేడు మనబడి ప్రోగ్రాంలో ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రూ.39 లక్షల నిధులతో చేపట్టి పూర్తి చేసిన అభివృద్ధి పనుల డొల్లతనంపై ఫిర్యాదులు అందడంతో ఎపి రాష్ట్ర ఇన్‌ఫ్రా అడ్వయిజర్ ఎ మురళి శుక్రవారం హైస్కూలును సందర్శించి పనులను పరిశీలించి హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.39లక్షలు నిధులు ఖర్చుతో కనీసం హైస్కూల్ ఆవరణ కొద్దిపాటి వర్షానికి వరద నీరు నిల్వ ఉండి ఆవరణ దుర్గంధం వెదజల్లుతుండడంతో కనీసం మట్టితోలి ఆవరణ మెరకచేయకపోవడం పట్ల రూ.39 లక్షల నిధులను ఏ విధంగా వినియోగించారో అర్థం కావడంలేదని రాష్ట్ర ఇన్‌ఫ్రా అడ్వయిజర్ మురళి హెచ్‌ఎంపై అసహనంపై వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో ఎం.రాజశేఖర్, హెచ్‌ఎం ఆదిశేషు, సిబ్బంది, సిఆర్‌పిలు నాగపండు, పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ టన్నుకు రూ.19,500లు ధర నిర్ణయించాలి

### జిల్లా పామాయిల్ రైతుల డిమాండ్

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రధాన వాణిజ్య పంట అయిన పామాయిల్ పంటకు టన్నుకు ధర నెల నెలకు దారుణంగా తగ్గిపోవడంతో రాష్ట్రంలోని పామాయిల్ రైతాంగం ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని పూర్వపు 13 జిల్లాల్లో 1.75లక్షల హెక్టార్లలో పామాయిల్ పంట పండుతుంది. ఇందులో ప్రధానంగా పూర్వపు పశ్చిమగోదావరి జిల్లాలోనే 75 వేల హెక్టార్లలో పంటను పండిస్తున్నారు. ప్రస్తుతం ఏలూరు జిల్లాలోని నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీలో టన్నుకు రూ.13వేలకు మించి ధర రావడం లేదని ఆందోళణ చెందుతున్నారు. నవంబరు 21 నుంఇచ అక్టోబరు 22వ తేది వరకు ల పామాయిల్ పంట ధరను పరిశీలిస్తే రైతు ఎంత నష్టపోతున్నారో తెలుస్తోంది. గత ఏడాది నవంబరులో టన్నుకు రూ.17,832లు ఉంటే, డిసెంబరు, జనవరి వరకు రూ.17,467లు ధర పలికింది. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి రూ.19,713లతో పెరుగుతూ మే 22వ తేటి నాటికి రూ.23,369లకు చేరుకుంది. తిరిగి జూన్ నుంచి ధర తగ్గుముఖం పట్టింది. జూన్‌లో రూ.20,453లు ఉండగా, సెప్టెంబరు నాటికి రూ.13,060లకు దారుణంగా పడిపోవడంతో రైతులు



ఆందోళన చెందుతున్నారు. మే నెలలో అత్యధిక ధర రూ.23,369లు ఉండగా, సెప్టెంబరు నెలాఖరుకు రూ.13,060లకు దారుణంగా పడిపోవడంతో రైతాంగానికి టన్నుకు రూ.10,309లు నష్టపోతున్నారు. అక్టోబరు నెలలో కూడా ఇదే ధర కొనసాగుతుంది. ఇదిలా ఉండగా ఆంధ్రప్రదేశ్‌లో సరాసరి ధర రూ.18,856లు, తెలంగాణలో రూ.19,238లు ఉంది. దీంతో పామాయిల్ రైతాంగం ధర విపరీతంగా పడిపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో విలవిల్లాడిపోతున్నారు. దీంతో ఏలూరు జిల్లా టి.నర్సాపురంలో శనివారం మధ్యాహ్నం 2 గంటలకు నవభారత్ జోన్‌లోని తొమ్మిది మండలాల పామాయిల్ రైతులు సమావేశాన్ని ఏర్పాటు చేశాఉ. ప్రధానంగా టన్నుకు కనీస మద్దతు ధర రూ.19,500లకు తగ్గకుండా ఫ్యాక్టరీ కొనుగోలు చేసేలా దిశా నిర్దేశం చేయాలనే డిమాండ్‌తో ఈ సమావేశం జరగనున్నది. పామాయిల్ రైతాంగానికి కనీస మద్దతు ధరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని కోరుతున్నారు. దీంతో పాటు తెలంగాణా పామాయిల్ కంపెనీల ధరలతో సమానంగా ఆంధ్ర పామాయిల్ కంపెనీలు ధరలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, పామాయిల్ కంపెనీలు ఐదు కిలో మీటర్లు దాటిన రైతుల పొలాల నుంచి ఫ్యాక్టరీలకు పామాయిల్ గెలలు రవాణా చేయడానికి అయ్యే రవాణా ఖర్చులు కంపెనీల ద్వారా ఇప్పించేలా సహకరించాలని, ఏ నెల రేటు ఆ నెలలో మొదటి వారంలో నిర్ణయించాలని, రైతులకు పంట నగదు జమలు నాలుగైదు రోజుల్లోనే రైతుల ఖాతాలకు జమ చేసేలా చర్యలు తీసుకోవాలని, నవభారత్ జోన్‌లోని తొమ్మిది మండలాలైన కొవ్వూరు, తాళ్ళపూడి, గోపాలపురం, పోలవరం, కొయ్యలగూడెం, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి, టి.నర్సాపురం రైతులు డైరెక్టు పంపింగ్ బోర్లపై ఆధారిత పంటలు పండించడంతో వారికి డ్రిప్ ఇరిగేషన్ సదుపాయం కల్పించాలని, వే బ్రిడ్జి కాటాల సంఖ్యను పెంచాలని, సన్న, చిన్నకారు, ఎస్సీ ఎస్టీ, బీసీ, రైతాంగానికి నూతనంగా పంట వేయడానికి పామాయిల్ మొక్కలకు అధిక డిమాండ్ ఉన్నప్పటికీ మొక్కను 300 నుంచి 500 రూపాయల వరకు కొనుగోలు చేసి, వేసుకోవలసి వస్తుందని, గత నాలుగైదేళ్ళుగా నర్సరీ మొక్కలు లభించకపోవడంతో కేవలం ఒక్క పూర్వపు పశ్చిమగోదావరి జిల్లాలోనే సుమారు 25వేల హెక్టార్ల పంటను రైతాంగం వేయలేకపోయారని, ఫ్యాక్టరీ వారు పామాయిల్ నర్సరీ మొక్కలను సరఫరా చేయకపోవడంతో ప్రభుత్వం వారే రైతులకు మొక్కలు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం జంగారెడ్డిగూడెంలో ఉన్న నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ క్రషింగ్ పరిమాణం సరిపోకపోవడంతో రైతులకు జీలుగుమిల్లి మండలంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మరొక ఫ్యార్టరీని స్థాపించి రైతులకు మేలు చేయాలని కోరుతున్నారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
**MECHANICAL DIVISION**
*Request for proposal (REP)*
**REP Tender Notice No : 41/2022-23/CE/SE(Mech)/EE(Mech)/DB, Dt. 19-10-20022**
Name of the Work : **Bio-Mining Process for 4.35 Lakhs MTs in 20.75 Acres in Kapuluppada Dump Site.**
Tender Downloading Starting Dt : 19-10-2022, Closing Dt : 02-11-2022
Note : Further details at http://www.tender.apeprocurement.gov.in
EE (Mech) Cell No. 8187897589, SE (Mech) Cell No : 8187897562
CE, GVMC Cell No. 9966000294
**- Commssioner, GVMC**

వార్త

ప్రకటనను విశ్లేషించి చూస్తే అది వార్త కావాలి. అలా కాకపోతే అది నిరుపయోగం.

–అడాల్ఫ్ సైమన్

# పెరిగిన ఫీజుల భారం

ఒ గ్లిఒగ్లివారుపోతారు వండుకతిని మనం పోదాం అన్నట్టుగా ఉంది విద్యాఫీజుల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్నతీరు. కరోనా ప్రభావం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో ప్రస్తుతం ఉన్న ఫీజులే చెల్లించలేమని, తగ్గించాలని తల్లిదండ్రులు ఎంతోకాలంగా విజ్ఞప్తులు, నిరసనలతో ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లుతుంటే తాజాగా ఇంజినీరింగ్ ఫీజులు భారీగా పెంచుతూ రాష్ట్రప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం ఇంజినీరింగ్ కాలేజీల్లో పదిశాతం నుంచి ముప్ఫైశాతం వరకు ప్రభుత్వం ఫీజులు పెంచింది. ఈ కొత్త ఫీజులు ఈ విద్యాసంవత్సరం నుంచే అమలులోకి వచ్చి మూడేళ్ల పాటు కొనసాగుతాయని అందులో పేర్కొన్నారు. అయితే ఈ ఫీజులు పెంచే విషయంలో ఒక్కొక్క కాలేజీ ఒక్కో రకంగా పెంచారు. తెలంగాణ అడ్మిషన్‌అండ్ పేరెగ్యులేటరీ కమిటీ సిఫారసుల మేరకు ఈ కొత్త ఫీజులను ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్‌కు సంబంధించి ఇప్పటికే రెండువిడతల కౌన్సిలింగ్ పూర్తికాగా మూడోదశ చివరి కౌన్సిలింగ్ శుక్రవారం ప్రారంభమైంది. మొదటి రెండు విడతల కౌన్సిలింగ్ ద్వారా గతంలో ఉన్న ఫీజు చెల్లించి ఇప్పటికే కాలేజీల్లో చేరిన విద్యార్థులు పెరిగిన మేరకు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. ఇటు తల్లిదండ్రుల మీదనే కాదు ఈ భారం అటు ప్రభుత్వంపై కూడా పడు తున్నది. ఫీజురీయింబర్స్‌మెంట్ ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాలతోపాటు మెరుగైన ర్యాంకులు తెచ్చుకున్న వెనుకబడిన వర్గాలకు కూడా ప్రభుత్వమే భరిస్తున్నది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు మొత్తం ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుండగా వెనుక బడిన వర్గాలకు పదివేలలోపు ర్యాంకులు ఉన్న విద్యార్థులకు మొత్తం ఫీజును మిగిలిన వారికి కనీస ఫీజు రీయింబర్స్‌మెంట్ చేస్తున్నారు. అలాగే ఎంటెక్, ఎంబిఏ, ఎంసిఏ తదితర కోర్సుల ఫీజులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పెంచింది. ఇకపోతే మెడికల్ విద్య సామాన్యులకు అందని ద్రాక్షపండుగా తయారవుతున్నది. ముఖ్యంగా డిమాండ్ ఉన్న కొన్ని పిజి సీట్లకు రెండు కోట్లనుంచి మూడు కోట్లవరకు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం సకాలంలో ఫీజురీయింబర్స్‌మెంటు కింద సంబంధిత కాలేజీలకు చెల్లించకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఫీజు రీయింబర్స్‌మెంటు కింది బకాయిలు దాదాపు నాలుగు వేల కోట్ల రూపాయలకు చేరుకొంది. ప్రభుత్వం తాజాగ పెంచిన ఫీజులతో అదనంగా మరో వందకోట్ల భారం పడనుంది. ఉన్నతవిద్యే కాదు ప్రాథమిక విద్యనుంచి కూడా ఫీజుల వసూళ్ల ఇష్టానుసారంగా కొన్ని యాజమాన్యాలు వసూలు చేస్తున్నాయి. ఎల్‌కెజికే లక్షలాది రూపాయలకుపైగా వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను ఇంటర్‌వ్యూచేసి ఆర్థికస్తోమత అంచనా వేసి సీట్లు కేటాయిస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజు కట్టలేక తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి ఆందోళన చేశారు. నిర్దిష్టమైన ఆరోపణలతో ఫిర్యాదులు కూడా చేశారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈఫీజులు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టాలుకానీ, నిబంధనలను కానీ అలాంటి వారినిఏమీ చేయలేకపోతున్నాయి. విద్యనే కాదు విద్యార్థులతోసహా విద్యాసంస్థలను అమ్ముకునే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాకపోయినా ఏనాటి నుంచో ఉన్నా అవి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్‌బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో వ్యాపారధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం లేకుండా పోయింది. అందుకే అప్పట్లో చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ బస్సులు, రూమ్‌లు, డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపారధోరణులు కన్పిస్తున్నాయి. కొన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకుంటున్నాయంటే అదికూడా లేదు. తనిఖీలు కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్, ఆటస్థలం, గ్రంథాలయం వంటి కనీస వసతులుకూడా లేకపోయినా పట్టించుకునే పరిస్థితులు లేవు. ఇదంతా ఒక్క ఎత్తుఅయితే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీ లేదు. వాటిల్లో చదివే విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా ఉంటుంది. పోనీఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవికాదు. ఇక ఇంటర్మీడియేట్ విద్యకూడా రానురాను సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు రెండేళ్లకు కలిపి పదిలక్షల రూపాయలకుపైగా వసూలు చేస్తున్నాయి. ఒకపక్క ఇంజినీరింగ్ విద్య పరిస్థితిఅగమ్యగోచరంగా ఉన్నా గతంలో ఉన్న అవకాశాలు తగ్గినా ఇలా ప్రభుత్వం ఫీజులు పెంచడంపట్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మొత్తంమీద లక్ష్మీప్రసన్నులకు మాత్రమే నాణ్యమైన విద్య లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. బాల బాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన చట్టాలు రూపొందించాలి. విద్యను వ్యాపారంగా చూసేవారిపై ఉక్కుపాదం మోపాలి.

ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు.



స్వామి వివేకానంద

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రాండ్ రస్సెల్

## ప్రజావాక్కు

### పారదర్శకత లేని తపాలా శాఖ

కేంద్రప్రభుత్వ ఆధీనంలో ఉన్న తపాలా శాఖవారు గతంలో కేవలం ఉత్తరాలు, మనీఆర్డర్లు, పార్సల్స్ బట్వాడా చేసేవారు. ప్రస్తుతం పై సేవలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో సేవలు అభివృద్ధిపరిచే దిశలోభాగంగా 'ఇండియా పోస్ట్‌పేమెంట్ బ్యాంక్' స్థాపించారు. ఈ బ్యాంక్‌లో ఖాతా తెరిస్తే బ్యాంక్ పాస్‌బుక్ ఇవ్వకపోవడం విచిత్రం. కేవలం ఒక వర్చువల్ కార్డు చేతిలో పెట్టిచేతులు దులుపుకోవడం జరుగుతుంది. ఈబ్యాంక్ ద్వారానే పొదుపు ఖాతాలు, ఫిక్సిడ్ డిపాజిట్లు సేకరించడం జరుగుతుంది. నూతనంగా ఇట్టి పేమెంట్ బ్యాంక్ టాటా ఎఐజి బీమా సంస్థతో ఒప్పందంచేసుకొని బ్యాంక్‌ఖాతాదారులు399 రూపాయలు కడితే 10లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుంది.

–ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### ఇదేం ప్రజాస్వామ్యం?

పాలకుల దుర్నీతితో రాష్ట్రంలోపాదయాత్రలకు కూడా న్యాయస్థానాన్నిఆశ్రయించాల్సిన దుస్థితిదాపురించింది. న్యాయస్థానం అనుమతి ఇచ్చినా మంత్రుల బెదిరింపులు, యాత్ర చేస్తున్న వారిపై దాడులు, వెకిలి, వ్యంగ్య వ్యాఖ్యలతో పాలకులు ఒక జుగుప్సాకర వాతావరణం సృష్టించారు. అధికారం ఎవ్వరికీ శాశ్వతంకాదు. రేపు అధికారంలోకి వచ్చిన వారు ఇదే ఒరవడి కొనసాగిస్తే ప్రజాస్వామ్యం మనుగడ అసాధ్యం. గతంలో ప్రతి చిన్న విషయానికి మేధావి ముసుగుతో మీడియా ముందుకు వచ్చే మేధావులు సైతం ఇటువంటి నిరంకుశ విధానాలపై పెదవి విప్పడం లేదు. ఇది చాలా దురదృష్టకరం.

–జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ప్రజలకు చేరువగా ఉచిత వైద్యం

ఎపిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో ప్రభుత్వ ఉచిత వైద్యసేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయి. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఇద్దరు వైద్యులలో ఒకరు హాస్పిటల్లో ఉంటూ సేవలందిస్తే మరొకరు 104 వాహనాల్లో గ్రామాల్లోకి వెళ్లిక్షేత్రస్థాయిలో సేవలు అందిస్తారు. వైద్యులతో పాటుఎఎన్ఎం, ఆశ, ఆరోగ్య సంచార సిబ్బంది ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రజలకు అందుబాటులోఉంటారు. ఓపి సేవలు ఉదయం 9 గంటల నుంచి ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం 2 గంటల నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేస్తారు. 14 రకాల పరీక్షలు ఉచితంగా చేసి మందులిస్తారు.

–చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### పాత డి.ఏలు చెల్లించాలి

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరవుభత్యం ప్రకటించాలి. రాష్ట్రంలో పెరుగుతున్న ధరలకనుగుణంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరవు భత్యం మంజూరు చేయాలి. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటాయి. పెరిగిన ధరలతో ఏది కొన్నాలన్నా ఇబ్బందిగా మారింది. కేంద్రప్రభుత్వం ఇప్పటికే డి.ఏ.లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మంజూరు చేసినది. జూన్ 2021 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి మూడు డియేలు రావాలి. తక్షణమే పెండింగులో ఉన్న డి.ఏను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకి, ఉపాధ్యాయులకు మంజూరు చేస్తారని లక్షలాది మంది వేయి కళ్లతో ఎదురుచూస్తూ ఉన్నారు.

–కామిడి సతీష్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కాడెత్తుకున్న ఖర్గే

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మల్లిఖార్జున్ ఖర్గే ఎన్నికయ్యారు. అధిష్టానం ఆశీస్సులతో బరిలోకి దిగినఆయన ఎన్నిక లాంఛన ప్రాయమే అయింది. 23ఏళ్ల తర్వాత ఆపార్టీ పగ్గాలు చేపడుతున్న గాంధీయేతర నేత ఆయనే. గాంధీ కుటుంబం తరపున కాంగ్రెస్ పార్టీకాడి భుజానకెత్తుకుంటున్న నేత ఆయన. బాధ్యతలు ఆయనవి. భుజకీర్తులు, ఏమైనా దక్కితే అవి గాంధీలవి. పార్టీ అంతర్గత ఎన్నికలు ఏదో రూపంలో జరగడం అభినందనీయమే. దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన పరిణత నేత ఖర్గే కాంగ్రెస్ పార్టీని గెలుపు మార్గం పట్టించడానికి చాలా కష్టపడాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆ పార్టీ కేవలం రెండు రాష్ట్రాల్లో అధికారంలోఉంది. అందులో రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి గెహ్లాట్‌కి, సచిన్ పైలట్‌కి నడుమ ఎడం పెరిగింది. అయితే జీ23గా పేరొందిన అసంతృప్తి నేతలు అధిష్టానం అభ్యర్థిగా ముద్రపడ్డ ఖర్గేకు వ్యతిరేకంగా ఓటేయ్యకపోవడం పరోక్షంగా మద్దతు తెలిపినట్లయింది. ఆయనకిది సానుకూలాంశం.

–డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### దీపాలు వెలిగించండి

బాణాసంచా ఉపయోగించడంవలన డబ్బు ఖర్చు అవడమే కాకుండా ప్రమాదాలు జరుగుతాయి. పర్యావరణం కాలుష్యం అవుతుంది. వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం వలన ప్రజలు ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు వ్యాధులబారిన పడే అవకాశం ఉంది. కావున ప్రభుత్వం టపాసుల విక్రయాలు, వినియోగంపై నిషేధం విధించాలి. ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా బాణాసంచా కాల్చడం వల్ల కలిగే అనర్థాలను తెలియచేయాలి. ప్రతి ఒక్కరూ చక్కగా మట్టి ప్రమిదల్లో నూనెదీపాలు వెలిగించి పండగను జరుపుకోవాలి.

–తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

# ఇంటిపోరుతో కాంగ్రెస్‌కు బీటలు!

**క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని హెచ్చరించడమే కాదు అవసరమైన చర్యలు తీసుకోవాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పుతెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకిరానివ్వకూడదనే ధోరణికి ఇకనైనా కాంగ్రెస్ నేతలు స్వస్తి చెప్పాలి. ఇందులో ఏమాత్రం జాప్యం, నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు. మొన్నటి హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో లాగా మునుగోడులో అవమానకర పరాజయం పాలైతే రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసును కాపాడడం ఎవరితరం కాకపోవచ్చు.**

దామెర్ల సాయిబాబా

త్రవిరి ఇసుంబున తైలంబు తీయవచ్చునేమోకానీ...కాంగ్రెస్ వాదులు ఐక్యంగా, క్రమశిక్షణతో ఉండడం సాధ్యం కాదేమోననిపిస్తున్నది. త్రికరణశుద్ధిగా కాంగ్రెస్ వాదులు అందరూ ఒక్కతాటిపై ఐక్యంగా ఉంటారని, ఉండాలని కోరుకోవడం హాస్యాస్పదమే అవుతుంది కావచ్చు. కలిసికట్టుగా కన్పిస్తే చాలునని చాలా మంది కాంగ్రెస్ అభిమానుల కోరిక తీరే అవకాశాలు కనుచూపుమేరలో కన్పించడం లేదు. అన్నింటికంటే మించి అపార అనుభవం కలిగి, యువతరానికి ఆదర్శనీయంగా, అనుకరణీయంగా, అనుసరించాల్సిన రీతిలో వ్యవహరించాల్సిన కొందరు సీనియర్ నేతలు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న విమర్శలు, ప్రవర్తిస్తున్న తీరు, చేస్తున్న విన్యాసాలు కాంగ్రెస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు పదవుల కోసమో, కాంట్రాక్టర్ల కోసమో, వ్యాపారాల కోసమో, వాదులాడుకున్నారంటే కొంత అర్థం చేసుకోవచ్చు. కానీ ప్రస్తుతం అటు కేంద్రంలో కానీ, ఇటు రెండు తెలుగు రాష్ట్రాల్లో కానీ కాంగ్రెస్ అధికారంలో లేదు. దేశవ్యాప్తంగా కూడా యేడాదియేడాదికి ప్రజాభిమానానికి దూరమైపోతున్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల ప్రకారం ఇప్పట్లో అధికారపీఠం అధిష్టించే అవకాశం కన్పించడం లేదు. ఆ రాష్ట్ర శాసనసభలో కాంగ్రెస్‌పార్టీకి ఒక్కస్థానం కూడా లేదంటే పార్టీ పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కొమ్ములు తిరిగిన నాయకులు అనుకునేవారిని సైతం మూలన కూర్చోబెట్టారు. ఎనిమిదేళ్లు దాటిపోయినా ఏదోఒక సాకుతోనో, సమస్యతోనో ప్రజల్లోకి వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. ప్రత్యేకహోదా విషయంలో అటు బిజెపిని, ఇటు తెలుగుదేశాన్ని, వైఎస్సార్‌సిపిని ప్రజల ముందు దోషిగా నిలబెట్టేందుకు కాంగ్రెసు చేసిన ప్రయత్నాలు ఫలించడంలేదని చెప్పొచ్చు. ప్రజాభిమానం అనేది చెంచలమైంది. అపారవిశ్వాసం, నమ్మకం ఉంటేనే అది ఏర్పడుతుంది. ఒకసారి నాయకులు తమ కోసం పనిచేయడం లేదనే భావన, దగా చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడితే ఆ విశ్వాసాన్ని కాపాడుకోవడం అంత సులభం కాదు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ ప్రజల నమ్మకం కోల్పోయి అలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నదేమోననిపిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శైలజనాథ్ ఒంటరిపోరే చేస్తున్నారు. గతంలో విష్ణాలయాలుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలు నేడు శివాలయాలుగా మారిపోయాయి. అక్కడికి వెళ్లితే ఏం చుట్టుకుంటుందోననే భావనతో చివరకు ఇంతకాలం కాంగ్రెసుపార్టీ ద్వారా పదవులు అనుభవించి, కోట్లకు పడగెత్తినవారు సైతం అటువైపుముఖం చూపించడానికి కూడా ఇష్టపడడం లేదు. తప్పదనుకున్న వారు ముఖం చూపెట్టి హాజరువేయించుకొని వెళుతున్నారు. అందుకే సమావేశాలన్నా, సమీక్షలన్నా, ధర్నాలు వంటి కార్యక్రమాల నిర్వహణకు ఖర్చు ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఇక తెలంగాణలో మరో విచిత్రమైన పరిస్థితి కాంగ్రెస్ ఎదుర్కొంటున్నది. ముఖ్యంగా కొందరు సీనియర్ నేతలు వ్యవహరిస్తున్న తీరు, ప్రవర్తన పార్టీ ప్రతిష్టను మంటగలుపుతున్నది. పార్టీ సమావేశాలు రసాభాసగా మారుతున్నాయి. ఆరోపణలు, ప్రత్యారోపణలతోపాటు ఘర్షణలకు కూడా వెనుకాడడం లేదు. మొన్న అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలకు జరిగిన పోలింగ్ సమయంలో సీనియర్ నేతలు నేరుగా గాంధీభవన్ మెట్లపై కూర్చొని నిరసన తెలిపారు. అభిప్రాయభేదాలు, ఆవేదనలు ఉండవచ్చు. ఒకరిపై ఒకరికి ఉక్రోషాలు ఉండవచ్చు. అవి అంతర్గతంగానే వ్యక్తం చేయవచ్చు. అందులో ఎలాంటి వివాదం లేదు. కానీ ప్రస్తుతం జరుగుతున్న వాదోపవాదాలు, తోపులాటలు కొన్ని ప్రాంతాల్లో ముష్టియుద్ధాలు ఒకరినొకరు విమర్శించుకుంటూ బహిరంగ పత్రికా ప్రకటనల వరకుపోయి నానా రభస చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చాలా పెద్దది కనుక, సుదీర్ఘ చరిత్ర ఉంది కనుక పార్టీలో పూర్తి ప్రజాస్వామ్యం ఉందని, అందువల్లనే ఇలా జరగడం సహజమని కొందరు పెద్దలు సెలవిస్తున్నారు. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా, ప్రజలముందు ముష్టియుద్ధాలు చేస్తున్నా, ఇదంతా పత్రికాముఖంగా ప్రచారం అవుతున్నా ప్రజాస్వామ్యం అంటూ పెద్దలు సమర్థించుకోవడం ఎంతవరకు సమంజసమో పెద్దలు మనస్సు పెట్టి ఆలోచించాలి. వరుస అవమానకర పరాజయాలతో రోజురోజుకు ప్రజాభిమానానికి దూరం అవుతున్న కాంగ్రెస్‌పార్టీ ఇప్పుడు మునుగోడులో జరుగుతున్న ఉప ఎన్నిక విషయంలో కూడా నాయకులందరూ కలిసికట్టుగా పోరాటం చేస్తున్నట్టు కన్పించడం లేదు. కొందరునేతలు లోపాయికారీగా ప్రత్యర్థి పార్టీలతో చేతులు కలిపారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టుబట్టి టిక్కెట్టు ఇప్పించిన పెద్దల్లో కొందరు ముఖం చాటేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెస్‌ను పట్టిపీడిస్తున్న క్రమశిక్షణారాహిత్యం, ఐక్యతాలోపం, మరికొందరు నేతలు వ్యక్తిగత ప్రయోజనాల కోసం పార్టీనిపణంగా పెడుతున్నారనే వాదనను కూడా తోసిపుచ్చలేం. దీనికి హస్తిన పెద్దలు కూడా తమవంతు పాత్ర పోషిస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు కూడా స్పందించక పార్టీ ఉనికినే ప్రశ్నార్థకంగా మారుస్తున్నారు. మరో పదిరోజుల్లో జరగబోతున్న ఉప ఎన్నికల ప్రాంతంలో అంతోఇంతో బలం ఉన్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అసలు ప్రచారానికే వెళ్లనని బహిరంగంగానే ప్రకటించారు. పైగా ఆయన కాంగ్రెస్ పార్టీకి స్టార్ క్యాంపెయిన్ లాంటి ముఖ్యమైన హోదాలో ఉన్నారు. ఆయనను పిలిపించి ఎందుకు వెళ్లలేకపోతున్నారో తెలుసుకొని సమస్య ఏదైనా ఉంటే పరిష్కరించి ఎన్నికల యుద్ధంలోకి దించాల్సిన అధిష్టానవర్గం పట్టించు కోకపోవడం పట్ల కాంగ్రెస్‌వాదుల్లో ఆవేదన వ్యక్తం అవుతున్నది. ఇక టక్కుటమార గజకర్ణగోకర్ణ లాంటివిద్యల్లో ఆరితేరిన టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అలిగి అటకెక్కిన వారిని బతిమాలి, భంగపడి దారికి తెచ్చుకోవడంలోనే చిక్కిశల్యం అయిపోతున్నారు. ఇంటిపోరుతోనే పుణ్యకాలం గడిచి పోతున్నది. రేవంత్‌రెడ్డి కూడా తన ఉపన్యా సాలతో ప్రధానంగా యువతను ఆకట్టుకోగలుతున్నారే కాని పార్టీలోని నాయకులను కలుపుకొని ముందుకు నడిపించలేకపోతున్నారు. ఇంత జరుగుతున్నా అధిష్టానవర్గ పెద్దలు ఏమాత్రం స్పందించరు, ఎవరిది తప్పు అనిచెప్పరు. అలాగని ఎవరిని మందలించరు. రాష్ట్రంలో ఉన్నవారిని మనశ్శాంతిగా బతకనివ్వరు. అందరిని టెన్షన్‌లో పెట్టి ఎవరి ఊహలకు వారిని వదిలిపెట్టి చిద్విలాసంతో వినోదం చూడడం అధిష్టానవర్గానికి అలవాటుగా మారిపోయింది. దీనికితోడు ప్రజాబలం లేకపోయినా ఢిల్లీపెద్దల అండతో పెరుగుతున్న నాయకుల సంఖ్యకు కొదవ లేదు. అందుకే పార్టీనికానీ, రాష్ట్రాల్లోని నేతలనుకానీ ఎంత విమర్శించినా, వ్యక్తిగత ఆరోపణలకు దిగినా ఏమీకాదనే అభిప్రాయం పెరిగిపోతున్నది. ఇష్టం వచ్చినప్పుడు పార్టీలోకి రావచ్చు, కష్టం కలిగినప్పుడు బయటకు పోవచ్చుననే ధోరణి పెరిగిపోతున్నది. దీనికితోడు ఓట్లేసి గెలిపించిన ఈ నాయకులు గెలిచిన తర్వాత పార్టీకి గుడ్‌బై చెప్పి కప్ప దాట్లకు పాల్పడతారనే నమ్మకం ప్రజల్లో రానురాను బలపడిపోతున్నది. ఇతర పార్టీల్లో కూడా ఈ సంప్రదాయం ఉన్నా కాంగ్రెస్‌లో బాగా ఎక్కువగా ఉంది. ఒక్క విషయం కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే ఆనాడు స్వాతంత్ర్యసమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేపట్టిన సంస్కరణలు నేటికీ కాంగ్రెస్‌కు కొన్ని వర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆవర్గాలు కూడా నేటి కాంగ్రెస్‌నేతల ప్రవర్తనతో పునరాలోచనలో పడ్డాయి, పడుతున్నాయి. ఇప్పుడవి క్రమేపీ దూరమైపోతున్నాయి. కార్యకర్తలు ఆలోచనలోపడి పార్టీని వీడుతున్నారు. పునాదిలేని ఇండ్లు ఎంతోకాలం నిలవవు. కార్యకర్తలు లేని పార్టీకి మనుగడ ఉండదన్నది వాస్తవం. అపార అనుభవం ఉన్ననేతలకు ఈవిషయం తెలియందికాదు. కేవలం కొందరు నాయకుల ప్రవర్తనవల్ల ప్రజల దృష్టిలో పార్టీచులకన అయిపోతున్నది. ఈ పరిస్థితిని మార్చడానికి అధిష్టాన వర్గం చొరవచూపాలి. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించమని హెచ్చరించడమే కాదు అవసరమైన చర్యలు తీసుకోవాలి. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకొని తమ వైఖరిలో మార్పు తెచ్చుకోవాలి. ప్రధానంగా తాము ఎదగకపోతే మరొకరిని పైకి రానివ్వ కూడదనే ధోరణికి ఇకనైనా కాంగ్రెస్‌నేతలు స్వస్తిచెప్పాలి. ఇందులో ఏమాత్రం జాప్యం, నిర్లక్ష్యం చేసినా పొరుగునున్న తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌తోపాటు తెలంగాణలో కూడా కాంగ్రెస్ కనుమరుగుకాక తప్పదు. మొన్నటి హుజూరాబాద్ ఉపఎన్నికల్లో లాగా మునుగోడులో అవమానకర పరాజయం పాలైతే రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెసును కాపాడడం ఎవరితరం కాకపోవచ్చు.

## ఒక్క మాట

# శక్తిని పెంచే యుక్తి కావాలి

ఐ.ప్రసాదరావు

ప్రపంచ ప్రజల్లో ఎనర్జీ ఉపయోగించుటలో అవగాహన కల్పించాలి అనే ఉద్దేశ్యంతో 2012 నుంచి వరల్డ్ ఎనర్జీ ఫోరం ఆధ్వర్యంలో ప్రతీ సంవత్సరం అక్టోబరు 22వ తేదీన 'ప్రపంచ శక్తి దినోత్సవం' జరుపుతున్నారు. ఈ భూమి మీద సర్వ జీవరాశులకు వెలుగు, వెలుతురు, వేడిని ఇచ్చేది సూర్యుడు మాత్రమే. దీన్ని ఆధారంగానే సకల మానవులు, జీవులు తమ జీవితాలను గడిపే పరిస్థితి. అయితే ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి కనిపెట్టి, సరఫరా చేయుట ద్వారా మానవ జీవితంలో అతిపెద్ద పరిణామాలు చోటు చేసుకున్నాయి. అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ నేడురాత్రి, పగలు తేడా లేని స్థితిలో మానవుడు తన జీవితాన్ని గడుపుతున్నాడు. ముఖ్యంగా శిలాజ ఇంధనాలు బొగ్గు, పెట్రోల్, గ్యాస్, వంట చెరకు ద్వారా థర్మల్ విద్యుత్, నీటి ద్వారా హైడ్రో ఎలక్ట్రిసిటీ తయారు చేస్తూ అనేకరంగాల్లో విరివిగా వాడుతూ అనేక వస్తువులను తయారు చేసి సుఖసంతోషాలతో జీవితాన్ని గడుపుతున్నారు. అయితే జనాభా పెరుగుదల, అవసరతలు ఎక్కువై సాంప్రదాయ పద్ధతిలో ఉత్పత్తి చేసే విద్యుత్ సరిపడని స్థితిలో ఉండగా, మానవుడు తన మేథస్సుతో సోలార్ ఎనర్జీ, పవన విద్యుత్ కనుగొని తన జీవితాన్ని సుఖమయం చేసుకోవాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్నాడు. అయితే నేటికీ ప్రపంచ వ్యాప్తంగా 13శాతం జనాభాకు విద్యుత్ సరఫరా అందుబాటులో లేదు. ముఖ్యంగా సబ్ సహారా ప్రాంతంలో ఎక్కువగా విద్యుత్ సౌకర్యం లేదు. మనదేశంలో కూడా నేటికీ వందశాతం అన్ని గ్రామాల్లో విద్యుత్ అందుబాటులో లేదు. సాక్షాత్తు మన ప్రస్తుత భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గ్రామానికి కూడా ఇటీవలే విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు వార్తాపత్రికల ద్వారా చూశాం. దేశంలో ప్రతీ గృహానికి విద్యుత్‌సరఫరా చేయాలని, సౌభాగ్య యోజన పథకం ప్రవేశపెట్టారు. పరిశ్రమలు నడవడానికి, ఆఫీసులు, సంస్థలు పనిచేయడానికి చివరకు సెల్‌ఫోన్ ఛార్జింగ్, టివి చూడటానికి కూడా శక్తి అవసరం అనే అంశం మరువరాదు. ఇటువంటి పరిస్థితుల్లో 'శక్తిని వృధా చేయకుండా' అందరూ శ్రద్ధ వహించాలి. శక్తిని ఉత్పత్తి చేయడం ఎంత కష్టమో, దానిని సద్వినియోగం చేసుకోవడం కూడా అంతే ముఖ్యం అని అందరూ గుర్తెరగాలి. లేకపోతే భవిష్యత్తులో చీకటిలో బతుకులు బిక్కు బిక్కుమంటూ గడిపే పరిస్థితి దాపురిస్తుంది. ఇప్పటికే వేసవి కాలంలో 'పవర్‌కట్' చూస్తేనే ఉన్నాం. వినియోగానికి సరిపడా ఉత్పత్తి లేక, పవర్ హాలిడే, క్రాప్ హాలిడే ప్రకటిస్తూ పరిశ్రమలు, వ్యవసాయం మూతపడే పరిస్థితి ఏర్పడింది. కావున శక్తి (విద్యుత్) వృధాను అరికట్టాలి. అవసరం మేరకు ఫ్యాన్లు, లైట్లు వాడాలి. యల్ఈడి బల్బులు వాడాలి. ఇప్పటికే ఎలక్ట్రిక్ కార్లు, బైక్‌లు వాడకం ముమ్మరం అవుతుంది. భవిష్యత్తులో ఛార్జింగ్ నిమిత్తం ఎక్కువ విద్యుత్ అవసరం కనబడుతుంది. చాలా జాగ్రత్తగా విద్యుత్ వినియోగం చేయాలి. ఇండ్లలోనూ, ఆఫీస్, సంస్థల్లో విద్యుత్ వృధాను అరికట్టాలి. వైరింగ్ నాణ్యత ఉండేవిధంగా చూసుకోవాలి. ప్రత్యామ్నాయ వనరులు వినియోగం ద్వారా శక్తిని ఉత్పత్తి చేయడం అత్యావశ్యకం. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాల్లో ఒడిదుడుకులు చూస్తూనే ఉన్నాం. ముఖ్యంగా ముడిచమురు ధరలు, గ్యాస్ సరఫరా, ఆయిల్, గోధుమలు, ఆహార ధాన్యాల లభ్యత వంటి విషయాలు తీవ్రంగానే ప్రభావితం అవుతున్నాయి. శిలాజ ఇంధనాలు బొగ్గు ద్వారా థర్మల్ విద్యుత్ చేసే పరిస్థితి తిరిగికనపడుతుంది. దీంతో కార్బన్ డైఆక్సైడ్, కార్బన్‌ఉద్గారాలు పెరిగి పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది. అడవులు నరికివేతతో విపరీతమైన వాతావరణం మార్పులు చోటు చేసుకుంటాయి. ఇప్పటికే క్లయిమేట్ ఛేంజ్‌లు విపరీతంగా ఉంటున్నాయి. ప్రజలు తల్లడిల్లుతున్న పరిస్థితి నెలకొంది. కావున రెవెబుల్ ఎనర్జీ (పునరుత్పాదక ఇంధన వనరులు)పై దృష్టి కేంద్రీకరించాలి. క్లీన్‌ఎనర్జీ అందించుటకు ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ప్రపంచ దేశాలు అన్ని శాస్త్రసాంకేతిక పరిజ్ఞానంతో నూతన ఆవిష్కరణలుచేయాలి. ప్రజలందరికీ 'క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ' అందుబాటులోకి తేవాలి. సరైన గ్రిడ్లు, కార్పొరేషన్లు, సంస్థలు ఏర్పాటు చేయాలి. ఇప్పటికే కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు స్మార్ట్‌మీటర్లు బిగించి, ప్రజల నడ్డి విరిచే కార్యక్రమం చేపట్టారు. తక్కువ శక్తిని వాడే గృహోపకరణాలు కొనాలి. గీజర్ వినియోగం తగ్గించాలి. ప్రభుత్వాలు ఎనర్జీ శాఖకు కావలసిన నిధులు మంజూరు చేయాలి. భారీ ప్రాజెక్టులు నిర్మించాలి.

# పామ్ ఆయిల్ రైతుల గోడు పట్టించుకోరా?

కె.శ్రీనివాస్

ఆయిల్‌పామ్ గెలల ధర ప్రతినెలా తగ్గించి వేస్తున్నారు. ఈ సంవత్సరం మే నెలలో టన్ను గెలలు ధర రూ. 23,365లుగా ఉంటే సెప్టెంబర్‌లో రూ.13,058కి పడిపోయింది. రూ.10207లు తగ్గించి వేశారు. మే నెలలో ఆయిల్ పామ్ గెలల ధర పెరిగిపోవడంతో ఆనందంగా ఉన్న రైతులకు నేడు కంట కన్నీరు వస్తోంది. గెలలు సేకరణ ధర పెరగడంతో కౌలు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. గతంలో ఎకరాకు రూ. 50వేలు నుండి రూ.60వేలు కౌలు రేట్లు ఉంటే ప్రస్తుతం రూ. లక్ష నుండి రూ.లక్షా20వేలకు పెరిగాయి. గెలలు సేకరణ ధర మరింత తగ్గుతున్నట్లు అధికారులు, ఫ్యాక్టరీ యాజమాన్యాలు చెబుతున్నాయి. అమ్మబోతే అడవి, కొనబోతే కొరవి అన్న చందంగానే ఆయిల్ పామ్ రైతుల పరిస్థితిఉంది. వంట నూనె ధరలు పెరిగిపోతున్నాయి. రైతుల నుండి ఆయిల్‌పామ్ గెలల సేకరణ తగ్గించి వేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో ఉన్న లక్షా50వేల మంది ఆయిల్ పామ్ రైతులు తీవ్రఆందోళనతో ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ రైతుల గోడు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారునాలుగు లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయి. 2021–22 ఆర్థిక సంవత్సరంలో దిగుబడి 17.22 లక్షల టన్నులు కాగా 2022–23 ఆర్థిక సంవత్సరంలో 21 లక్షల టన్నుల దిగుబడి అంచనా వేశారు. రాష్ట్రంలో గంటకు 450 టన్నులు ఆయిల్ తీసే సామర్థ్యం కలిగిన కంపెనీలు 13 ఉన్నాయి. పెరుగుతున్న విస్తీర్ణాలకు అనుగుణంగా ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కంపెనీల సామర్థ్యం పెరగడం లేదు. కొత్తగా ఫ్యాక్టరీల నిర్మాణం జరగడం లేదు. ఏలూరుజిల్లా పెదవేగిలో ఉన్న ఏకైక ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ కర్మాగారాన్ని ఆధునీకరించడం లేదు. ఆయిల్ పామ్ విస్తీర్ణం రోజురోజుకీ పెరుగుతోంది. మిషన్ ఆయిల్ పామ్ పథకానికి కేంద్రప్రభుత్వం రూ. 11,040 కోట్లు కేటాయించినట్లు ప్రకటించింది. అయినా ఆయిల్ పామ్‌రైతులకు ప్రభుత్వాల నుండి ప్రోత్సాహం లేదు. గతంలో ఆయిల్ పామ్ గెలలకు సరైన ధర లేకపోవడం వలన పెంచిన చేతులతోనే రైతులు తోటలు తొలగించేవారు. ప్రస్తుతం ఇతర పంటలలో తగిన ఆదాయం లేక నష్టాలు వస్తున్న క్రమంలో స్థిరమైన ఆదాయం ఉంటుందని మరలా ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. రైతుల అవసరాల మేరకు మొక్కలను అందించేందుకు తగిన ప్రణాళికలు, చర్యలు లేవు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ నిర్ణయించిన ఆయిల్ రికవరీ శాతానికితెలంగాణ ఆయిల్ ఫెడ్ నిర్ణయించిన ఆయిల్ రికవరీ శాతానికి రెండు శాతం వ్యత్యాసం ఉండడంతో ఐదు సంవత్సరాల పాటు మన రాష్ట్ర రైతులు నష్టపోయారు. ఆ



నేపథ్యంలో ఆయిల్ పామ్ రైతుల ఆందోళనల మేరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణలో సమానంగా ధర ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో 19.22 ఆయిల్ రికవరీని నిర్ణయిస్తూ జీవో జారీ చేసింది. అయినా ప్రతినెల తెలంగాణకు, ఆంధ్రప్రదేశ్‌కు ధరల వ్యత్యాసం ఉంటున్నది. తెలంగాణలో ఆయిల్‌ఫెడ్ ప్రతినెలా మొదటి వారంలోనే ఆనెల ధర ప్రకటిస్తూ అమలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ మాత్రం నెల ఆఖరున ధర ప్రకటిస్తున్నారు. ధర ముందుగా నిర్ణయించకపోవడం వలన ఏ ధర ఉంటుందో రైతులకు అర్థంకావడం లేదు. తెలంగాణ మాదిరిగా నెల మొదటిలోనే ధర నిర్ణయించాలని రైతులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ పెదవేగి కర్మాగారాన్ని ఆధునీకరిస్తామని రైతులకు మేలు చేస్తామని ఇచ్చిన హామీలు అమలుకాలేదు. గెలల సేకరణలో ప్రైవేట్ ఆయిల్ పామ్‌కంపెనీల మోసాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. ఫ్యాక్టరీల పరిధిలో ఉన్న రైతుల నుండి గెలలు సేకరించకుండా ఇతర ప్రాంతాలు, జిల్లాల నుండి తమ జోన్ పరిధి దాటి గెలలు సేకరిస్తున్నారు. తమ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న కాటాలను మూసివేస్తున్నారు. రైతుల తోటల్లో పక్వానికి వచ్చిన గెలలు నరికివేత ఆగిపోవడంతో ఫ్రూట్ రాలిపోయి రైతులు నష్టపోతున్నారు. రాలిపోయిన ఫ్రూట్ సేకరణకు అదనంగా కూలీ ఖర్చులు కూడా పెరిగిపోతున్నాయి. పక్వానికి వచ్చిన ఫ్రూట్ మాత్రమే సేకరణ పేరుతో కాటాలు వద్ద గెలల ఏరివేత పేరుతో రైతులను ఫ్యాక్టరీ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. గతంలో లేని కొత్త నిబంధనలు తీసుకువచ్చి రైతులకు నష్టాలను కలిగిస్తున్నాయి. ప్రైవేట్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీల ఇష్టారాజ్యంగా తయారైంది. రైతులు మాత్రం ఫ్యాక్టరీ జోన్‌పరిధి దాటి గెలలు అమ్ముకోవడానికి ఫ్యాక్టరీ యాజమాన్యాలు అభ్యంతరం చెబుతున్నాయి. గతంలో కొన్ని ఫ్యాక్టరీ యాజమాన్యాలు రైతులపై పోలీసుకేసులు కూడా బనాయించాయి. తమ సమస్యలను పట్టించుకోకపోవడంతో ఇటీవల ఏలూరు జిల్లా పరిధిలోని చింతలపూడి మండలం చింతంపల్లి గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వద్ద, జంగారెడ్డిగూడెంలోని నవభారత్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీవద్ద రైతులు ఆందోళనకు దిగారు. అయినా ఫ్యాక్టరీ యాజమాన్యాలు రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదు. ఇందుకు ప్రైవేట్ కంపెనీల మోసాలపై ప్రభుత్వాల జోక్యం లేకపోవడమే కారణంగా ఉంది. ఎప్పుడైనా రైతులు రోడ్డెక్కి, ఆందోళనలు చేస్తే అప్పుడు మాత్రమే ఫ్యాక్టరీ యాజమాన్యాలు, రైతులతో జాయింట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆ తర్వాత సమస్యల పరిష్కారం కోసం తగు చర్యలు ఉండడం లేదు. మరోవైపు ప్రభుత్వాలు వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని లక్ష్యాలు నిర్దేశిస్తుంటాయి. ఆ లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ ఉండడం లేదు. తెలంగాణలో వలె ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహాలు అందించాలి. పెరుగుతున్న ఆయిల్ పామ్ విస్తీర్ణానికి అనుగుణంగా కొత్తగా కర్మాగారాల నిర్మాణం చేయాలి.

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఒమిక్రాన్ సబ్ వేరియంట్ మరో వేవ్‌కు దారితీయొచ్చు!




**పుణె, అక్టోబరు 21:** కరోనా వైరస్ పూర్తిగా అదుపులోకి వస్తోన్న సమయంలో ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్‌బిబి కలవరం పుట్టిస్తోంది. ఇది మరోవేవ్‌కు దారితీయొచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్ సౌమ్య స్వామినాథన్ ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి చెందుతున్న దేశాల టీకా తయారీ దారుల నెట్ వర్క్ వార్షిక సాధారణ సమావేశంలో భాగంగా ఆమె మాట్లాడారు. ‘ప్రస్తుతం 300కుపైగా ఒమిక్రాన్ సబ్‌వేరియంట్లు ఉన్నాయి. వాటిలో ఇప్పుడు ఎక్స్‌బిబి ఆందోళనకు గురిచేస్తోంది. దీనికి రోగనిరోధక శక్తిని ఏమార్చే గుణం ఉంది. ఈ సబ్‌వేరియంట్ వల్ల కొన్ని దేశాల్లో మూడో వేవ్‌కు ఆస్కారం ఉండొచ్చు. బిఎ 5, బిఎ 1 ఉత్పరివర్తనాలను కూడా పరిశీలిస్తున్నాం. వైరస్ పరిణామం చెందుతున్న కొద్దీ, మరింత ఎక్కువ వ్యాప్తికి అవకాశం ఉంటుంది. అయితే ఇప్పటి వరకు ఈ సబ్ వేరియంట్ల వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందన్న సమాచారం మాత్రం లేదు’ అని అన్నారు. ఆరోగ్యసంస్థ డేటా ప్రకారం, ఇప్పటికీ ప్రతివారం 8వేల నుంచి 9వేల వరకు మరణాలు సంభవిస్తున్నాయి. ఈ గణాంకాలను బట్టి కరోనా పూర్తిగా కట్టడిలో ఉందని చెప్పలేమన్నారు. అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందేనని సూచించారు. ముఖ్యంగా మూడు డోసుల్లో వ్యాక్సిన్ తీసుకోవాల్సి ఉందన్నారు. ‘పూర్తి వ్యాక్సినేషన్ కింద మూడు డోసులు తీసుకోవాలి. రెండు డోసులు వేయించుకున్న 4-6 నెలల్లో బూస్టర్ వేయించుకోవాలి. భారత్‌తో పాటు చాలా దేశాల్లో బూస్టర్ వేయించుకోవడం చాలా తక్కువగా ఉంది’అని అన్నారు. తీవ్ర వ్యాధి లక్షణాల నుంచి రక్షణ పొందేందుకు ఇప్పటికీ టీకాలు ఉపకరిస్తున్నాయని, కరోనా కేవలం ఫ్లూ అనే భావన సరికాదని హెచ్చరించారు. ఇదే సమావేశంలో భాగంగా సీరమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా సిఇఒ అదర్ పూనావాలా మీడియాతో మాట్లాడారు. కరోనాతో ప్రజలు విసిగిపోయారని, దాని వల్ల ఏర్పడిన ఉదాసీనత వల్ల బూస్టర్ డోసులకు డిమాండ్ లేదని అన్నారు. 2021 డిసెంబర్ నుంచి మేం కొవిషీల్డ్ ఉత్పత్తిని నిలిపివేశాం. అప్పటికే మా వద్ద కొన్ని వందల మిలియన్ల డోసుల స్టాక్ ఉందన్నారు.

# టపాసుల బదులు స్వీట్లు కొనుక్కోండి

## స్వచ్ఛమైన గాలి పీల్చుకుందాం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశవ్యాప్తంగా దీపావళి సందర్భంగా వెలువడుతున్న గాలి కాలుష్యంపై ప్రతీ యేటా కోర్టులు, ప్రభుత్వాలు పలు సూచనలు చేస్తూనే ఉన్నాయి. కాలుష్యాన్ని తగ్గించే దిశగా నిర్ణయాలు తీసుకుంటూనే ఉన్నాయి. అయినా జనంలో మార్పు రావడంలేదు. ఈ నేపథ్యంలో తాజాగా ఢిల్లీ ప్రభుత్వం తీసుకున్న బాణాసంచా నిషేధం చర్చనీయాంశమైంది. దీనిపై కొందరు సుప్రీంకోర్టు వరకూ వెళ్లినా నిషేధం ఎత్తివేతకు అంగీకరించలేదు. ఢిల్లీలో బాణసంచా నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని కోరుతూ బిజెపి ఎంపి మనోజ్ తివారీ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రజలు స్వచ్ఛమైన గాలిని పీల్చుకోనివ్వాలని, మీ డబ్బును స్వీట్లకు ఖర్చు చేయండి అంటూ పిటిషనర్‌కు సుప్రీంకోర్టు చురకలు అంటించింది. అంతకుముందు ఢిల్లీ కాలుష్య నియంత్రణ కమిటీ అన్ని రకాల టపాసుల అమ్మకాలు, వినియోగంపై పూర్తి నిషేధాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను స్వీకరించడానికి ఢిల్లీ హైకోర్టు కూడా నిరాకరించింది. పండుగ సీజన్‌లో కేవలం గ్రీన్ క్రాకర్స్‌ను మాత్రమే కొనడం, అమ్మడం, నిల్వ చేయడం వంటివి చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ ఇద్దరు వ్యాపారులు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు జస్టిస్ యశ్వంత్ వర్మ తోసిపుచ్చారు. దీనిపై హైకోర్టు కూడా పిటిషన్లను విచారణకు స్వీకరించవద్దని సుప్రీంకోర్టు సూచించింది.

ప్రతీ యేటా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతూనే ఉంది. దీపావళి సీజన్‌లో మరింతగా ఇది పెరుగుతోంది. ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, నిషేధాజ్ఞలు విధిస్తున్నా ఫలితం కనిపించడం లేదు. దీంతో ప్రభుత్వం ఈ సారి బాణాసంచా కొనుగోళ్లు, అమ్మకాలతో పాటు వాడకంపైనా పూర్తిగా నిషేధం విధించింది.

# చైనా బౌద్ధ సన్యాసిని అరెస్ట్ గూఢచారిగా అనుమానం?



**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** ఢిల్లీలో ఓ చైనా మహిళను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. చైనా తరఫున ఆమె భారత్‌లో గూఢచర్యం చేస్తున్నట్లుగా అనుమానిస్తున్నారు. ఆమెను ఢిల్లీ యూనివర్సిటీ క్యాంపస్ సమీపంలోని మజ్నూకా టిల్లా వద్ద టిబెట్ శరణార్థులు నివసించే ప్రాంతంలో గుర్తించారు. మారువేషంలో ఆమె దాదాపు మూడేళ్ల నుంచి అక్కడ ఉంటున్నట్లు తెలుస్తోంది. డోల్‌మా లామా పేరుతో ఆమె చలామణీ అవుతున్నారు. అయితే, ఆమె అసలు పేరు కాయ్‌రో అని తేలింది. ఆమె వద్ద నేపాల్ రాజధాని కాఠ్మండ్ చిరునామా లభించింది. ఆమె పురుష బౌద్ధ సన్యాసిలా ఎరుపురంగు వస్త్రంతో, గుండుతో ఉన్నారు. ప్రాథమిక దర్యాప్తులో ఆమెకు సంబంధించిన పలు వివరాలను రాబట్టామని పోలీసులు తెలిపారు. ఫారెనర్స్ రీజినల్ రిజిస్ట్రార్ ఆఫీస్(ఎఫ్ఆర్ఆర్ఒ) ప్రకారం ఆమె కాయ్‌రో పేరుతో చైనా పాస్‌పోర్టు ద్వారా 2019లో భారత్‌లోకి ప్రవేశించినట్లు తేలింది. తనకు చైనాలోని కమ్యూనిస్ట్ నేతల నుంచి ప్రాణహాని ఉన్నదని పోలీసులకు ఆమె తెలిపారు. ఆమెకు ఇంగ్లీష్, నేపాలీ, మాండరీన్ భాషలు తెలుసు. ఢిల్లీలోని స్పెషల్ సెల్ పోలీసులు ఆమెను అరెస్ట్ చేశారు. ఆమె భారత్ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారా..? అనే కోణంలో దర్యాప్తు సాగిస్తున్నారు.

# అరుణాచల్ ప్రదేశ్‌లో కూలిన ఆర్మీ హెలికాప్టర్

**ఇటానగర్, అక్టోబరు 21:** అరుణాచల్ ప్రదేశ్‌లోని మిగ్గింగ్ గ్రామంలో ఇండియన్ ఆర్మీకి చెందిన ఓ హెలికాప్టర్ శుక్రవారం కూలిపోయింది. అధునాతన టెక్నాలజీతో తయారైన ఈ హెలికాప్టర్ ఆర్మీ సిబ్బందిని తీసుకువెళ్తుండగా శుక్రవారం ఉదయం 10 గంటల 43 నిమిషాలకు ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. వెస్ట్ సియాంగ్ జిల్లా ప్రధాన కార్యాలయం నుంచి 25 కిలోమీటర్ల దూరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రమాద స్థలానికి రోడ్డుతో అనుసంధానం లేదని భారత సైన్యం వెల్లడించింది. ప్రస్తుతం ఘటన ప్రదేశానికి సహాయక బృందాలు చేరుకున్నాయని, సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని పంపినట్లు డిఫెన్స్ పిఆర్‌వో గౌహతి తెలిపారు.

# ఢిల్లీ సామూహిక అత్యాచార ఘటనలో ట్విస్ట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** రెండు రోజుల క్రితం ఢిల్లీలో జరిగిన సామూహిక అత్యాచార ఘటన గురించి అంతా ఆవేదన వ్యక్తం చేశారు. అమానుషం, దారుణం అని ఎంతో బాధపడ్డారు. కానీ ఆ కేసు విషయంలో ఉత్తరప్రదేశ్ పోలీసులు కీలక విషయాలు వెల్లడించారు. అసలు ఆ ఘటన నిజం కాదని గుర్తించారు. ఆస్తి వివాదంలో కొందరిని ఇరికించే ఉద్దేశంతో ఆమె అల్లిన కట్టుకథ అని తెలిపారు. ఆ ఘటన గురించి ప్రచారం చేసేందుకు కొందరిని నియమించుకుందని ప్రాథమికంగా తెలిసినట్లు చెప్పారు. దానికి సంబంధించి ముగ్గురిని అరెస్టు చేశారు. ఢిల్లీకి చెందిన 36 యేళ్ల మహిళ ఈ నెల 16న ఉత్తరప్రదేశ్‌లోని ఘాజియాబాద్‌లో సోదరుడి పుట్టిన రోజు వేడుకలకు హాజరయ్యారని, ఆస్తి విషయమై మహిళపై కక్ష పెంచుకున్న ఐదుగురు వ్యక్తులు ఆమెను కిడ్నాప్ చేసి, సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని మొదట వార్తలు వచ్చిన సంగతి విదితమే. రెండు రోజుల పాటు ఆమెను దారుణంగా హింసించి, అనంతరం గోనే సంచిలో చుట్టి ఘాజియాబాద్ సమీపంలో రహదారిపై పడేశారని వాటి సారాంశం. దానిపై పోలీసులకు సమాచారం అందగా, వారు బాధితురాలిని సమీప ఆసుపత్రిలో చేర్పించారు. ఆమె ఫిర్యాదులో పేర్కొన్న నలుగురిని అరెస్టు చేశారు. తర్వాత వైద్యులు పరీక్షించి ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని, అంతర్గతంగా ఎలాంటి గాయాలు కనిపించలేదని చెప్పారు. కానీ ఢిల్లీ మహిళా కమిషన్ చీఫ్ స్వాతి మాలివాల్ చేసిన ట్వీట్ మాత్రం ఇది నిర్భయ ఘటనను గుర్తుచేస్తోందని, ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ఆ రోజు ట్వీట్ చేశారు. దాంతో ఈ ఘటన అందరి దృష్టికి వెళ్లింది. కానీ విచారణ అనంతరం పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, విరుద్ధంగా ఉన్నాయి. ఆమె కనిపించకుండా పోయిన రెండు రోజులు తమ స్నేహితుల వద్ద ఉందని చెప్పారు. ‘ఆ రెండు రోజులు ఆమె తన ఇద్దరు స్నేహితుల వద్ద ఉంది. ఇక ఆమెను గుర్తించిన ఆశ్రమ్ రోడ్డు వద్ద ఆమె స్నేహితుల్లో ఒకరి ఫోన్ స్విచ్ఛాప్ చేసినట్లు సిగ్నళ్లను బట్టి తేలింది. వారు తిరిగిన కారును స్వాధీనం చేసుకున్నాం. ఆమె ఫిర్యాదు అంతా అత్యాచార కేసులో వారిని ఇరికించే కుట్రగానే కనిపించింది. అలాగే ఈ కేసుకు ప్రచారం కల్పించే విధంగా డబ్బు చెల్లించిన సాక్ష్యాలను గుర్తించాం’ అని యుపి పోలీసు ఉన్నతాధికారి ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

# ప్రపంచ దేశాల్లో 63.21కోట్లకు పెరిగిన కరోనా కేసులు 65.80 లక్షలకు చేరుకున్న మృతులు


**జెనీవా, అక్టోబరు 21:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు మళ్లీ పెరుగుతూ పోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా శుక్రవారం నాటికి 63.21 కోట్లమందికి కరోనా సోకి వారిలో 65.80 లక్షలమంది చనిపోయారు. మరో 38,557 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.28 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.35 లక్షలమంది చనిపోయారు. మరో 9924 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 59.24 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.48 లక్షల మంది చనిపోయారు. మరో 7909 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.35 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.24 కోట్లకుపైగా వైరస్‌కేసులుంటే వారిలో 14.85 లక్షలమంది చనిపోయారు. మరో 9488 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 18.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.41 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.34 కోట్లమందికి కరోనా సోకి వారిలో 13.31 లక్షలమంది చనిపోయారు. మరో 10,143 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.29 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికి కరోనాసోకి వారిలో 2,57,754 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా 4,06,219 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే 1.25 కోట్లకుపైగా వైరస్‌బాధితులుంటే వారిఓల ఇప్పటివరకూ 21,390 మంది చనిపోయారు. రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,97,275 మంది ఇప్పటికీ ఆందోళనకరపరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరారు.

# ప్రజాప్రయోజన వ్యాజ్యంపై మండిపడ్డ సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** తాజ్‌మహల్ చరిత్రపై దర్యాప్తు జరపాలని కోరుతూ దాఖలైన ఓ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యంపై (పిల్) భారత అత్యున్నత న్యాయస్థానం మండిపడింది. ఆ ప్రాచీన కట్టడం ప్రాంగణంలోని 22 గదులను తెరవాలని చేసిన విజ్ఞప్తిలో ప్రజాప్రయోజనం లేదని, అది ప్రచారం కోసం వేసిన వ్యాజ్యమేనని అభిప్రాయపడింది. దీనిని తోసిపుచ్చుతూ గతంలో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల్లో జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తాజ్‌మహల్ చరిత్రతో పాటు ఆ ప్రాంగణంలోని 22 గదులు తెరవడంపై విచారణ జరపాలని దాఖలైన వ్యాజ్యాన్ని జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేశ్ ధర్మాసనం పరిశీలించింది. ‘ఈ పిటిషన్‌ను కొట్టివేయడంలో హైకోర్టు తప్పేమీలేదు.


ఇది కేవలం ప్రచారం కోసం వేసిన వ్యాజ్యం మాత్రమే. దీనిని తోసిపుచ్చుతున్నాం అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

తాజ్‌మహల్ అంశానికి సంబంధించి అయోధ్యకు చెందిన బిజెపి నేత, మీడియా ఇంఛార్జ్ రజనీశ్ సింగ్ అలహాబాద్ హైకోర్టులో గతంలో ఓ పిల్ దాఖలు చేశారు. పరిశీలించిన హైకోర్టు ధర్మాసనం న్యాయపరమైన, రాజ్యాంగ హక్కులకు ఏవిధంగా భంగం కలిగిందో చెప్పడంలో పిటిషనర్ విఫలమయ్యారని పేర్కొంది. పిటిషనర్ తరఫున న్యాయవాదిని మందలించిన హైకోర్టు, ఆ వ్యాజ్యాన్ని మే 12న కొట్టివేసింది.



# ట్రస్ రాజీనామాతో సందిగ్ధంలో భారత వాణిజ్య ఒప్పందం!

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** యునైటెడ్ కింగ్‌డమ్ ప్రధాని లిజ్ ట్రస్ కేవలం 45 రోజుల్లోనే అనుహ్యారీతిలో రాజీనామా చేసిన విషయం విదితమే. దీంతో భారత్‌కి యుకేతో ఉన్న వాణిజ్య ఒప్పందాల విషయమై సందిగ్ధం నెలకొంది. ఈ మేరకు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ ఎగుమతుల సదస్సులో వాణిజ్య పరిశ్రమల మంత్రి పియూష్ గోయల్ మాట్లాడుతూ, ప్రతిపాదిత స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందంపై బ్రిటన్‌తో భారత్ చర్చలు బాగానే సాగిస్తోంది. అయితే ఇటీవల బ్రిటన్‌లో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా న్యూఢిల్లీ కాస్త వేచి ఉండక తప్పదని అన్నారు. ఆ తర్వాత మాత్రమే యుకేకి సంబంధించిన వ్యూహాన్ని రూపొందిచగలమని చెప్పారు. అదీగాక వచ్చే వారంలోనే బ్రిటన్లఓ ఎన్నికలు పూర్తివుతాయన్నారు. ఆ తర్వాత లిజ్ వారసురాలిగా కొత్త ప్రధానిని పాలక కన్జర్వేటివ్ పార్టీ ఎన్నుకోవడం కూడా జరుగుతోందని తెలిపారు. అంతేకాకంఉడా యుకే నాయకులు కూడా భారత్‌తో వాణిజ్య వ్యాపారాలు అత్యంత ముఖ్యమని గుర్తించినట్లు చెప్పారు. యుకెలో ఎవరూ నాయకులుగా వచ్చినా భారత్‌తో వాణిజ్యం సాగించేందుకు ముందుకు రావాలిన ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇరుదేశాలకు ఈ ట్రేడ్ డీల్ విసయం చేకూరడంతోపాటు సంతృప్తి చెందాలి అప్పుడే ఈ ఒప్పందం ఖరారవుతుందని లేదంటే ఎలాంటఉ ఒప్పందం ఉండదని తేల్చి చెప్పారు. అలాగే బ్రిటన్, కెనడా, యూరప్‌ల వంటి దేశాలతో కనీసం ఒకటి లేదా రెండు స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు జరుగుతాయని విశ్వసిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా 2017 నాటికి వస్తువుల సేవల కోంస సుమారు రూ.2 లక్షల కోట్లు లక్ష్యం ఉందని, దీన్ని 2030 కన్నా సాధించగలమని చెప్పారు. ఈ మేరకు పరస్పర వస్తువుల ప్రమాణాల గుర్తింపు ఒప్పందం విషయం గురించి ప్రస్తావిస్తూ, భారత్‌కి ఏ కారణం చేతన ఎక్కువ ఎంఆర్ఎలు ఇవ్వడానికి సంకోచిస్తున్నారని ప్రశ్నించారు. బహుశా అధిక నాణ్యత వస్తువుల సేవలను అందించగల భారత్ సామర్థ్యంపై విశ్వాసం రావడానికి మరికొంత సమయం కావాలేమో అని వ్యంగ్యంగా అన్నారు. అలాగే భారత్‌కి సరఫరా చేసే నాణ్యత నియంత్రణ ఆర్డర్‌లను కూడా పెంచాలని నొక్కి చెప్పారు. మీరు ఎంఆర్ఎంలను ఇచ్చినట్లుగానే భారత్ కూడా మీకు ఇస్తుందని తేల్చి చెప్పారు. క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్‌పై కూడా భారత పరిశ్రమలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయని, ఈ విషయంలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడం లేదని అన్నారు.



# టివి నటి వైశాలి కేసులో.. రాహుల్ నవలానీ అరెస్ట్

**ఇండోర్, అక్టోబరు 21:** టివి నటి వైశాలీ ఠక్కర్(30) ఆత్మహత్య కేసులో ప్రధాన నిందితుడు రాహుల్ నవలానీని ఇండోర్ సమీపంలో పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై మధ్యప్రదేశ్ హోంమంత్రి నరోత్తమ్‌మిశ్ర మీడియాతో మాట్లాడారు. నిందితుడి నుంచి ఫోన్, ఇతర వస్తువుల్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆత్యహత్య కారణాలను తెలుపుతూ వైశాలి రాసిన ఐదు పేజీల నోట్‌ను ఆమె నివాసం నుంచి పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. నవలానీ, దిశ దంపతులు రెండున్నరేళ్లుగా తనను వేధించారని వైశాలి అందులో పేర్కొన్నారు. ప్రస్తుతం దిశ పరారీలో ఉంది. వైశాలీ పెళ్లి ప్రయత్నాల్లో ఉండగా, రాహుల్ అడ్డంకులు సృష్టిస్తున్నాడని ఆమె కుటుంబసభ్యులు వెల్లడించారు. నవలానీని వైశాలీకి మాజీ బోయ్‌ఫ్రెండ్‌గా భావిస్తున్నారు. అంతేగాక నవలానీ దంపతులు వైశాలీ పక్క ఇంట్లోనే నివాసముంటున్నారు. మరోవైపు నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ఇండోర్‌లోని కోర్టు తిరస్కరించింది. ఈ నెల 15న ఇండోర్‌లోని తన ఇంట్లో వైశాలి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

# లిజ్‌ట్రస్‌పై రష్యా విమర్శలు



**మాస్కో, అక్టోబరు 21:** బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన లిజ్‌ట్రస్ కేవలం ఏడు వారాల్లోపే తన పదవికి రాజీనామా చేశారు. ఈ ఊహించని పరిణామంపై రష్యా కూడా స్పందించింది. లిజ్‌ట్రస్ రాజీనామాను స్వాగతించిన రష్యా ఇంతటి అపకీర్తి కలిగిన వ్యక్తిని ప్రధానిగా బ్రిటన్ ఎన్నడూ చూడలేదని పేర్కొంది. విపత్కర పరిస్థితులను అంచనావేయడంలో విఫలమైన నేతగా ఆమె గుర్తుండి పోతారు. బ్రిటన్‌కు ఇంతటి అపకీర్తి వ్యక్తిని ప్రధానిగా బ్రిటన్ ఎన్నడూ చూడలేదు అని రష్యా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మారియా జఖరోవా విమర్శలు గుప్పించారు. అంతేకాకుండా గతేదాడి ఎస్తోనియాలో ఉన్న బ్రిటిష్ సైన్యాన్ని కలిసినప్పుడు ఫ్లాక్ జాకెట్, హెల్మెట్ ధరించి లిస్ ట్రస్ హైప్రొఫైల్ ఫొటో షూట్ చేశారని జఖరోవా ఎగతాళి చేశారు. బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజే రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆమెపై విమర్శలు గుప్పించారు. కొత్త ప్రభుత్వ ఏర్పాటులో కేవలం కన్జర్వేటరీ పార్టీ సభ్యులు మాత్రమే నాయకురాలిగా ఆమెను ఎన్నుకున్నారని దేశ ప్రజలు కాదని అన్నారు. ఈ యేడాది ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా తలపెట్టిన యుద్ధాన్ని నివారించేందుకు పాశ్చాత్య దేశాలు ప్రయత్నాలు చేశాయి. అప్పట్లో బ్రిటన్ విదేశాంగ మంత్రిగా ఉన్న లిజ్ ట్రస్ రష్యాలో పర్యటించి ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా రష్యాకు చెందిన రెండు ప్రాంతాల విషయంలో తడబడడంపై రష్యా మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. అప్పటి నుంచి లిజ్‌ట్రస్‌ను లక్ష్యంగా చేసుకుని రష్యా వ్యంగ్యాస్త్రాలు విసురుతూనే ఉంది.

# మత విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

## కఠిన చర్యలు చేపట్టాలని రాష్ట్రాలకు ఆదేశం - మతం పేరుతో మనం ఎక్కడికి పోతున్నామని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశంలో పెరుగుతున్న మత విద్వేష ప్రసంగాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇది 21వ శతాబ్దం. మతం పేరుతో మనం ఎక్కడికి పోతున్నాం..? అని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఫిర్యాదు కోసం వేచి చూడకుండా విద్వేష ప్రసంగాలు చేసినవారిపై సుమోటోగా చర్యలు తీసుకోవాలని ఉత్తర్‌ప్రదేశ్, ఉత్తరాఖండ్ ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. మత తటస్థ దేశంలో విద్వేషపూరిత ప్రసంగాల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించింది. దేశంలోని ముస్లింలను లక్ష్యంగా చేసుకొని భయభ్రాంతులకు గురి చేయడం ఎక్కువైందని, దానిని నిలువరించేందుకు జోక్యం చేసుకోవాలని కోరుతూ షహీన్ అబ్దుల్లా అనే వ్యక్తి పిటిషన్ వేశారు. ద్వేషపూరిత ప్రసంగాలు, నేరాలపై స్వతంత్ర, విశ్వసనీయ,నిష్పక్షపాత దర్యాప్తు జరిగేలా కేంద్రం, రాష్ట్రాలకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. దానిపై జస్టిస్ కెఎం జోసెఫ్, జస్టిస్ హృషికేశ్‌రాయ్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. తమ పరిధిలో జరిగిన ఇలాంటి ఘటనలపై(విద్వేష ప్రసంగాలపై) ఎలాంటి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ,యుపి,ఉత్తరాఖండ్ ప్రభుత్వాలను ధర్మాసనం ఆదేశించింది. అబ్దుల్లా తరఫున సీనియర్ న్యాయవాది కపిల్‌సిబల్ తన వాదన వినిపించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన విరాట్ హిందూసభ్ల గురించి ఆయన ప్రస్తావించారు.

ఆ సభలో వెస్ట్ ఢిల్లీ బిజెపి ఎంపి పర్వేశ్‌వర్మ చేసిన ప్రసంగంలో ఓ మతాన్ని ఉద్దేశిస్తూ చేసిన వ్యాఖ్యల్ని సిబల్ గుర్తు చేశారు. అదే సభలో జగద్గురు యోగేశ్వర్ ఆచార్య చేసిన కఠిన వ్యాఖ్యల్ని న్యాయమూర్తులు కూడా గుర్తు చేశారు. విద్వేష ప్రసంగాలు చేసినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రాల్లోని ప్రభుత్వాలకు ఆదేశించినందుకు ధర్మాసనానికి సిబల్ కృతజ్ఞతలు తెలిపారు. అందుకు ధర్మాసనం స్పందిస్తూ.. అది తమ బాధ్యత అని పేర్కొనడం గమనార్హం.

# అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష సక్సెస్!



న్యూఢిల్లీ, అక్టోబరు21: ఖండాంతర క్షిపణి అగ్ని ప్రైమ్‌ను భారత రక్షణ,పరిశోధనా విభాగం శాస్త్రవేత్తలు విజయవంతంగా పరీక్షించారు. అణ్వాయుధాల్ని మోసుకుపోగల సామర్థ్యమున్న ఈ క్షిపణిని ఒడిషాలోని డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలాం ఐలాండ్ నుంచి ప్రయోగించారు. నిర్దేశించిన లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో ఛేదించిందని రక్షణశాఖ అధికారులు తెలిపారు. వరుసగా మూడోసారి జరిపిన పరీక్షలు విజయవంతం కావడంతో క్షిపణి వ్యవస్థ కచ్చితత్వం పట్ల విశ్వసనీయత ఏర్పడిందని వారు పేర్కొన్నారు. రాడార్, టెలీమెట్రీ, ఎలక్ట్రో ఆప్టికల్ సిస్టమ్స్‌లాంటి ట్రాకింగ్ సిస్టమ్స్‌ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా అగ్ని ప్రైమ్ బాలిస్టిక్ మిస్సైల్ పనితీరును మదింపు చేసినట్లు తెలిపారు. ఈ మిస్సైల్ రెండు పరీక్షలు గతేడాది జూన్, డిసెంబర్ నెలల్లో నిర్వహించగా విజయవంతంగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేశాయి. అగ్ని ప్రైమ్ నవతరానికి చెందిన అత్యాధునిక క్షిపణి. ఇది 2000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. అణుసామర్థ్యం కలిగినది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 2114, ఐదుగురు మృతి దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,38.636

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 2114 కేసులు నమోదయ్యాయి. ఐదుగురు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,38,636కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,84,646 మంది కోలుకోగా 25,037మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,953కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,29,105కి చేరగా,79,78,077మంది వరకు కోలుకున్నారు.1,48,378మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,18,714కి చేరింది.అందులో 67,43,052మంది కోలుకున్నారు.71,339మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,67,390కి చేరింది.అందులో 40,24,171మంది కోలుకున్నారు.40,295మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,90,016కి చేరింది.అందులో 35,48,276మంది కోలుకున్నారు.38,048మంది మరణించారు.

# భారీ డ్యామ్‌ను కూల్చేందుకు రష్యా కుట్ర ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, అక్టోబరు21:** ఓ భారీ ఆనకట్టను కూల్చేందుకు రష్యా కుట్ర పన్నుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. దక్షిణ ఉక్రెయిన్‌లోని కఖోవ్కా జల విద్యుత్ డ్యామ్‌ను పేల్చి భారీ విధ్వంసం సృష్టించాలని రష్యా ప్రయత్నిస్తోందని జెలెన్‌స్కీ అన్నారు. యూరోపియన్ యూనియన్ నేతలతో జెలెన్‌స్కీ ఓ వీడియోకాల్‌లో మాట్లాడుతూ రష్యాపై ఈ ఆరోపణలు చేశారు. జెలెన్‌స్కీ చెబుతున్న డ్యామ్ ప్రస్తుతం రష్యా ఆధీనంలోనే ఉందన్నది గమనార్హం. ఆ డ్యామ్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఉక్రెయిన్ దళాలు సమీపంలోకి చేరుకుంటున్నాయి. జెలెన్‌స్కీ ఆరోపణలను రష్యా ఖండించింది. ఉక్రెయిన్ దళాలే ఆ డ్యామ్‌పై క్షిపణులను ప్రయోగిస్తున్నాయని రష్యా అంటోంది. ఖెర్సాన్ ప్రాంతంలోని నీపర్ నదిపై నిర్మించిన ఈ డ్యామ్‌ను రష్యా స్వాధీనం చేసుకోవడం పట్ల జెలెన్‌స్కీ అసహనంతో ఉన్నట్లుగా భావిస్తున్నారు. డ్యామ్‌పై ఉక్రెయిన్ దళాలు జరిపిన దాడిలో తమ సైనికులు నలుగురు మరణించారని రష్యా తెలిపింది. కాగా, ఇప్పటికే తమ దేశానికి చెందిన మూడోవంతు విద్యుత్ వ్యవస్థలను రష్యా ధ్వంసం చేసిందని జెలెన్‌స్కీ చెబుతున్నారు.

# ఆర్టీసి బస్సు దగ్ధం!
## ప్రయాణికులు సురక్షితం



**గుడివాడ, అక్టోబరు 21 ప్రభాతవార్త:** ప్రయాణీకులతో వెళుతున్న ఆర్టీసి బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా బస్సు దగ్ధమైన సంఘటన శుక్రవారం కృష్ణాజిల్లా, పెదపారుపూడి మండలంలోని వెంట్రప్రగడలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు ప్రకారం గుడివాడ డిపోకు చెందిన ఆర్టీసి బస్సు విజయవాడ వెళుతుండగా వెంట్రప్రగడ గ్రామం వద్ద బస్సులోని బానెట్‌లో ఒక్కసారిగా పొగలు రావడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులు, బస్సు డ్రైవర్, కండెక్టర్‌లు భయంతో ఒక్కసారిగా బస్సులో నుండి బయటకు దిగిపోయారు. అయితే క్షణాల్లో పొగలు భారీస్థాయిలో ఎగిసిపడి మంటలు చెలరేగిపోయాయి. దీంతో బస్సు పూర్తిగా మంటల్లో దగ్ధం అయిపోయింది. దీంతో సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది దగ్ధమవుతున్న బస్సులోని మంటలను అదుపు చేశారు. భయంతో కంగారుగా బస్సు దిగిపోయిన ప్రయాణీకులు తమ వస్తువులను, బ్యాగులను బస్సులోనే వదిలివేయడంతో అవి కూడా పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న పామర్రు సిఐ వెంకటనారాయణ, ఎస్ఐ తాతాచార్యులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆర్టీసి అధికారులతో మాట్లాడి ప్రయాణీకులను వేరే బస్సులో తరలించారు. ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణీకులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. గుడివాడ - విజయవాడ రహదారిలో ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిల్లో పెట్టుకుని ప్రయాణం చేయాల్సి వస్తుందని, ఈ రహదారిపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, పూర్తి భరోసాతో ప్రయాణాలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




# అడవి జంతువుల నుండి పంటల రక్షణకు సోలార్ ఫెన్సింగ్

### మామిడికి ప్రత్యామ్నాయంగా బొప్పాయి, జామ పంటలు - మామిడి రైతుల కోసం ప్రతి మండలంలో శిక్షణ తరగతులు - ప్రభుత్వ రాయితీ పొందడానికి ఇ-క్రాపింగ్ తప్పనిసరి - జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం

**చిత్తూరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త:** అటవీ సరిహద్దు ప్రాంతాల్లో రైతులు సాగు చేసే పంటల రక్షణకు సత్వరం సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో సభ్యులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలో 23 మండలాల్లో ప్రధాన పంటగా మామిడి సాగు అవుతుందని మామిడి సాగుపై నవంబర్ 1వ తేదీ నుండి ప్రతి మండలంలో రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని సభ్యులు తీర్మానించారు. అలాగే మామిడికి ప్రత్యామ్నాయంగా ఇతర ఉద్యాన పంటలను ప్రోత్సహించడానికి కార్యాచరణ రూపొందించాలని సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన కట్టమంచి బాలకృష్ణారెడ్డికి వైఎస్ఆర్ అచీవ్‌మెంట్ అవార్డు రావడంపై సభ్యులు హర్షం వెలిబుచ్చారు. జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సభ్యులు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి, గోవర్ధన్‌బాబీ, ధర్మానందరెడ్డి, శివప్రకాష్‌రాజు, రత్నారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ మామిడి పల్ప్ ఫ్యాక్టరీల ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి మామిడి రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు మొగ్గు చూపితే నాణ్యమైన పంటతో పాటు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. ఫ్యాక్టరీలు నేరుగా రైతుల నుండి పంటలను కొనుగోలు చేసే విధానంకు శ్రీకారం చుట్టాలని సభ్యులు కోరారు. జిల్లాలో పశువులకు చర్మ వ్యాధి తీవ్రంగా వుండటంతో 1.6 లక్షల పశువులకు వాక్సినేషన్ ఇవ్వడం జరిగిందని జిల్లా పశుసంవర్ధకశాఖ జెడి వెంకట్రావ్ పేర్కొన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ శేషగిరిరావు మాట్లాడుతూ పంట రుణాలు తీసుకొన్న రైతులు ఈ-క్రాప్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు. రైతులు లేకుంటే నాలుగు శాతం వడ్డీ కోల్పోవడం జరుగుతుందని స్పష్టం చేశారు ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ విజయకుమార్‌రెడ్డి, ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్ సంపత్‌కుమార్, పశుసంవర్ధకశాఖ జెడి వెంకట్రావ్, లీడ్ బ్యాంకు మేనేజర్ శేషగిరిరావు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మధుసూధన్‌రెడ్డి, మార్కెటింగ్ ఎడి పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా సెరికల్చర్ అధికారి శోభారాణి, జిల్లా సివిల్ సప్లైయిస్ కార్పొరేషన్ మేనేజర్ మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 21 ప్రభాతవార్త** ప్రేమ విఫలం.అప్పుతీసిస్తే వారు చెల్లించకపోవటం అప్పు ఇచ్చిన వారి వత్తిడి పెరగటం. తాను ప్రేమించిన యువతి తిరస్కరించినట్లు చెబుతున్నారు. దాంతో జీవితం మీద విరక్తి చెందిన యువకుడు మణీంద్ర(మణి) శుక్రవారం వేకువజామున రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే పోలీసు ఎస్ఐ అనిల్ వివరించారు.కరోనా కష్టకాలంలో వాలంటీర్‌గా అద్భుతంగా సేవలందించారు.అయితే ఆ యువకుని తండ్రి ఆలయంలో పరిచారకుడుగా పని చేస్తున్నారు.దాంతో మణి ఆలయంలో ఉచిత సేవకుడుగా చేరారు.పిఆర్ఓ కార్యాలయం వద్ద ఉంటూ భక్తులను దర్శనాలకు తీసుకెళుతుంటారు.మణి వైజాగ్‌కు చెందిన ఓ యువతి ఆలయంలో పూజలకు రావటంతో ఆమెతో స్నేహం చేసాడని వైజాగ్‌కు 4సార్లు వెళ్లి వచ్చినట్లు చెబుతున్నారు.అయితే ఆ యువతి మణి ప్రేమను తిరస్కరించినట్లు తల్లిదండ్రులు చెబుతున్నారు. తాము వారి వివాహానికి అంగీకరించామని ఆయువతి తిరస్కరించిందని మాట్లాడటం మానుకుందని దాంతో మణి ఆత్మహత్యకు పాల్పడ్డాడనిరోదిస్తూ వివరించారు. మణి గురువారం రాత్రి 11.30గంటల వరకు పట్టణంలోనే తిరుగుతున్నట్లు సమాచారం. తరువాత శ్రీకాళహస్తికి సమీపంలోని గూడూరు-రేణిగుంట రైల్వే ట్రాక్‌పై మద్యం సేవించి రైలు కింద పడినట్లు పోలీసులు తెలిపారు. శరీరం ముక్కలు ముక్కలు అయ్యింది. శరీర భాగాలు విడిపోయాయి.
ముఖం బాగా నుజ్జు నుజ్జు అయ్యింది.మృతదేహాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు.పోస్టు మార్టం నిమిత్తం శరీరాన్ని పోస్టుమార్టం జరిపి బంధువులకు అప్పగించారు.



చేయూతచెక్కును అందచేస్తున్న మంత్రి పెద్దిరెడ్డి

# సిఎం జగన్ పులి
## మంత్రి పెద్దిరెడ్డి

**పుంగనూరు, అక్టోబరు 21 ప్రభాతవార్త :** రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిది పులికున్న ధైర్యం ఉందని,ఎపుడూ ఒంటరిగానే పోరాడుతారని, ఇతరుల్లా గుంపులుగా రాడని రాష్ట్ర ఇంధన, అటవీ, పర్యావరణ, భూగర్భగనులశాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం 2346 మంది చేయూత లబ్దిదారులకు రూ.4.49కోట్ల మెగా చెక్కును అందచేశారు. ఈకార్యక్రమ ంలో ఆయన మాట్లాడుతూ దివంగత రాజశేఖరరెడ్డి మరణానంతరం జగన్‌ను అప్పటి ముఖ్యమంత్రి కిరణ్,చంద్రబాబులు కలసి జైలుపాలుచేశారన్నారు. అయినా,న్యాయంగా వెలుపలకు వచ్చి ఒంటి చేత్తో 151 సీట్లు సాధించి తనసత్తా ఏమిటో చాటారన్నారు.గతంలో పనిచేసిన ముఖ్యమంత్రులు చంద్రబాబు,కిరణ్‌ల వల్ల రాష్ట్రానికి జరిగిన మంచి ఏమీలేదన్నారు. 2024 ఎన్నికలకోసం చంద్రబాబు ఎన్నితోక పార్టీలతో పొత్తుపెట్టుకున్నా తమకు నష్టమేమీ లేదని,ప్రజలు చంద్రబాబు,పవన్‌ల డ్రామాలు గమనిస్తున్నారన్నారు. పవన్ చెప్పలు చూపడం,మూడుపెళ్ళిళ్ళు చేసుకున్నా నష్టమేమీ లేదని మహిళలకు చెప్పడం లాంటి దిగజారుడుతనాలనుకూడా ప్రజలు గమనించారన్నారు. ఎన్నికలలో తాము చెప్పిన 98శాతం మేనిఫెస్టోలోని హామీలను అమలుచేశామని,కులమతవర్గ పార్టీల విచక్షణలేకుండా తాము చేస్తున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలతో 2024 ఎన్నికలలో 151 కంటే ఎక్కువ సీట్లు సాధించి తీరుతామని ధీమా వ్యక్తంచేశారు. చంద్రబాబు,పవన్‌లు కుతంత్రాలు సాగిస్తూ ఎలాగైనా అధికారంలోనికి రావాలని కలలు కంటున్నారని,అది నెరవేరని కల అన్నారు.కిరన్,చంద్రబాబులు జిల్లా చరిత్రకు తీరని అపవాదులు తీసుకువచ్చారన్నారు. చంద్రబాబు తన మామకు వెన్నుపోటు పొడచి అధికారంలోనికి దొడ్డిదారిలోవచ్చి జిల్లా కీర్తిని అట్టడుగుకు తీసుకువచ్చారని, కిరణ్ తనకు ఎంతో ప్రాధాన్యతనిచ్చిన దివంగత నేత రాజశేఖరరెడ్డి కుమారుడు జగన్‌ను జైలులోపెట్టి తన అధికారాన్ని కాపాడుకు న్నారని ఇది కూడా చరిత్రహీనమన్నారు. జగన్మోహన్‌రెడ్డి అధికారంలోనికి రాగానే ఆసరా, చేయూత, అమ్మఒడి, విద్యాదీవెన, సున్నావడ్డీ,ఈబిసి నేస్తంపథకాలతో పాటూ మహిళా ఆర్థీలకు రూ.3వేలు వేతనం ఇవ్వడంతో వారి ఆర్థికస్థితి మెరుగుపరచర్నారు.వీటన్నింటిని గమనించి మహిళలు జగన్మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలవాలని,ఆయనను మరింత మెజార్టీతో మరోసారి సిఎం అయ్యేలా కలసికట్టుగా కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో తితిదే సభ్యుడు పోకల అశోక్‌కుమార్,ఎన్ఆర్ఇజిఎస్ రాష్ట్రసభ్యుడు ముత్తంశెట్టి విశ్వనాథ్, రాష్ట్ర జానపదకళల అకాడమీ ఛైర్మన్ కొండవీటి, పిఎంకె ఉడా ఛైర్మన్ వెంకటరెడ్డియాదవ్, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, డిసిసిబి ఛైర్మన్ రెడ్డెమ్మ,
వైకాపా రాష్ట్ర కార్యదర్శులు పెద్దిరెడ్డి,బైరెడ్డిపల్లి కృష్ణమూర్తి,ఎంపిపి అక్కిసాని భాస్కరరెడ్డి, ఛైర్మన్ అలీంబాషా,ఆర్టీసియూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ నాగరాజరెడ్డిలతో పాటూ కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీనాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# రెండు బైకులు ఢీ : ముగ్గురు విద్యార్థులు దుర్మరణం

### మూడు కుటుంబాల్లో విషాదం నింపిన రోడ్డు ప్రమాదం

**కడప క్రైం, అక్టోబరు 21, ప్రభాతవార్త:** కడప నగరంలోని రిమ్స్ రహదారిలో గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో స్పిరిట్ కళాశాల సమీపం మలుపు వద్ద రెండు బైక్‌లు పరస్పరం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నాలుగో యువకుడికి తీవ్ర గాయాలై రిమ్స్‌కు తీసుకొచ్చారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కడపలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కడపనగరంలోని ప్రభుత్వ హోమియోపతి కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న బాబునూరి భవానీ శంకర్(21) మొదటి సంవత్సరం చదువుతున్నాడు. అతని సీనియర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ దొడియం జాఫర్ బాషా(22)లు గురువారం రాత్రి రిమ్స్‌కు వెళ్లి తిరిగి స్కూటలో కడప నగరంలోకి బయలుదేరారు. కడపలోని జుమ్మామసీదు వీధిలో నివాసం ఉంటున్న నాగబాల సాయికృష్ణ(22) అనే యువకుడు తన అవ్వ గారి ఊరి యువకుడు ఎలక్ట్రీషియన్ పని చేసే షేక్ హుసేన్(21)ను తమ ఇంటి వద్దకు పిలిపించాడు. ఇద్దరు కలిసి రిమ్స్ వైపు బయలుదేరారు. సంఘటన స్థలానికి చేరుకేనే సరికి రెండు బైక్‌లు వేగంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదం జరిగిన చోటే సాయికృష్ణ, హోమియో వైద్య విద్యార్థి భవానీశంకర్‌లు అక్కడికక్కడే మృతి చెందారు, షేక్ హుసేన్ తీవ్ర గాయాలతో ప్రస్తుతం ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ సంఘటనలో మృతుల బంధువులు రోదనలు రిమ్స్ మార్చురీ వద్ద మిన్నంటాయి. ప్రమాదకరమైన మలుపు, అతివేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని భావిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రిమ్స్ సీఐ సదాశివయ్య తెలిపారు.

# అమర వీరుల త్యాగ నిరతి వెలకట్టలేనిది : గవర్నర్



**విజయవాడ,అక్టోబరు21,ప్రభాతవార్తప్రతినిధి:**జాతీయ పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో దేశం కోసం ప్రాణాలర్పించిన ధైర్యవంతులకు రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషన్ హరి చందన్ నివాళి ర్పించారు. అమర వీరుల త్యాగాలన దేశం ఎప్పటికీ మరువదన్నారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీరుల స్మరణ,పౌరులుదగా మన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు.
వారి అత్యున్నత త్యాగానికి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలపాలన్నారు. ఆ మేరకు రాజభవన్ నుండి ఒక ప్రకటనను విడుదల చేశారు.

# జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన జగ్గయ్యపేట డిఎవి విద్యార్థులు



**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** డిఎవి విద్యాసంస్థల ఆధ్వర్యంలో బిడిఎల్ బానూర్ పాఠశాలలో ఈనెల 17, 18 తేదీల్లో జరిగిన జోనల్ లెవల్ జాతీయ ఆటల పోటీలోల పాల్గొన్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట విశాఖ స్టీల్‌ప్లాంట్ డిఎవి విద్యార్థులు నలుగురు ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ధరమ్ వీర్‌సింగ్ తెలిపారు. విద్యార్థులు సాయితేజ, సుప్రియ, నిఃల్, ప్రణీత్‌లను అభినందించారు. రన్నింగ్, లాంగ్ జెంప్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, హైజెంప్, కబడ్డీ, కోకో, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, చదరంగం, క్రికెట్ తదితర గేమ్స్‌లో వీరు పాల్గొని ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు వివరించారు. ఈసందర్భంగా విహెచ్‌పి హెచ్ఆర్ రవీంద్రకుమార్, ఫైనాన్స్ మేనేజర్ బలరామ్, ఏజిఎం కిరణ్‌కుమార్, పిఇటి శ్రీధర్, పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విఆర్వో సంఘు ప్రతినిధులు

# రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతాం

### విఆర్వో అసోసియేషన్ అధ్యక్షుడు బిహెచ్ రవీందర్ రాజు

**విజయవాడ, అక్టోబరు 21, ప్రభాతువార్త" :** అధికారుల వైఖరి ఇలాగే కొనసాగితే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవిన్యూ అధికారులందరూ రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామని ఆంధ్రప్రదేశ్ విజిలెన్స్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బిహెచ్. రవీందర్ రాజు అన్నారు. శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పనిచేస్తున్న సుమారు 15వేల మంది గ్రామ రెవెన్యూ అధికారులు తీవ్ర పనివత్తిడికి గురై ఈ మధ్యకాలంలో చాలామంది గుండెపోటుతో చనిపోతున్నారని, విధి నిర్వాహణలో యాక్సిడెంట్ల పాలవుతున్నారని, సమయపాలన లేకుండా విధులు నిర్వహించాలని అధికారుల వత్తిడి చేయడం పట్ల ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కొంతమంది అధికారులు తహసీల్దార్ల వైఖరికి నిరసనగా అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆర్డీవోలకు తహసీల్దార్లకు సమయపాలన ప్రకారం పనిచేస్తామని సెలవు, పండుగ దినాలలో కూడా పనిచేయడంతో ఆరోగ్యం దెబ్బతింటోందని, సర్వే విషయంలో మ్యాన్ పవర్ లేకుండా టార్గెట్లు పెట్టి తహసీల్దార్లు వత్తిడి చేయడం, విఆర్వోలు సర్వేకు పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేయడంపై కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని, సిఎం చెప్పిన ప్రకారం పారదర్శకంగా పనిచేస్తున్న రాత్రి పగలు అని సమయపాలన లేకుండా చేసే పనిలో తప్పులు జరిగితే గ్రామ రెవిన్యూ అధికారులను బాధ్యులను చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. జెఎసి రెవెన్యూ చైర్మన్ ప్రభుత్వం ప్రస్తుతం గ్రేట్ టు విఆర్వోలకు సర్వే పరీక్ష షెడ్యూలు డేటు విడుదల చేసిందని, నేను కూడా ఉద్యోగ భవిష్యత్తు కోరుకునే నాయకుడినే అని చెప్పుకు తిరిగే బొప్పరాజు వెంకటేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది స్పోర్ట్స్‌లో పాల్గొంటున్న సందర్భంగా ఖరారు తేదీని పోస్ట్‌పోన్ చేయమని లేఖ రాయడం అత్యంత బాధాకరమని రెవెన్యూ జెఏసి చైర్మన్ శ్రీవాస దివాకర్ దుయ్యబట్టారు. కార్యక్రమంలో పలువురు విలేజ్ రెవ్యూ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# విద్యావేత్త దాత దివంగత బదరినారాయణ స్ఫూర్తితో యువత రక్తదానం

**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో పలు విద్యాసంస్థలను నెలకొల్పటంలో కీలకపాత్ర వహించి, పేద విద్యార్థులను అక్కున చేర్చుకుంటూ, ప్రతిభావంతులను ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తూ ఎందరో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు అందించిన దివంగత సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ పెనుగొండ బదరినారాయణ పుట్టినరోజు సందర్భంగా జెఆర్‌సి విద్యాసంస్థల విద్యార్థులు వందమంది రక్తదానం చేశారు. అంతే కాకుండా రక్తదాన ఆవశ్యకతను తెలియజేస్తూ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ప్రభుత్వవైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు.
తొలుత బదరినారాయణ చి త్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పిస్తూ ఆయన సతీమణి అనురాధ మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెఆర్‌సి కళాశాల చైర్మన్ రంగాపురం నరసింహారావు, కార్యదర్శి-కరస్పాండెంట్ పెనుగొండ రాజీవ్, ప్రిన్సిపల్-వైస్‌ప్రిన్సిపాల్స్ జూటూరి వెంకటేశ్వర్లు, కెవెన్ రమేష్, జెల్లా తిరుపతిరావు, వివిఎల్ నారాయణరావు, అధ్యాపకులు, ప్రభుత్వవైద్యులు విజయరామన్, రాజ్‌కుమార్,
శ్రీధర్, జగ్గయ్యపేట రక్తనిధి సిబ్బంది ప్రేమ్, నాగరాజు, సుధాకర్, జెఆర్‌సి-విశ్వభారతి డిగ్రీ కళాశాలల జాతీయ సేవా విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.


# పోలీసులు నిస్వార్థ త్యాగ ధనులు

### వారు అందించే సేవలు అమూల్యం: వక్తలు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య వ్యవస్థకు రక్షణగా నిలిచే పోలీసులు త్యాగ ధనులని, నిస్వార్థంగా విధి నిర్వహణలో సమాజానికి వారు అందించే సేవలు అమూల్యమని పలువురు వక్తలు శ్లాఘించారు. స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అడపా నాగమురళి ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ, చిల్లకల్లు పోలీసులు, పలు ప్రభుత్వశాఖల అధికారులు, సిబ్బంది, సామాజిక సేవికులు, విద్యాసంస్థల విద్యార్థినీ, విద్యార్థులు పురవీధుల్లో శాంతి ర్యాలీ నిర్వహించారు. తొలుత పట్టణ, చిల్లకల్లు పోలీస్‌స్టేషన్లలో అమరవీరుల స్తూపానికి పూలమాలలు అలంకరించి సెల్యూట్‌చేశారు. శాంతి ర్యాలీ పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతలను కాపాడుతూ నిరంతరం అసాంఘిక శక్తులతో పోరాడుతూ ప్రాణాలను పణంగాపెట్టి విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు అభినందనీయులన్నారు. నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమై, పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని, ప్రజలకు భద్రత కల్పిస్తున్నారని వారుచేసే సేవలకు ప్రత్యామ్నాయంలేదని పేర్కొన్నారు.
161 ఏండ్ల క్రితం పది మంది పోలీసులను నిర్దాక్షిణ్యంగా చంపివేసిన దుర్ఘటన నుండి వారి త్యాగాలను స్మరిస్తూ పోలీసు అమరవీరుల దినోత్సవాని ్న ప్రతి ఏడాది అక్టోబర్ 21వ తేదీన నిర్వహించుకోవటం జరుగుతుందని సిఐ నాగమురళి అన్నారు. కార్యక్రమాల్లో సిఐ నాగమురళి, ఎస్ఐలు బి వెంకటరామారావు, సిహెచ్ చినబాబు, పోలీసు సిబ్బంది, సచివాలయాల మహిళా పోలీస్, హోం గార్డులు తదితరులు పాల్గొన్నారు.
కాగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వవిప్, స్థానిక ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ఘనంగా నివాళు లర్పించారు. నిరంతరం శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములవుతున్న పోలీసులను అభినందించారు.

# ప్రపంచ కూచిపూడి నాట్య దినోత్సవం
## మంత్రముగ్ధుల్ని చేసిన కౌముది అవార్డు గ్రహీత ఉజ్వల

**జగ్గయ్యపేట, అక్టోబర్ 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ మ్యూజిక్ కళాశాలలో పద్మభూషణ్ వెంపటి చినసత్యం జయంతి సందర్భంగా శుక్రవారం నిర్వహించిన 3వ ప్రపంచ కూచిపూడి నాట్య దినోత ్సవం-2022 వేడుకల్లో మహా బృందం నాట్య కార్యక్రమంలో జగ్గయ్యపేట చేగు విద్యాలయ విద్యార్థిని కౌముది అవార్డు గ్రహీత దుడకా ఉజ్వల చేసిన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధుల్నిచేసింది. బాలిక ఉజ్వల జగ్గయ్యపేట చేగు హైస్కూలులో 2వ తరగతి చదువుతోంది. ఇంతకు ముందు 1వ తరగతి చదువుతుండగానే విశాఖపట్నానికి చెందిన భారత్ ఆర్ట్ ్స అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన పధఝురి సంప్రదాయ సంగీత నృత్య పోటీల్లో పాల్గొన్న ఉజ్వల నాట్య కౌముది అవార్డు పొందింది. స్థానిక నృత్య శిక్షకురాలు భారతీదేవి వద్ద కూచిపూడి నాట్యశిక్షణ పొందుతూ పలు పోటీల్లో కూడా పాల్గొంటూ జగ్గయ్యపేట ఖ్యాతి ఇనుమడింపజేస్తోంది. ఉజ్వల తండ్రి జనార్ధనరావు పెనుగంచిప్రోలు మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తుండగా తల్లి శ్వేత గృహిణి. పిన్న వయసులో శాస్త్రీయ నృత్యంలో అసాధరణ ప్రతిభాపాటవాలను ప్రదరి ్శంచిన బాలిక ఉజ్వలను చేగు విద్యాలయ ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు మేనేజ్మెంట్ తరపున ప్రత్యేకంగా అభినందించారు. ఈచిన్నారిని ఆదర్శంగా తీసుకుని ఆసక్తివున్న రంగాల్లో బాలలు రాణించాలని పేర్కొంటూ శిక్షణ ఇచ్చిన భారతీదేవిని ఈసందర్భంగా ప్రిన్సిపాల్ ప్రశంశించారు.వ ప్రపంచ కూచిపూడి నాట్య దినోత ్సవం-2022 వేడుకల్లో మహా బృందం నాట్య కార్యక్రమంలో జగ్గయ్యపేట చేగు విద్యాలయ విద్యార్థిని కౌముది అవార్డు గ్రహీత దుడకా ఉజ్వల చేసిన ప్రదర్శన ప్రేక్షకులను మంత్రముగ్ధుల్నిచేసింది. బాలిక ఉజ్వల జగ్గయ్యపేట చేగు హైస్కూలులో 2వ తరగతి చదువుతోంది. ఇంతకు ముందు 1వ తరగతి చదువుతుండగానే విశాఖపట్నానికి చెందిన భారత్ ఆర్ట్ ్స అకాడమి ఆధ్వర్యంలో నిర్వహించిన పధఝురి సంప్రదాయ సంగీత నృత్య పోటీల్లో పాల్గొన్న ఉజ్వల నాట్య కౌముది అవార్డు పొందింది. స్థానిక నృత్య శిక్షకురాలు భారతీదేవి వద్ద కూచిపూడి నాట్యశిక్షణ పొందుతూ పలు పోటీల్లో కూడా పాల్గొంటూ జగ్గయ్యపేట ఖ్యాతి ఇనుమడింపజేస్తోంది. ఉజ్వల తండ్రి జనార్ధనరావు పెనుగంచిప్రోలు మండల తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తుండగా తల్లి శ్వేత గృహిణి. పిన్న వయసులో శాస్త్రీయ నృత్యంలో అసాధరణ ప్రతిభాపాటవాలను ప్రదరి ్శంచిన బాలిక ఉజ్వలను చేగు విద్యాలయ ప్రిన్సిపాల్ రాయపూడి నరసింహారావు మేనేజ్మెంట్ తరపున ప్రత్యేకంగా అభినందించారు. ఈచిన్నారిని ఆదర్శంగా తీసుకుని ఆసక్తివున్న రంగాల్లో బాలలు రాణించాలని పేర్కొన్నారు.




ఉజ్వలను అభినందిస్తున్న చేగు విద్యాలయ ప్రిన్సిపాల్ నరసింహారావు

# కర్నూలులో శాశ్వత ప్రాతిపదికన జ్యుడీషియల్ అకాడమి

**విజయవాడ,అక్టోబరు 21,ప్రభాతవార్త ప్రతినిధి:**రాష్ట్రం లోని న్యాయాధికారులకు శిక్షణనిచ్చే రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీని శాశ్వత ప్రాతిపదికన కర్నూలులో ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అకాడమీని ప్రస్తుతానికి మంగళగిరిలో అద్దె భవనంలో ఏర్పాటు చేసేందుకు అనుమతినిచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత ఇప్పటి వరకు రాష్ట్రంలో జ్యుడీషియల్ అకాడమీ లేదు. దీంతో రాష్ట్రంలో జ్యుడీషియల్ అకాడమీ ఏర్పాటుకు హైకోర్టు న్యాయమూర్తుల కమిటీ సిఫారసులు పంపింది.ఈ సిఫారసులను పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం కర్నూలులో అకాడమీ ఏర్పాటుకు అనుమతినిచ్చింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి జి.సత్యప్రభాకర్ పేరు మీద జీఓ జారీ అయ్యింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జ్యుడీషియల్ అకాడమీలో ఉన్న సిబ్బందిలో 58.32 శాతం మించకుండా సిబ్బందిని మంజూరు చేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. సిబ్బంది మంజూరు,మౌలిక సదుపాయాల కల్పన వివరాలతో తగిన ఉత్తర్వులను నేరుగా జారీ చేస్తామంది. ఈ ఉత్తర్వులకనుగుణంగా తగిన చర్యలు చేపట్టాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను కోరింది.కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలని సంకల్పించిన ప్రభుత్వం ఇప్పటికే అక్కడ రాష్ట్ర మానవ హక్కుల కమీషన్,రాష్ట్ర లోకాయుక్త కార్యాలయాలను ఏర్పాటు చేసింది.

# బెజవాడలో నకిలీ సిగిరెట్ల దందా - పట్టుకున్న భవానీపురం పోలీసులు

**విజయవాడ క్రైం,అక్టోబరు 21,ప్రభాతవార్త:** గొల్లపూడి,సితార సెంటర్,నలంద కళాశాల వద్దా రోడ్ పక్కన ఆపి ఉన్న వాహనంలో ఈ నెల 4న గోల్డ్ విమల్ అనే పేరుతో 184 అట్టపెట్టెలలో ఉన్న గోల్డ్‌ఫ్లాక్ సిగిరెట్ పెట్టెను పోలిన లోగోతో ఉన్న సిగిరెట్ ప్యాకెట్లు రూ.44లక్షల16వేల విలువ గల వాటిని భవానీపురం ఎస్ఐ సత్యన్నారాయణ పట్టుకున్నారు. శుక్రవారం గొల్లపూడి మహాత్మాగాంధీ హోల్‌సేల్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్,పార్సెల్ ఆఫీసుల వద్ద అదే నకిలీ లోగోలతో 44 ప్లాస్టిక్ బ్యాగుల్లో ఉన్న రూ.21లక్షల36వేల విలువ గల నకిలీ సిగిరెట్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం మీద రూ.65లక్షల52వేల విలువ గల సరుకును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నకిలో లోగోలతో సిగిరెట్లను తయారుచేయడం,రవాణా చేయడం,విక్రయించడం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# రాజధానిపై ఎపి హైకోర్టు తీర్పుపై నవంబరు1 సుప్రీంలో విచారణ

**విజయవాడ,అక్టోబరు21, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధానిపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై స్టే కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ సుప్రీం కోర్టు విచారణ నవంబరు1 చేపట్టనున్నది.,సీజెఐ యుయు లలిత్ నవంబర్ 1వ తేదిన పిటిషన్ విచారణకు అనుమమతినిచ్చారు.ఇప్పటికే ఈ పిటిషన్‌పై సుప్రీరం కోర్టు రిజిస్ట్రీ నెంబరును ఇచ్చింది, కేసు ప్రాధాన్యత దృష్ట్యా నిన్ననే విచారించాలని ప్రభుత్వ న్యాయవాదులు సుప్రీం కోర్టును కోరారు.కనీసం నేడైన విచారించాలని కోరారు.అమరావతి విషయంలో హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలంటూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. అమరావతిపై దాఖలైన నిటిషన్ త్వరగా విచారణ చేయాలంటూ సీజెఐ ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది.

## శాసన మండలి భవనం సమీపంలో

# తపంచాల కలకలం

### చెత్త కుప్పలను తొలగిస్తుండగా పారిశుధ్య సిబ్బందికి మూడు తపంచాలు లభ్యం

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్ర శాసనమండలి సమీపంలో చెత్తకుప్పలో శుక్రవారం మూడు తపంచాలు లభించడం కలకలం రేపాయి. మండలి సమీపం లో కొంతకాలంగా పిచ్చిమొక్కలతో పాటు అందంగా కనిపించేందు కోసం ఏర్పాటు చేసిన మొక్కలు బాగా పెరిగిపోయాయి. దీంతో పిచ్చి మొక్కలను తొలగించి ఏపుగా పెరిగిన సౌందర్య రక్షణ మొక్కలను కొంతమేర కత్తిరించేందుకు బల్దియా పారిశుధ్య విభాగం సిబ్బంది శుక్రవారం ఉదయం అక్కడికి వచ్చారు. కొందరు సిబ్బంది మొక్కల ను కత్తిరించడం, పిచ్చిమొక్కలను తొలగించడం చేశారు. అనంతరం వాటిని తొలగిస్తున్న సమయంలో అంతకు ముందే అక్కడవున్న చెత్తకుప్పల్లో మూడు తపంచాలు క నిపించడంతో వారు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. మొదట వీటిని బొమ్మ తుపాకులుగానే పారిశుధ్య సిబ్బంది భావించినా ఆ తరువాత వాటిని పట్టుకుని చూడగా బరువుగా వుండడంతో నిజమైన తుపాకులేనని నిర్ధారణకు వచ్చారు. దీనిపై బల్దియా పారిశుధ్య సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సైఫాబాద్ పోలీసులు రంగంలో దిగి మూడు తపంచాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ తపంచాలు కొన్ని నెలల క్రితం చెత్తకుప్పల మధ్య పడవేసి వుంటారని పోలీసులు భావిస్తు న్నారు. తపంచాలు తప్పు పట్టి వుండడం, వాటిపై వుండాల్సి న గుర్తులను పోలీసులు పరిశీలిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులే వీటిని ఇక్కడ పడవేసి వుంటారని పోలీసులు భావిస్తున్నారు. తపంచాలలో ఎలాంటి బుల్లెట్లు లేవు. తపంచాలు లభించిన పరిసర ప్రాంతాలలో ఇంకా ఏమైన ఆయుధాలు వుండవచ్చున్న అనుమానంతో ఆ ప్రాంతంలో పోలీసులు సోదాలు నిర్వహించారు. అయితే ఎక్కడా ఎలాంటి ఆయుధాలు లభించలేదు. ఈ ఘటనపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేబట్టారు.

# ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు

- శాంతిభద్రతల పరిరక్షణలో రాష్ట్ర పోలీసు విభాగం దేశానికే రోల్‌మోడల్
- పోలీసు అమరవీరుల సంస్మరణ సభలో హోంమంత్రి మహమూద్ అలీ

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షలో తెలంగాణ పోలీసు విభాగం దేశానికే రోల్ మాడల్‌గా వుందని రాష్ట్ర హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. రాష్ట్రంలో ఉగ్రవాదాన్ని, తీవ్రవా దాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని, కఠినంగా అణచివేస్తామని ఆయన చెప్పారు. నగరంలోని గోషా మహల్‌లో గ ల శివకుమార్‌లాల్ పోలీసు స్టేడియంలో శుక్రవారం నాడు జరిగిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద హోం మంత్రి పుష్పగుచ్ఛం వుంచి నివాళులు అర్పించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భ ద్రతలు భేషుగ్గా వున్నాయని, ఉగ్రవాదం, తీవ్రవాదంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. ఇదే సమయంలో సమాజాన్ని పట్టి పీడిస్తున్న వైట్ కాలర్ నేరాలను అ దుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఎనిమిదేళ్లు గడిచిందని, ఈ క్రమంలో రాష్ట్రం అన్ని రంగా ల లో పురోగమిస్తుందని, ఎక్కడా చిన్నపాటి ఘట నలు కూడా లేకుండా చూడడంలో పోలీసులు సఫలీకృతులయ్యారని ఆయన తెలిపారు. నగరంలో ఈ ఏడాది ముగి సిన బోనాల వేడుకలు, గణేష్ ఉత్స వాల సహా అన్ని పండగలు ప్రశాంతంగా ముగిశాయని ఆయన అన్నారు. ఈ ఏడాది దేశ వ్యాప్తంగా 264 మంది పోలీసులు విధి నిర్వహణలో అమరులయ్యారని, వీరందరికి అమరవీరుల సంస్మరణ సందర్భంగా నివాళులు అర్పిస్తున్నట్లు హోం మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పోలీసు శాఖకు సిఎం కె సిఆర్ అన్ని విధాల ప్రాధాన్యతను ఇస్తున్నారని, పోలీసుల సంక్షేమం కోసం సర్కారు అన్ని చర్యలు తీసుకుంటుందని ఆయన వెల్లడించారు. డిజిపి మహేం దర్ రెడ్డి మా ట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో మెరుగైన ఫలితాలు సాధించిన రాష్ట్ర పోలీసులు ఇదే సమయంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలోనూ ముందంజలో వున్నా రని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకం పోలీసు సేవలు లభించేలా ఏర్పాటు చేశామని, పోలీసుల్లో జవాబుదారితనాన్ని పెంచడంతో పా టు అన్ని చోట్ల పారదర్శకత వుండేలా చూస్తున్నామని, స్నేహపూర్వక పోలీసు సేవలు అందిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 15 లక్షల సిసి కెమెరాలను ఏర్పాటు చేయడం లక్ష్యంగా పెట్టు కున్నామని, ఇం దులో భాగంగా ఇప్పటికే సుమారు పది లక్షల సిసి టివిలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వెల్లడించారు. సైబర్ నేరాల నివారణకు ఐ4సి ఏ ర్పాటుతో పాటు ఫ్యూచర్ టెక్నాలజిని దృష్టిలో వుంచుకుని రూపొందించిన సిసిటిఎన్ఎస్ 2.0 వెర్షన్‌ను అమలు చేస్తున్నామని ఆయన చెప్పారు. శాంతి భద్రతల పరిర క్షణకు అధునాతన సాంకేతిక హంగులతో ఏర్పాటైన కమాండ్ కంట్రోల్ అందుబాటులోకి వచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎస్ఎస్‌పి చీఫ్ అభిలాష్ బిస్త్‌తో పాటు నగర ఇంఛార్జి శాంతి భద్రతల ఉప కొత్వాల్ విక్రం సింగ్ మాన్, సాయుధ బలగం జాయింట్ సిపి కార్తికేయతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. కాగా ఇదే సభలో పలువురు విశ్రాంత డిజిలు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో హోం మంత్రి పోలీసు అమరవీరుల పేరిట ము ద్రించిన అమరులు వారు అన్న పుస్తకాన్ని ఆవిష్కరించారు.



## బిగ్ సి డబుల్ ధమాకా ఆఫర్లు

### సంస్థ సిఎండి బాలుచౌదరి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** దీపావళి సందర్భంగా బిగ్ సి తమ వినియోగదారులకు ఆకర్షణీయమైన డబుల్ ధమాకా ఆఫర్లను అందిస్తోంది. ఈ విషయాన్ని శుక్రవారం సంస్థ ఫౌండర్, సిఎండి యం బాలుచౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ డబుల్ ధమాకా ఆఫర్‌లో ప్రతీ స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై 1,999 రూపాయల విలువగల ఇన్‌బేస్ ఇయర్ బడ్స్‌ను కేవలం 199 రూపాయలు లేదా, 3,999 రూపాయల విలువగల స్మార్ట్ వాచ్‌ను కేవలం 999 రూపాయలకు మరియు దీనితోపాటు ప్రతీ స్మార్ట్ ఫోన్ కొనుగోలుపై 7,900 రూపాయల వరకూ ఇన్స్‌టెంట్ డిస్కౌంట్ కూడా అందచేస్తామని వెల్లడించారు. అలాగే ప్రతీ స్మార్ట్ టివి కొనుగోలుపై 11,499 రూపాయల విలువగల ఫింగర్స్ బార్ స్పీకర్ ఊఫర్స్‌తో పాటు 4,999 రూపాలకేనని మరియు 3,000 రూపాయల వరకూ ఇన్స్‌టెంట్ డిస్కౌంట్ కూడా అందిస్తామన్నారు. అలాగే ప్రతీ ల్యాప్‌టాప్ కొనుగోలుపై 3,000 రూపాయల ఇన్స్‌టెంట్ డిస్కౌంట్‌తో పాటు, ల్యాప్‌టాప్ బ్యాగ్ ఉచితమని పేర్కొన్నారు. వీటితో పాటుగా బ్రాండెడ్ యాససరీస్‌పై 51 శాతం వరకూ డిస్కౌంట్, ఎస్‌బిఐ ద్వారా మొబైల్స్ కొనుగోలుపై 7.5 శాతం, వన్‌ప్లస్ మొబైల్స్ కొనుగోలుపై 6 వేల రూపాయల వరకూ ఇన్స్‌టెంట్ డిస్కౌంట్, బజాజ్ ఫైనాన్స్ ద్వారా మొబైల్స్ కొనుగోలుపై 7,900 రూపాయల వరకూ ఇన్స్‌టెంట్ క్యాష్ బ్యాక్, ఐఫోన్ మొబైల్స్ కొనుగోలుపై 5 వేల రూపాయలు, శామ్‌సంగ్ మొబైల్స్ కొనుగోలుపై 10 వేల రూపాయలు, వివో మొబైల్స్ కొనుగోలుపై 10 శాతం, అప్పో మొబైల్స కొనుగోలుపై 10 శాతం వరకూ క్యాష్ బ్యాక్ అందిస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా ఎటిఎం కార్డుపై ఎలాంటి డౌన్ పేమెంట్ లేకుండా మొబైల్, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్ టివీ కొనుగోలు చేసే ఆకర్షణీయమైన సదుపాయాన్ని కూడా అందచేస్తున్నట్లు తెలిపారు. గత 20 ఏళ్లుగా మొబైల్స్ రిటైల్ విక్రయాల్లో బిగ్ సి చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 250కు పైగా స్టోర్స్‌తో బిగ్ సి రిటైల్ మొబైల్ విక్రయాల్లో దూసుకుపోతోందని చెప్పారు.




# క్రీడల హబ్‌గా తెలంగాణ

### స్టేడియాల నిర్మాణం, మౌలిక సదుపాయాల కల్పన
### హరియాణ, ఒడిశాకు ధీటుగా ప్రణాళికలు: శాట్స్ ఛైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రాన్ని కీడల హబ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు నాయకత్వంలోని టీఆర్ఎస్ ప్రభుత్వ పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని శాట్స్ ఛైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణ గల క్రీడాకారులకు రాష్ట్రంలో కొదువలేదన్నారు. పాఠశాల స్థాయిలోనే వీరిని గుర్తించి మెరుగైన శిక్షణ ఇప్పిస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. రాష్ట్రంలో క్రీడాకారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆయన తెలియజేశారు.
హాకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌తోపాటు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో గల వాలీబాల్ అకాడమీ, ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సైక్లింగ్ వెలోడ్రమ్, గచ్చిబౌలిలోని శాట్స్ షూటింగ్ రేంజ్, కరీంనగర్, ఆదిలాబాద్‌లోని స్పోర్ట్స్ స్కూల్ ద్వారా ఎంతోమంది ప్రతిభావంతులైన పేద క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత శిక్షణ, వసతి సదుపాయాలు కల్పిస్తోందని వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. సమీప భవిష్యత్‌లో తెలంగాణ నుంచి పీటీ ఉషా, కరణం మల్లీశ్వరీ, నీరజ్ చోప్రా, నిఖత్ జరీన్ వంటి క్రీడాకారులు ఉద్భవిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోనూ తెలంగాణ క్రీడాప్రాంగణం ఏర్పాటుకు అంకురార్పణ జరిగిందన్నారు. గజ్వేల్ స్పోర్ట్స్ విలేజ్ కోసం రూ. 50 కోట్ల ప్రతిపాదనలు సిద్ధం చేసినట్టు తెలిపారు. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న సాఫ్టవేర్ కంపెనీలు, కార్పొరేట్ సంస్థలు ఒక్కో క్రీడను దత్తత తీసుకుంటే రాష్ట్రంలో క్రీడారంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. నూతన స్పోర్ట్స్ విధానం అమల్లోకి వచ్చాక హరియాణ, ఒడిషా రాష్ట్రాలను అధిగమించి తెలంగాణ రాష్ట్రం దేశ క్రీడారంగంలో అగ్రభాగాన నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బ్యాంకులన్నింటికీ ఒకే జాతీయ హెల్ప్‌లైన్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా అన్ని బ్యాంకులకు ఒకే జాతీయ హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో సేవా లోపాల విషయంలో వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఈ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సాధారణంగా ప్రభుత్వ రంగ బ్యాంకుల కార్యకలాపాలకు సంబంధించిన వ్యవహారాల్లో సమస్యల పరిష్కారానికి వినియోగదారులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఫిర్యాదు చేసేందుకు బ్యాంకులు ఇస్తున్న ఫోన్ నెంబర్లు పని చేయడం లేదనే ఫిర్యాదులు పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఒకే హెల్ప్‌లైన్ ఉండేలా చూడాలని బ్యాంకులకు విజ్ఞప్తి చేసింది. ఈవిధంగా ఏర్పాటు చేసే హెల్ప్‌లైన్ నంబర్ సామాన్యులకు సైతం సులభంగా గుర్తుండేలా మూడు లేదా నాలుగు నంబర్లు ఉండే విధంగా చూడాలని సూచించింది. వినియోగదారులు ఎవరైనా ఆ నంబరుకు ఫోన్ చేస్తే బ్యాంకు లేదా సదరు బ్యాంక్ బ్రాంచ్, సంబంధిత విభాగానికి కాల్ బదిలీ అయ్యే విధంగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం నుండి వచ్చిన ఈ ప్రతిపాదనకు బ్యాంకుల నుండి సానుకూలత రావడమే కాకుండా దీనికి సంబంధించి తొలి దశ పనులు పూర్తి చేసినట్లు బ్యాంకింగ్ వర్గాలు వెల్లడించాయి.



## గ్రీనరీలో ఎస్‌బిఐకు గోల్డ్ రేటింగ్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** పర్యావరణ సంరక్షణ విషయమై ఎస్‌బిఐ అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోంది. ఈ దిశగా పనిచేస్తున్న ఎస్‌బిఐకు దీని నిమిత్తం గోల్డ్ రేటింగ్ లభించింది. సిద్దిపేట్‌లోని ఎస్‌బిఐ హైదరాబాద్ ప్రాంతీయ వ్యాపార కార్యాలయం భవనం పర్యావరణ, గ్రీనరీకి (హరిత హారం) అనుగుణంగా ఉండటంతో దీనికి గోల్డ్ రేటింగ్ లభించింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజిబిసి) ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఒక హోటల్‌లో శుక్రవారం జరిగిన 20వ గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్‌లో ఎస్‌బిఐ డిజిఎం జితేంద్రకుమార్ శర్మ ఈ అవార్డును అందుకున్నారు.

# ఎసిబి వలలో ట్రాన్స్‌కో, వ్యవసాయ అధికారులు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** అవినీతి నిరోధక శాఖ దాడుల్లో తెలంగాణలోని ట్రాన్స్‌కో, వ్యవసాయ శాఖకు చెందిన అధికారులు చిక్కుకున్నారు. ఓ కాంట్రాక్టర్ నుండి లంచం తీసుకుంటూ ఇద్దరు ట్రాన్స్‌కో అధికారులు ఎసిబి వలలో పడ్డారు.
ఖమ్మం ట్రాన్స్‌కో పరిధిలోని బూడిదంపాడు సబ్ డివిజన్‌లో మరమ్మతులకు గాను ఒక ఎలక్ట్రికల్ ఏజెన్సీ 6 లక్షల రూపాయలకు కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. ఒప్పందం మేరకు గత ఏడాది జూన్‌లో పని పూర్తి చేయడంతో సంబంధిత ఎలక్ట్రికల్ ఏజెన్సీకి 5 లక్షల రూపాయలను ట్రాన్స్‌కో అధికారులు చెల్లించారు. మిగిలిన లక్ష రూపాయలను పనిలో నాణ్యత పరిశీలించిన తర్వాత చెల్లించుతామని పర్‌ఫార్మెన్స్ సెక్యూరిటీ కింద తమ వద్దే అట్టిపెట్టుకున్నారు. నిబంధనల ప్రకారం ఏడాది తర్వాత ఆ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది.
అయితే వాటిని చెల్లించాలంటే 30 వేల రూపాయలు లంచం ఇవ్వాలంటూ ఏడీఈ డిమాండ్ చేయడంతో ఆ ఎలక్ట్రికల్ ఏజెన్సీ నిర్వాహకులు ఎసిబిని ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎసిబి అధికారులు వలపన్ని ఎలక్ట్రికల్ ఏజెన్సీ వద్ద ట్రాన్స్‌కో ఏడీఈ, ఏఈలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. మరో ఎసిబి కేసులో భువనగిరి మండల వ్యవసాయ అధికారి లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులకు పట్టుపడ్డారు.
రంగారెడ్డి జిల్లా బాలాపూర్‌కు చెందిన ఇరువురు వ్యక్తులు భువనగిరి మండలంలోని అనాజిపురంలో ఎరువుల షాపు లైసెన్సు కోసం జూలై 19వ తేదీన మండల వ్యవసాయ అధికారిని సంప్రదించారు. అందుకు అవసరమైన లైసెన్సును ఇచ్చేందుకు 2 లక్షల రూపాయలు లంచం అడిగారు.
దీంతో ఈ ఇరువురు ఎసిబి అధికారులను సంప్రదించారు. ఎసిబి అధికారుల సూచనతో ఇద్దరూ మండల వ్యవసాయ అధికారికి అడ్వాన్స్‌గా లక్ష రూపాయలు ఇస్తుండగా దాడి చేసి పట్టుకున్నారు.

# నేటి అర్ధరాత్రి శ్రీహరికోట నుంచి జిఎస్ఎల్వీ మార్క్-3 రాకెట్ ప్రయోగం

- యుకెకి చెందిన 36 ఉపగ్రహాలు అంతరిక్షంలోకి
- ఈ ఉపగ్రహాలతో భారత్‌కూ ఎంతో మేలు
- ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో రాకెట్ ప్రయోగం ఏర్పాట్లు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 21, ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో అంతర్జాతీయ అవసరాల కోసం జీఎస్ఎల్వీ మార్క్-3 రాకెట్ శనివారం అర్ధరాత్రి నింగికి ఎగరనుంది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఈ రాకెట్ ద్వారా విస్తృత ప్రయోజనాలను ఆశిస్తోంది. కమ్యూనికేషన్ రంగంలో ప్రపంచంలోని వివిధ దేశాలకు ఈ ప్రయోగం కొత్త ఊపునిస్తుందని శాస్త్రవేత్తలు భావిస్తు న్నారు. భారత భవిష్యత్ ప్రయోగాలకు ఈ ప్రయోగ విజయం ఎంతో అవ సరంగా చెప్తున్నారు. జీఎస్ఎల్వీ మార్క్3 అంటే ఇటీవల బహుళ ప్రచా రంలో బాహుబలిగా పేరుంది. భారత్ ప్రయోగించిన అతిపెద్ద రాకెట్లలో ఇది ప్రథమస్థానంలో ఉంది. ఈ సారి ఎల్‌వీఎం3 - ఎం2 పేరుతో ఈ రాకెట్‌ను రూపొందించారు. లాంచ్ వెహికల్ మిషన్-3, మోడల్2గా ఈ పేరు పెట్టారు. 43.5 మీటర్ల ఎత్తు, 644 టన్నుల బరువు కలిగిన మార్క్3 రాకెట్ మూడు దశల నిర్మాణం కలిగి ఉంది. ఇందులో రెండు ఘన ఇంధన స్ట్రాపాన్లు మొదటి దశలో అమర్చగా, ఒక్కొక్కటి 200 టన్నుల బరువు కలిగి ఉన్నాయి. రెండో, మధ్యదశలో 110 టన్నుల ద్రవ ఇంధనాన్ని నింపు తున్నారు. మూడో దశలో 25 టన్నుల అతిశీతల క్రయో ఇంధనాన్ని నింపి ఉన్నారు. ఈ మూడు దశలపైన హీట్ షీల్డ్‌లో ఐదు మీటర్ల వ్యాసంలో 36 కమ్యూనికేషన్ ఉపగ్రహాలను అమర్చి ఉన్నారు. శనివారం అర్ధరాత్రి 12.07 గంటలకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఈ భారీ రాకెట్ అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. కేవలం 20 నిమిషాలలోపే యూకేకి చెందిన ఉపగ్రహాలను భూమికి 601 కిలోమీటర్ల దూరంలోని లోఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. ఈ చారిత్రక ఘట్టాన్ని షిప్ బోర్‌ను ట్రాకింగ్ టెర్మినల్ సిస్టం ద్వారా శాస్త్రవేత్తలు పసిగట్టి ఇస్రోకి సమాచారం అందు తుంది. దీనితో ఈ రాకెట్ ప్రయోగం పూర్తయినట్లు నిర్ధారిస్తారు.

**ఇది వినూత్న ప్రయోగం**

శ్రీహరికోట నుంచి ఎన్నో రకాల రాకెట్లను ఎన్నో దేశాల సౌలభ్యం కోసం, మన అవసరాల కోసం ఇస్రో ప్రయోగించినప్పటికీ ప్రస్తుతం జరుగుతున్న జీఎస్ఎల్వీ మార్క్3 ప్రయోగం ఎంతో వినూత్నం సంతరించుకుంది. భూ, జల, అంతరిక్షాలలో ఈ ప్రయోగం గురించి పరిశోధనలు చేస్తున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన వన్‌వెబ్ కంపెనీ వారు మన రాకెట్ ద్వారా వారి ఉపగ్రహాలను అదీ ఒకేసారి 36 కేప మరియు కేయూ బాండ్ ఉపగ్రహాలను ప్రయోగించడం ఒక కొత్త చరిత్ర. మన బాహుబలి రాకెట్ లోఎర్త్ ఆర్బిట్‌లో 10 టన్నుల బరువైన ఉపగ్రహాలను క్షేమంగా ప్రవేశపెట్టగలదన్న నమ్మకంతో యూరోపియన్ స్పేస్ ఏజన్సీ శాస్త్రవేత్తలు ఇస్రోతో ఒప్పందం కుదుర్చుకున్నారు. వన్‌వెబ్ సంస్థకు ఇది 14వ ప్రయోగం కాగా, ఇప్పటికే వారు 428 ఉపగ్రహాలను అంతరిక్షంలో చేర్చి ఉన్నారు. మన ఇస్రోతో గత ఏడాది కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఇది మొదటి ప్రయోగం. ఈ ప్రయోగం విజయవంతమైతే మరిన్ని మార్క్3 రాకెట్లు వన్‌వెబ్ వారి సౌలభ్యం కోసం ప్రయోగించే అవకాశం ఉంది. ఈ రాకెట్ ప్రయోగం తర్వాత అంతరిక్షంలో ఉపగ్రహాలను విడిచిపెట్టే దృశ్యాలను పసిగట్టడానికి సుదూర ప్రాంతంలో గ్రౌండ్ స్టేషన్ అవసరమైంది. మన ఇస్రో ఒక పెద్ద షిప్‌లోనే ఈ గ్రౌండ్ స్టేషన్‌ను ఏర్పాటు చేసుకుంది. ఇస్రో, డీఆర్‌డీఓ, ఎన్ఐఓటీ విభాగాలకు చెందిన నిపుణులు, శాస్త్రవేత్తలు అంటార్కిటికా ఖండం అంచులదాకా వెళ్లి గ్రౌండ్ స్టేషన్‌ను అందుబాటులో ఉంచారు. హిందూ మహాసముద్రం దక్షిణ ప్రాంతంలో చెన్నై మహానగరానికి సుమారు 4500 కిలోమీటర్ల దూరంలో ఈ గ్రౌండ్ స్టేషన్ అంతరిక్షంలోని మన రాకెట్ విన్యాసాలను పసిగట్టనుంది. ఇది ఈ సారి ఒక సరికొత్త పరిణామం. కనీసం రెండు వారాల ప్రయాణం తర్వాత గ్రౌండ్ స్టేషన్ ఏర్పాటు చేసుకోవాల్సిన గమ్యాన్ని శాస్త్రవేత్తలు చేరుకున్నట్లు సమాచారం.

**'ప్రైవేటు భారతి'కి ఎంతో ఉపయోగం**

భారత్‌లో ప్రైవేటు సంస్థలకు ఈ అంతరిక్ష ప్రయోగం ఎంతో ఉపయోగ పడనుంది. ఇప్పటికే ఇస్రో ఎన్ఎస్ఐఎల్‌తో ఒప్పందం కుదుర్చుకొని ఉంది. ఎన్ఎస్ఐఎల్‌తో పాటు సీపీఎస్‌సీ ఇస్రోకు అనుబంధంగా రాకెట్ ప్రయోగాలలో కీలకమయ్యాయి. రాకెట్ల నిర్మాణం కూడా కొన్ని ప్రైవేటు సంస్థలకు ఇటీవల అప్పగించారు. ఇవన్నీ ఇలా వుంటే యూకేకి చెందిన వన్‌వెబ్ కంపెనీతో భారత ప్రైవేటు సంస్థ భారతి ఇండియాకి భాగస్వామ్యం ఉంది. మన భారతీయ ప్రైవేటు సంస్థ ఈ కమ్యూనికేషన్ ఉపగ్రహాలను స్వయంగా వినియోగించుకోవడంతో పాటు అవసరమైతే ఇతర సంస్థలకు కూడా వాణిజ్యం కోసం ఉపయోగించే అవకాశాలు లేకపోలేదు. ప్రస్తుతానికి కేవలం యూకే దేశానికి మాత్రమే ఈ 36 ఉపగ్రహాలను ఉపయోగించుకున్నా భవిష్యత్‌లో జరిగే వన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగాల తర్వాత మన దేశీయ అవసరాల కోసం ఉపయోగించుకుంటారని చెప్తున్నారు. పైగా భూమికి అతి దగ్గర నుంచి ఈ ఉపగ్రహాల డేటా అందుతున్న కారణంగా డిజిటల్ రంగంలో స్పష్టమైన సాంకేతిక వ్యవస్థ మన దేశానికి అందుబాటులో ఉంటుందని, 5జీ వంటి అత్యున్నత టెలికాం సాంకేతిక వ్యవస్థ కూడా మరింత మెరుగుపడుతుందని నమ్ముతున్నారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో శ్రీహరికోటలో రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే జూన్‌లో చంద్రయాన్-3, 2023 చివరికి మానవ సహిత గగన్‌యాన్‌లను జీఎస్ఎల్వీ మార్క్3 తరహా రాకెట్ల ద్వారానే ప్రయోగిస్తామని ఇస్రో ఛైర్మన్ సగర్వంగా ప్రకటించి ఉన్నారు. దీంతో ఈ రాకెట్ ప్రయోగ విజయం కోసం దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్ ప్యాడ్‌పై అంతరిక్షానికి గురిపెట్టిన ఎల్‌వీఎం-3 ఎం2 (జీఎస్ఎల్వీ మార్క్3) రాకెట్

## కాళేశ్వరం ప్రాజెక్టులో భారీ అవినీతి

### కాగ్‌కు ఫిర్యాదు చేసిన వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు షర్మిల

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఢిల్లీలో బిజీబిజీగా గడిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భారీగా అవినీతి జరిగిందని గత కొంత కాలంగా ఆరోపణలు చేస్తున్న షర్మిల శుక్రవారం కాగ్ అధికారులకు ఫిర్యాదు చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కెసిఆర్ ప్రభుత్వం భారీగా అవినీతికి పాల్పడిందని కాంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ గిరీష్ ముర్ముకు ఫిర్యాదు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయంపై దర్యాప్తు చేసి వాస్తవాలు వెలుగులోకి తీసుకుని రావాలని కాగ్ అధికారులను కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాను లక్షా 20వేల కోట్లకు పెంచడంపై వాస్తవాలు వెలుగులోకి తేవాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి అక్రమాలపై తన వద్ద ఉన్న ఆధారాలను షర్మిల కాగ్ అధికారులకు అందించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై త్వరలోనే కాగ్ రాష్ట్రానికి రానుందని పేర్కొన్నారు. అవినీతి ఎలా జరిగింది, ఎక్కడ జరిగింది అనే అంశాలపై దర్యాప్తుకు ఆదేశాలు ఇవ్వనున్నట్లు చంద్రముర్మ తెలిపినట్లు షర్మిల వెల్లడించారు.

**మా చిన్నాన్నను ఎవరు హత్య చేశారో బయటకు రావాలి**

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసు దర్యాప్తుపై వైఎస్ షర్మిల స్పందించారు. కేసు దర్యాప్తును సుప్రింకోర్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయడం మంచిదే అన్నారు. ఆ హత్య నా కుటుంబంలో జరిగిన ఘోరం అన్నారు. వివేక కుమార్తె సునీతరెడ్డికి న్యాయం జరగాలన్నారు. మా చిన్నాన్నను అంత ఘోరంగా ఎవరు హత్య చేశారనేది బయటకు రావలన్నారు. వాళ్లకు శిక్షపడాలని, హత్య కేసు దర్యాప్తును ఎవరూ అడ్డుకోవడానికి వీల్లేదు అన్నారు. వివేక హత్య కేసుకు రాజకీయ కారణాలు ఏమైనా ఉన్నాయేమో అన్న అంశాలు సిబిఐ దర్యాప్తులో తేలిపోతాయన్నారు.

## తప్పుడు సమాచారంతో ఎంఎంటిసికి మోసం

### అందుకే సుఖేష్ గుప్తా అరెస్టు.. తొమ్మిది రోజులపాటు ఇడి కస్టడి

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** ప్రభుత్వ రంగ సంస్థ మెటల్స్ అండ్ మినరల్స్ ట్రేడింగ్ కార్పొరేషన్ (ఎంఎంటిసి)కి తప్పుడు సమాచారం ఇచ్చి ఆ సంస్థ నుంచి 504 కోట్ల రూపాయల రుణం పొంది, వాటిని ఇతర వ్యాపారాలకు వాడడం, తీసుకున్న అప్పును చెల్లించక పోవడంతోనే ఎంబిఎస్ జ్యువెలర్లర్స్, ముసద్దీలాల్ జెమ్స్ అండ్ జ్యువెలరీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరక్టర్ సుఖేష్ గుప్తాను అరెస్టు చేసినట్లు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) అధికారులు శుక్రవారం నాడు ఈడీ కోర్టుకు వెల్లడించారు. ఈ క్రమంలో అతని ఆస్తులతో పాటు 149.10 కోట్ల బంగారు, వజ్రాలను, 1.96 కోట్ల రూపాయల నగదును, వంద కోట్ల రూపాయలకు పైగా ఆస్తులను జప్తు చేశామని వారు తెలిపారు. సుఖేష్ గుప్తాను మరింతగా విచారించేందుకు తొమ్మిది రోజుల కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా అందుకు న్యాయస్థానం అంగీకరించింది. కాగా చంచల్‌గూడ జైల్లో వున్న సుఖేష్ సింగ్‌ను శనివారం ఇడి అధికారులు తమ కస్టడీలోకి తీసుకోనున్నారు.




# దీపావళికి టైటిల్ టీజర్ రాబోతోంది



మెగాస్టార్ చిరంజీవి , టాలెంటెడ్ దర్శకుడు బాబీ (కెఎస్ రవీంద్ర) మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ క్రేజీ కాంబినేషన్‌లో రూప ందిద్దుకుంటున్న మోస్ట్ అవైటెడ్ మూవీ మెగా 154.. ఈచిత్రానికి సంబం ధించిన షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.. ఒక యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు. మాస్ మహారాజా రవితేజ ఈ చిత్రంలో పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నారు. మునుపెన్నడూ లేని విధంగా కమర్షియల్ బొనాంజా అందించ టానికి మెగా మాస్ పూనకాలు తెప్పిం చేలా మెగా 154 రూపుదిద్దుకుం టోంది.. ఈచిత్రం టైటిల్ టీజర్‌ను దీపావళికి విడుదల చేయనున్నట్టు ఇటీవలనే మేకర్స్ ప్రకటించారు. తాజగా దీనికి సంబంధించిన ముహూర్తం ఫిక్స్ చేశారు.. అక్టోబర్ 24 ఉదయం 11.07 గంటలకు టైటిల్ టీజర్‌ను విడుదల చేస్తున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను విడుదల చేశ్వారు.. ఈ పోస్టర్‌లో చిరంజీవి మాస్‌లుక్ అభిమానులకు పూనకాలు తెప్పించటం ఖాయంగా కన్పిస్తోంది.. పోస్టర్‌పై బాస్ వస్తున్నాడు.. అని రాయటం అంచనాలను మరింత పెంచేసింది. సినిమాను 2023 సంక్రాంతికి విడుదల చేయటానికి ప్లాన్ చేస్తున్నారు.. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రంలో చిరంజీవి సరసన శృతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మెగా 154 కోసం ప్రముఖ నటులు, అత్యుతన్నత స్థాయి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు. దేవీశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. సుస్మిత కొణిదెల కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా ఉన్నారు.

## ఆకట్టుకున్న జోడీ

రామ్‌చరణ్, ఎన్టీఆర్ కలిసి నటించిన పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ ఆర్‌ఆర్‌ఆర్.. ఇపుడు జపాన్ భాషల్లో విడుదల కానుంది.. ఈక్రమంలో మేకర్స్ జపాన్ రాజధాని టోక్యోలో పర్యటిస్తున్నారు. ఒకవైపు ప్రమోషన్లలోఉంటూనే మరోవైపు హాలిడే ట్రిప్‌న ఎంజాయ్ చేస్తున్నారు. కాగా చరణ్, ఉపాసనతో ఎన్టీఆర్, రాజ మౌళి కుటుంబాలు ఔటింగ్ డిన్నర్‌లతో సరదాగా గడుపుతున్నారు. ప్రతి విష యాన్ని ఇక్కడి మీడియా హైలెట్ చేస్తూ



వస్తోంది.. దీంతో ఆర్‌ఆర్‌ఆర్‌కు కావాల్సి నంత పబ్లిసిటీ వచ్చేస్తోందని అంటు న్నారు. వీరిద్దరూ కలిసి ఉన్న ఫొటో లను కొన్నింటిని దర్శకధీరుడు రాజమౌళి తన కెమెరాతోక్లిక్ మన్పిం చారు. ఇదే విషయాన్ని ఉపాసన తన ట్విట్టర్‌లో పోస్ట్‌చేశారు. 'తామిద్దరం కలిసి దిగిన ఫొటోను రాజమౌళి స్వయంగా క్లిక్ చేశారని, ఈ ఫొటో తమకు మెమో రబుల్ చిత్రంగా ఉంటుందని ఉపాసన పేర్కొన్నారు. దీంతోపాటు విత్ లవ్ ఫ్రం టోక్యో' అంటూ లవ్ సింబల్‌తో ఆర్‌ఆర్‌ఆర్ జపాన్ హ్యాష్‌టాగ్ చేస్తూ పోస్ట్‌చేశారామె.

## 'హరహర మహదేవ్'

పాన్‌ఇండియన్ సినిమాగా హరహర మహదేవ్ అన్ని భాషల్లో విడుదల కానుంది. ఈక్రమలో ఈమూవీ తెలుగు పోస్టర్‌ను హైదరాబాద్‌లో కింగ్ అక్కినేని నాగార్జున విడుదల చేశారు. జీస్టూడియోస్ తెరకెక్కిస్తోంది. ఇప్ప టికే టీజర్, ట్రైలర్‌కుమంచి స్పందన వచ్చింది.. ఇందులోశివాజీ మహరాజ్ పాత్రలో సుబోధ్ భావే బాజీ ప్రభు దేశ్‌పాండే పాత్రలో శరత్ కేల్కర్ నటిస్తున్నారు. ఈచ్తిరం కోసం ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరాఠీలో తెరకెక్కించిన ఈచిత్రం తొలిసారిగా వివిధ భాషల్లో విడుదల చేస్తున్నారు.. దేశవ్యాప్తంగా ఈచిత్రాన్ని ఐదు భాషల్లో విడుదలచేస్తున్నారు. నాగార్జున మాట్లాడుతూ, ఈచిత్రం పోస్టర్‌ను విడుదల చేయటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చత్రపతి శివాజీ మహరాజ్ గురించి చిన్నపుడు చదువుకున్నానని, ఈ కథను ఇపుడు తెలుగుప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నందుకు తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఆయనే కథనే కాకుండా శివాజీమహరాజ్ స్నేహితుడైన



బాజీ ప్రభు దేశ్ పాండే కథను కూడ చూపించబోతున్నారని అన్నారు. ఈసినిమాకోసం తాను కూడ ఆతృతగా ఎదురుచూస్తున్నానని అన్నారు. జీస్టూడియోస్ శ్రీ గణేష్ మార్కెటింగ్ ఫిల్మ్ప్ సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రానికి అబిజిత్ దేశ్‌పాండే దర్శకత్వం వహిస్తున్నారు. అక్టోబర్ 25న ఈచిత్రాన్ని విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

## పోలీసుల సవాళ్లు, కష్టాల 'సంఘర్షణ'



పోలీసు డ్యూటీ అనేది కేవలం ఉద్యోగం మాత్రమే కాదు. అది ఒక సామాజిక బాధ్యత అని నమ్మి. తమ కుటుంబాలతో గడిపే సమయం లేకున్నా సరే సమాజ సేవలో నిమగ్నమై తమ విధులను నిర్వర్తించే పోలీ సులు ఎందరో ఉన్నారు. అంతేకాదు పోలీసులు తమ విధుల్లో శారీరకంగానే మానసికంగా కూడ చాలా ఒత్తిడికి గురవుతారు. కార్యనిర్వహణలో భాగంగా పోలీసు లు ఎదుర్కొనే సవాళ్లు, వాళ్లు పడుతున్న సంఘర్షణల ఆధారంగా తెలుగులో పూర్తిస్థాయిలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సంఘర్షణ'. పోలీసు అమరవీరులు దినోత్సవం పురస్కరించుకుని ఈచిత్రంలోని టైటిల్ సాంగ్‌ను ప్రముఖ దర్శక, నిర్మాత సానా యాదిరెడ్డి స్వయంగా విడుదల చేశారు. ఈసినిమా ద్వారా పోలీసులు ప్రజలకు మరింత దగ్గరవుతారని అన్నారు కాగా ఈచిత్రాన్ని తెరకెక్కించటానికి స్వయంగా ఓ పోలీసు వి.సిద్ధార్థ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించటం విశేషం.. ఫరెవర్ ఫెంటాస్టిక్ ఫిలిం బ్యానర్‌పై ఎస్‌కె కాజా పాషా సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి ఈదులకంటి చిరంజీవి గౌడ్‌నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమాతో విజయ్‌కుమార్, రమ్య, మధు, రవి తదితరులు నూతన నటీనటులుగా పరిచయం అవుతున్నారు. వరికుప్పల యాదగిరి సంగీతం అందిస్తున్నారు. హరి రామకృష్ణ, ప్రవీణ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు.

## స్వేచ్ఛ, పూర్తి మద్దతు ఇచ్చే వ్యక్తితోనే..



'అతిలోకసుందరి' శ్రీదేవి కూతరు జాన్వీకపూర్... తన తల్లి గురించి ఆసక్తి కరమైన వ్యా ఖ్యలు చేసింది. తన తల్లిదండ్రుల బాండింగ్ గురించి ప్రధానంగా చెప్పుకొచ్చింది. తాను ప్రేమించే వ్యక్తి, పెళ్లి చేసుకోవాలి అనుకుం టున్న వ్యక్తి తప్పకుండా తనకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని కోరుకుం టున్నట్టు తెలిపింది.. నా తల్లి ఏ పనిచేసినా కూడ ఆమెకు మద్దతు గా నాన్నగారు ఉన్నారు. ఆమెకు ప్రతి విషయంలో మద్దతుగా నిలవటం వల్లే ఆమె తాను అనుకున్నట్టు జీవించ గలిగారని పేర్కొంది. కాగా తను కూడ అలాంటి స్వేచ్ఛ ఇచ్చి, ప్రతి విషయం లోనూ మద్దతు ఇచ్చే వ్యక్తిని పెళ్లిచేసు కోవాలని కోరుకుం టున్నట్టు తెలిపింది. కెరీర్ పరంగాచూస్తే జాన్వీ ప్రస్తుతం హిందీలో పలు సినిమాలు చేస్తోంది. కాగా వచ్చే ఏడాది అయినా తెలుగులో ఆమె చేస్తుందని అభి మానులు ఆశగా వెయిట్ చేస్తున్నారు.

## ఆయన పట్ల ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటా



**హీరో కార్తీ, అభిమన్యుడు ఫేమ్ దర్శకుడు పిఎస్ మిత్రన్ కాంబినేషన్‌లో ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్.లక్ష్మణ్‌కుమార్ నిర్మిస్తున్న చిత్రం సర్దార్.. యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొంది, శుక్రవారం విడుదలైన సంచలన విజయం అందుకుంది.. ఈచిత్రంలో రాశీఖన్నా, రజిషా విజయన్ హీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రం తెలుగు, తమిళ భాషల్లో విడులైంది.. కింగ్ అక్కినేని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్ ఈసినిమాను తెలుగు రాష్ట్రాలోలన భారీగా విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా హీరో కార్తీ మీడియాతో మాట్లాడారు.**

**పొన్నియిన్ సెల్వన్‌తో బ్లాక్‌బస్టర్ అందుకుని కొద్దిగ్యాప్ తర్వాత ఈసినిమా చేశారు. ఎలా అన్పిస్తోంది?**

పొన్నియిన్ సెల్వన్ సమ్మర్‌కి రావాలి.. కొంచెం ఆలస్యంగా వచ్చినా గొప్ప విజయాన్ని అందుకుంది. దాని తర్వాత ఒక సినిమా తీసుకురావాలని కచ్చితంగా కొత్తగా స్పెషల్‌గా ఉండాలని అలా ఇండియన్ స్పై థ్రిల్లర్‌గా సర్దార్‌ను తీసుకొచ్చాంది.. ఇందులో మొదటిసారి తండ్రీ కొడుకులుగా నటించాను. కథ ప్రకారం చాలా గెటప్స్ ఉంటాయి.. ఇప్పటి వరకు నేర్చుకున్నది ఒక పరీక్షలా ఉంది (నవ్వుతూ).. ఒక గ్రామంలో పెరిగిన రంగస్థల నటుడు గూఢచారిగా మారి ఏంచేశాడనేది దర్శకుడు అద్భుతంగా చూపించారు.. 1980లో జరిగే కథ.. ఆ ప్రపంచాన్ని చాలా వండం ఫుల్‌గా తీశారు.. ఈసినిమా కోసం చాలా పరిశోధన చేశ్వారు. మిత్రన్ అభిమన్యుడులో డిజిటల్ క్రైమ్ వరల్డ్‌ను చూపించారు. అది చాలా కొత్తగా షాకింగ్‌గా అన్పించింది కూడ.. సర్దార్‌లో కూడ చాలా ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి. ట్రైలర్‌లో ఒక ఫైల్ మిస్సింగ్ గురించి చూపించాం కదా.. అందులో మనం బ్రతకటానికి కొన్ని ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. సర్దార్ కథ వినకముందు దాని గురించి ఆలోచన లేదు.. ఈ సినిమా చూసిన తర్వాత కొన్ని మామూలు అలవాట్లు మార్చుకుంటారనే నమ్మకం ఉంది.

**తండ్రి పాత్ర కోసం ఎలా ప్రిపేర్ అయ్యారు?**

60 ఏళ్లలో శరీరంలో ఎలాంటి మార్పులు వస్తాయని మా నాన్న గారిని అడిగాను.. అయితే ఆయనకు యోగా అలవాటు ఉంది. దాని వలన ఆయన శరీరంలో ఎలాంటి మార్పులు లేవు.. నాజర్‌గారిని అడిగాను. మెట్లు ఎక్కటం కష్టంలో కొంచెం ఇబ్బంది , అలాగే మాట్లాడినపుడు నోటి ఎక్కువ గాలి వస్తుందని కొన్ని విషయాలు చెప్పారు. గెటప్ వేసుకుంటే ఓల్డ్ మ్యాన్ లా కన్పించవచ్చు. కానీ సర్దార్ యాక్షన్ కూడ చేయాలి.. సర్దార్‌కి పోలీసు పాత్రలకు మధ్య స్పష్టమైన తేడా చూపించాలి.. ఈ సినిమాను చాలా ఎంజాయ్ చస్తూ చేశా.. ఖైదీ సినిమా చేసినపుడు ఒక హాలీవుడ్ సినిమాకు ధీటుగా ఉండాలని తీశాం.. సర్దార్‌ను కూడ అలా ఒక హాలీవుడ్ మూవీలా ప్రెజెంట్ చేశాం.. నా కెరీర్‌లో ఇది సవాల్‌తో కూడిన పాత్ర. కెమెరామెన్ జార్జ్ కొత్త ప్రపంచం చూపించారు. 1980 వరల్డ్‌ని సృష్టించారు..

**సర్దార్‌కథ యదార్ధ సంఘటనల స్ఫూర్తి ఆధారంగా ఉంటుందా?**

సర్దార్ పాత్ర రియల్ క్యారెక్టర్ స్ఫూర్తితో డిజైన్ చేశారు. ఇక్కడ పుట్టిన ఒక రంగస్థళ నటుడు పాకిస్తాన్‌లో జనరల్‌గా పనిచేశారు. దీని స్ఫూర్తిగా సర్దార్ కథను రాశారు.

**ఫ్యామిలీ ఆడియెన్స్‌కు కూడ నచ్చుతుందా?**

ఇది అందరికీ నచ్చే సినిమా.. దీపావళికి కుటుంబం అంతా కలిసి ఎంజాయ్ చేయొచ్చు.. ఇందులో లైలా పాత్రకి ఒక కొడుకు ఉంటాడు.. ఆ పాత్రలో చాలా హ్యూమర్ ఉంటుంది. స్పై వరల్డ్‌ని నమ్మేలా చేసి పాత్రది.. సర్దార్ లాంటి చిత్రాలు అరుదుగా వస్తుంటాయి.. అందరూ చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది.

**సర్దార్ లాంటి సినిమాకు పాన్ ఇండియా అవకాశం ఉంది కదా?**

అవును. యూనివర్సల్ అప్పీల్ ఉన్న సినిమా ఇది. ఈసినిమాలోవిలన్‌గా నటించిన చుంకీపాండేగారు మొదటిరోజు నుంచి ఇది పాన్‌ఇండియా సినిమా అనే చెబుతున్నారు. ఇపుడు హిందీలోకొన్ని సినిమాలు విడుదలకు రెడీగా ఉన్నాయి. ఒక వారం తర్వాత బాలీవుడ్‌లో విడుదల చేయాలనే ఆలోచన ఉంది..

**తెలుగులో నేరుగా ఎపుడు సినిమా చేస్తున్నారు?**

కొన్ని కథలు వింటున్నాను.. నిజానికి తెలుగు నాకు వేరే పరిశ్రమ అనుకోను.. ఇది నా సొంత ఇల్లు. అమ్మ ఇంటి నుంచి పిన్ని ఇంటికి వచ్చినట్టే ఉంటుంది (నవ్వుతూ)

**ఈచిత్రాన్ని తెలుగులో నాగార్జున విడుదల చేశారు కదా ఎలా అన్పించింది?**

నాగార్జున అన్నయ్య ఉంటే చాలా హాయిగా ఉంటుంది. సినిమాకు కావాల్సిన అన్నీ ఆయనే చూసుకుంటారు. నన్ను చాలా ప్రేమిస్తారు. ట్రైలర్ చూసి చాలా ప్రామిసింగ్‌గా ఉన్నావ్ అని మెసేజ్ పెట్టారు. ఆయన పట్ల ఎపుడూ కృతజ్ఞతతో ఉంటాను.

**ఈచిత్రం పట్ల మీ సోదరుడు సూర్య ఎలా స్పందించారు?**

అన్నయ్య ట్రైలర్ చూసి చాలా సర్‌ప్రైజ్ అయ్యారు. చాలా పెద్ద సినిమా బలమైన కంటెంట్ ఉన్న సినిమాలా అన్పిస్తోందని చెప్పారు.

**ఖైదీ 2 ఎపుడు?**

విక్రమ్ తర్వాత దీనిపై మరిన్ని అంచనాలు పెరిగాయి. త్వరలోనే చేస్తాం.

## స్టైలిష్ లుక్‌లో 'యంగ్ టైగర్'

యంగ్ టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్, దర్శకుడు రాజమౌళి ఈ ముగ్గురూ కలిసి వారుచేసిన ఆర్‌ఆర్‌ఆర్ మూవీ జపాన్ వెర్షన్ రిలీజ్ కోసం అక్కడకు వెళ్లిన సంగతి తెలిసిందే. కాగా వీరిపై అంతులేని ప్రేమతో మంచి స్వాగతం దక్కింది వీరికి.. రెండో



రోజుకూడ బిజీగా ఉన్నారు. అయితే తాజాగా శుక్రవారం యంగ్ టైగర్‌ఎన్టీఆర్ తన మరో స్టైలిష్ లుక్స్‌తో అభిమాను లకు షేర్ చేసుకున్నారు. గాగుల్స్, టీ షర్ట్‌తో మంచి సూపర్ స్టైలిష్‌గా ఉన్నా రు. అంతేకాదు స్లిమ్‌గా కూడ కన్పిస్తు న్నారాయన.. దీంతో తారక్ షేర్ చేసిన ఫొటోలు అభిమానుల్లో ఆనందం నిం పారు. అంతేకాదు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి..ప్రస్తుతం ఆయన జపాన్‌లో ఆర్‌ఆర్‌ఆర్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు.అవిపూర్తయ్యాక ఇక్కడకు వచ్చిన తదుపరి ప్రాజెక్టుల్లో షూటింగ్‌కు హాజరుకానున్నారు.

## 'లెహరాయి' నుంచి పాట


ఎస్ఎల్ఎస్ మూవీస్ నిర్మాణ సంస్థలో రంజిత్, సౌమ్య మీనన్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కు తున్న చిత్రం లెహరాయి.. రామకృష్ణ పరమహంస దర్శకుడిగా పరిచయం అవు తున్నారు.. మద్దిరెడ్డి శ్రీనివాస్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో ధర్మపురి ఫేం గగన్ విహారి, రావు రమేష్, సీనియర్ నరేష్, ఆలీ నటిస్తున్నారు ఈచిత్రం టైటిల్ చాలా ఫేమస్ అయ్యింది..



టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి నువ్వు వందసార్లు వద్దన్న. అనే మరో పాటను విడుదల చేశారు. హరిచరణ్ ఆలపించారు. ఘంటాడి కృష్ణ సంగీతం అందిస్తు న్నారు. మంచి ఫీల్ ఉన్న కథతో ఈచిత్రం రాబోతోంది. త్వరలో రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

vaartha.com

## 'ధమాకా' మాస్ క్రాకర్!



మాస్ మహారాజా రవితేజ హీరోగా యంగ్ టాలెంటెడ్ హీరోయిన్ శ్రీలీల జోడీగా నటిస్తున్న చిత్రం ధమాకా.. ప్రముఖ దర్శకుడు త్రినాధరావు నక్కిన తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం వేగవంతంగా షూటిం గ్ జరుపుకుంటోంది.. రిలీజ్‌కు రెడీ అవుతోంది.. కాగాఈచిత్రం నుంచి మేకర్స్ శుక్రవారం నూతనంగా ఓ మాస్ క్రాకర్ బ్లాస్ట్‌గా సినిమా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటిం చారు.. ఈ టీజర్ అయితే మళ్లీ రవితేజ కెరీర్‌లో ఓ సాలిడ్ కంబ్యాక్‌గా నిలిచేలా ఉంటుందని అన్పిస్తోది. తన మార్క్ మాస్ డైలాగులు, ఫైట్స్‌తో సాలిడ్‌గా కన్పిం చారు.. టీజర్‌లో తన కామెడీ టైమింగ్ కూడ మళ్లీ చాన్నాళ్లకు కన్పిస్తోంది. రవితేజ ఇందులో రెండు డిఫరెంట్ లుక్స్‌లో అలరించనున్నారు. ఒకట పక్కా మాస్‌గా మరొకటి మంచి స్టైలి ష్, క్లాసిక్‌గా కన్పిస్తు న్నారు.. దీపావళికి రవితేజ అభిమా నులకు ఈ టీజర్ మంచి ట్రీట్ ఇచ్చిందనే టాక్ విన్పిస్తోంది.

## ఓటిటి కబుర్లు

### ముందుగానే రాబోతున్న స్వాతిముత్యం




యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో బెల్లంకొండ గణేష్ , ప్రముఖ నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడు అనే విషయం తెలిసిందే..మరో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తమ్ముడు కూడ.. కాగా బెల్లంకొండ గణేష్ తొలిసారిగా హీరోగా నటించిన చిత్రం 'స్వాతిముత్యం'.. ఈచిత్రానికి లక్ష్మణ్ కె.కృష్ణ దర్శకత్వం వహించారు. ఈచిత్రంలో యంగ్ హీరోయిన్ వర్షబొల్లమ్మ హీరోయిన్‌గా మెప్పించింది.అప్పట్లో అక్టోబర్ 28నుంచి స్ట్రీమింగ్ కానుంది ప్రకటించారు. కానీ ఇపుడు మేకర్స్ ఆ డేట్‌కుముందుగానే స్ట్రీమింగ్ అవుతుందని ప్రకటించారు. తాజాగా అక్టోబర్ 24 నుంచి స్ట్రీమింగ్‌కు రాబోతోందని కన్ఫర్మ్‌చేశారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించిన ఈచిత్రానికి మహతిసాగర్ సంగీతం అందించారు.

# కళాకారుల ఆర్థిక పరిపుష్టికి అండగా..



చిత్రకారిణిగా ఎదగాలని కలగన్నారు. మదిలో ఎన్నో వినూత్న ఆలోచనల్ని పోగుచేసుకున్నారు. కానీ సరైన ప్రోత్సాహం అందేలదామెకు. అయినా అక్కడితో ఆగలేదు. తనలాంటి పరిస్థితి వేరొకరికి రాకూడదని.. కళాకారుల్ని ప్రోత్సహించే వేదికను ఆవిష్కరించారు. శరణ్ అప్పారావు. 'అప్పారావు గ్యాలరీస్'తో కళల అభివృద్ధికీ, కళాకారుల ఆర్థిక పరిపుష్టతకు అండగా నిలుస్తోన్న శరణ్‌ని గూర్చి తెలుసుకుందాం..

మాది ఉయ్యూరు జమిందార్ల కుటుంబం మద్రాస్ ప్రెసిడెన్సీ ఉన్నప్పుడే తాతయ్యా వాళ్లు చెన్నైలో స్థిరపడ్డారు. విజయవాడలో బంధువులు ఉన్నారు. నాన్న ఎం.వి.జి. అప్పారావు. దేశం మెచ్చిన టెన్నిస్ ఆటగాడు వింబుల్డన్‌లోనూ ఆడారు. ఆయనకు, తాతయ్యకీ చిత్రకళలంటే ఇష్టం. వాళ్ల నుంచి నాకూ అది పరిచయమైంది. నేనైతే ఆధునిక చిత్రకళ పరంగా ఏదైనా సాధించాలని తపనపడేదాన్ని. నాకు 16 ఏళ్లప్పుడు నాన్న చనిపోయారు. తర్వాత అమ్మ సునీత నన్ను ప్రోత్సహించారు. చెన్నై స్టెల్లా మేరీ కాలేజీలో ఫైన్‌ఆర్ట్స్ చేశా. కళాకారిణిగా నా ఆలోచనలకు మరింత విస్తృతి ఉండాలని హార్వర్ట్, ప్యారిస్‌లోని ఈఎన్‌ఎస్ఇసి యూనివర్సిటీ, వాషింగ్టన్ డిసిలో పలు కోర్సులు చేశాను. చెన్నై తిరిగొచ్చి చిత్రకారిణిగా కెరియర్ మొదలుపెట్టా. వాషింగ్టన్ డిసిలో పలు కోర్సులు చేశాను. చెన్నై తిరిగొచ్చి చిత్రకారిణిగా కెరియర్ మొదలుపెట్టా, ఆర్ట్ అంటే.. చేత్తో గీసేదొక్కటే కాదు.. ఆకృతులతో, వస్తువులతో, వివిధ రకాలుగా దాన్ని ప్రదర్శించొచ్చు. నేను కుండల్ని వినూత్న రీతిలో కళాత్మకంగా అమర్చేదాన్ని. కానీ అప్పట్లో వాటిని ప్రోత్సహించే వేదికలు చెన్నైలో లేకపోవడంతో గుర్తింపు, ఆదాయం రెండూ లేవు. ఈ కెరియర్‌కు సరిపోతానా అనే సందేహం మొదలైంది. ఆఆలోచనల్లోంచే.. 'నాకు దక్కని ప్రోత్సాహాన్ని నేనే ఇతరులకు ఎందుక్వికూడదూ' అనుకున్నా. అలా 1983లో చెన్నైలో నాన్న పేరుతో 'అప్పారావు ఆర్ట్‌గ్యాలరీస్' మొదలుపెట్టా. నాకప్పుడు 20 ఏళ్లుంటాయి. నా ఆనందం అంతా ఇంతా కాదు. కుటుంబ సహకారం తీసుకోకుండానే ఇది చేయగలిగా. దీనికి పెద్ద మొత్తంలో పెట్టుబడి అవసరం. గ్రిండ్లేస్ బ్యాంక్‌ను సంప్రదిస్తే అతి కష్టమ్మీద వాళ్లు అంగీకరించారు. ఆర్ట్ గ్యాలరీకి రుణాలివ్వడం దేశంలో అదే తొలిసారనుకుంటా. తొలి రెండేళ్లు చెన్నైలోనే పలువురు కళాకారుల్ని ఆహ్వానించి ప్రదర్శనలిచ్చా. సామన్యులూ పెద్ద ఎత్తున వచ్చేవారు. ప్రజాదరణ నా ఉత్సాహాన్ని పెంచింది. దాంతో ఆర్ట్‌గ్యాలరీస్ నిర్వాహకురాలిగా మారిపోయా.

**వందల ప్రదర్శనలు...** తర్వాత ఢిల్లీ, నోయిడాల్లోనూ ఆర్ట్ గ్యాలరీస్ తెరిచా. వీటిని చాలా ప్రత్యేకంగా డిజైన్ చేశా. కళాకారులు తమ కళను పెయింటింగ్, డ్రాయింగ్‌తో పాటు వివిధ ఆకృతులు, వస్తువులు, స్వతహాగా మలిచిన బొమ్మలు, కాగితాలు, వివిధ రకాల లోహాలు, అచ్చులు.. ఇలా వేటితోనైనా ప్రదర్శించే స్వేచ్ఛనిస్తా. కొన్నిసార్లు థీమ్‌లతో నిర్వహిస్తాం. ఈ మధ్య చదువుకు ముడిపెట్టి జామెట్రీ, హిస్టరీ లాంటివీ చేశాం. గ్యాలరీల బయటా వందల ప్రదర్శనలు ఏర్పాటుచేశాం. లండన్, ప్యారిస్, న్యూయార్క్.. నగరాల్లో నేను ఏర్పాటుచేసిన ప్రదర్శనల్లో భారతీయ కళాకారుల సృజనలకు అద్భుత ఆదరణ దక్కింది. మా గ్యాలరీల ద్వారా వందలమంది కళాకారుల ప్రతిభ జనాలకు చేరువైంది. వారిలో తెలుగు వాళ్లూ ఉన్నారు. అమెరికాలో స్థిరపడిన సంగీతారెడ్డి, వైజాగ్‌కు చెందిన దివ్యా చిన్ని, సంజీవరావు, శ్రీనివాసరెడ్డి.. ఇలా ఎంతోమంది మాతో కలసి పనిచేస్తున్నారు. కళాకారిణిగా ఉన్నా కళకు ఇంత ఖ్యాతి తెచ్చేదాన్ని కాదేమో. ప్రదర్శనలతోపాటు అమ్మకాలూ చేపడతాం. అమ్మగా వచ్చిన మొత్తంలో కొంత మాకు అందుతుంది. బొమ్మలతో ఏం వ్యాపారం ఉంటుంది. అనుకుంటున్నారా.. ఏటా అమ్మకాలు రూ.కోట్లలోనే జరుగుతున్నాయి. కళలకు ప్రాచుర్యం పెంచడానికి కళాకారులతో పరిచయ కార్యక్రమాలూ నిర్వహిస్తాం. యువతకు చేరువకావడానికి ఇప్పుడు ఆన్‌లైన్లో, ప్రత్యేకించి సామాజిక మాధ్యమాల్లో కళాకారుల కళాఖండాల్ని ప్రదర్శిస్తున్నాం. ఈ రంగంలోకి మహిళల రాక బాగా పెరిగింది. వారెంతో సాహసోపేత కళల్ని ప్రదర్శిస్తున్నారు. వారిలో ధైర్యం, లక్ష్యంపై కసి కనిపిస్తోంది. ఇదే ఎన్నో వినూత్న కళాఖండాల్ని ప్రజలముందుకు తెప్పిస్తోంది. మహిళగా నాకిది సంతృప్తినిచ్చిన అంశం. ❑

# పిల్లలు మనకు జీవిత పాఠమే!



పిల్లలే మనకు మార్గదర్శకాలు పిల్లలు తల్లిదండ్రులను చూసే అన్ని విషయాలు నేర్చుకుంటారు. కానీ మనం కూడా వాళ్ల నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలానే ఉన్నాయి.

వారిలో ఉండే అమాయకత్వం, కల్మషం లేని నవ్వు ప్రతిదీ మనకు నిత్య జీవిత పాఠమే! పరిచయం లేని వ్యక్తులను చూసిన సరే కల్మషం లేకుండా నవ్వేస్తారు. అలాంటి స్పందనే ఎదుటి వాళ్ల నుంచి వస్తుంది. అంతేగానీ, నవ్వే ముందు ఎందుకు నవ్వాలి అనే ప్రశ్న వాళ్లకుండదు. ఇది మనకు వర్తిస్తుంది. మన ఇంటిపక్కో, బస్సులో పక్కసీటు లోనో, ఉద్యోగంలోనో, కొత్త వాళ్లతోనో మాట్లాడాలా వద్దా మాట్లాడితే ఏమనుకుంటారో, ఎలా పకరరించాలి. ఇలా సవాలక్ష ప్రశ్నలు వేసుకోకుండా ఒకసారి నవ్వేస్తే చాలు. స్నేహం మొదలవుతుంది. పిల్లలకు ఒక వస్తువునో, జంతువునో చూస్తే భయపడాలన్న విషయం మనం చెప్పేదాకా తెలీదు. మనమే అది బూచి అంటూ చెప్పి భయపెడతాం. మనం ఇలా పూర్తిగా దేనికీ భయపడకుండా ఉండాలని కాదు కానీ అన్నింటినీ విపరీతంగా ఆలోచించడం మానుకోవాలి. వయసు పెరిగే కొద్ది తిరస్కరణాల భయం, ఓటమి లాంటి ఆలోచనలు మెదడులో నాటుకుపో తాయి. వీటిని అదుపులో పెట్టుకోవటానికి ప్రయత్నించాలి. నవ్వడం, ఆడుకోవడం, పాడటం, చిన్నప్పుడు అందరం చేసేవే. కానీ పెద్దయ్యాక మెచ్యూరిటీ పేరుతో అవన్నీ మరిచిపోతాం. అయితే సమయానికి, సందర్భానికి అనుగుణంగా అలా ఉండటం తప్పుకాదు. కానీ పూర్తిగా మన జీవితం నుంచి వేరు చేయకుండా ప్రతిక్షణం ఆనందంగా గడిపేలా చూసుకోవాలి. ఒక వయసు రాగానే మనం ప్రశ్నించే తత్వం మరిచిపోతాం. కానీ పిల్లల్లా మన సందేహాలను ఎప్పటి కప్పుడు నివృత్తి చేసుకోవాలి. ●







# దీపాలకు.. రంగోలి జత



దీపావళికి రంగులు, పూలతో ముగ్గులు వేసి, వాటి మధ్య దీపాలనుంచి మురిసిపోతాం. కాస్త శ్రమతో కూడుకున్నదే కదూ! ఆ పనీ ఇప్పుడు తేలికైపోయింది. వస్త్రాలు, చెక్క, వివిధ లోహాలతో చేసిన ఇన్‌స్టంట్ ముగ్గులు దీపాలు పెట్టుకునేలా దొరుకుతున్నాయి. గదిమూలలు, టీపాయ్, ముంగిలి. ఏ చోటికైనా సరిపోయేలా తయారు చేస్తున్నారు. ఓ సారి చూసేయండి. బాగున్నాయి కదా. ఏది మీకు సరైనదో ఎంచుకోవడమే తరువాయి.











**చెలి చిట్కా**



ఎంత ముచ్చటపడి చేయించుకున్నా.. కప్‌బోర్డులు కొద్ది కాలానికే కళ తప్పినట్లుగా తయారవుతాయి కదా! ఒక గిన్నెలో కొబ్బరి నూనె తీసుకుని, వస్త్ర తో తుడవండి. మళ్లీ కొత్తవాటిలా మెరిసి పోతాయి. ❑

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో గుండె జబ్బులు



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

ప్రపంచ వ్యాప్తంగా 48.9 మిలియన్ల పిల్లలు గుండె జబ్బులతో బాధపడుతు న్నారని అంచనా అంటే వీరి జనాభా1% వుందన్నమాట. ప్రతి వెయ్యి మందిలో ఒకరు గుండె జబ్బులతో పుడుతున్నారు. ఇండియాలో 2 లక్షల మంది అంటే వందకు ఒకరు గుండె జబ్బులతో బాధపడుతున్నారు. 1875లో రోకిటాన్సీ అనే వైద్యుడు పిల్లల్లో గుండెజబ్బుల్ని గురించి వివరించడమైనది.

**కారణాలు : జన్యులోపాలు :** డీన్ సిండ్రోమ్, టర్నర్ సిండ్రోమ్, మర్ఫాన్ సిండ్రోమ్ వంటి అనేక జన్యులోపాలున్న వారిలో ఈ పరిస్థితి ఎదురవుతుంది. 10-15% మందిలో వీరికా చరిత్ర ఉంటుంది. ముఖ్యంగా రెండవ సంతానానికి రెస్క్ ఎక్కువ. 30 రకాల జన్యులోపాల్లో ఈ సమస్య ఉంటుంది.

**పర్యావరణ లోపాలు:** ఎరువులు, స్మోకింగ్, డ్రగ్స్ వాడకం, ఆల్కహాల్ త్రాగడం, కాలుష్యం, హానికారక, రసాయనికాలికల గురికావడం, బి.పి. షుగర్, కొలెస్ట్రాల్, మందులవాడకం మొదలైనవి.

**తల్లిలో లోపాలు:** స్థూలకాయం, భౌతిక శ్రమ లేకపోవడం, గర్భనిరోధక మాత్రలు, దీర్ఘ కాలిక వ్యాధులకి మందులు స్టిరాయిడ్స్ వాడడం, హార్మోన్ల మాత్రలు, అంటువ్యాధులు, మేనరికాలు, విటమిన్ల లోపా లు ముఖ్యమైనది. దాదాపు 50 రకాల గుండె జబ్బులు ప్రస్ఫుటంటా పిల్లల్లోకన్పిస్తాయి.




**రకాలు: 1.** సెప్టల్ డిఫెక్ట్స్: గుండె కుడి ఎడమ గదుల్ని వేరుచేసే కండరం తాలుకూ గోడను సెప్టమ్ అంటారు. రంధ్రంతో ఉంటే గుండె ఎడమ వెనుక భాగం నుండి రక్తం కుడి భాగంలోకి వస్తుంది (4.5%)

**ఇవి మళ్లీ రెండు రకాలు.**

**ఎ. ఎఎస్‌డిఒ:** గుండెలో రెండుకర్ణకల మధ్యగల గోడలో లోపం, కుడి, ఎడమ కర్ణికకు మధ్యగల రంధ్రం వల్ల ఒత్తిడి గుండెకు ఎడమ వైపు ఎక్కువగా ఉంటుంది. 40% మందిలో ఈ రంధ్రం రెండు సంవత్సరాలకి మూసుకొనిపోతుంది. దీని వల్ల ఊపిరి తిత్తులకు సరఫరా అయ్యే రక్త ప్రసరణపై ఒత్తిడి పెరుగుతుంది. ఎదుకంటే ఈ రంధ్రం ద్వారా ఎడమ నుండి కుడికి రక్తం ప్రవహిస్తుంది.


**బి. విఎస్‌డి:** వెంట్రిక్యులార్ సెప్టల్ డిఫెక్ట్ గుండె క్రింది గదుల్ని వేరు చేస్తుంది. దీనివల్ల కుడి ఎడమ జఠరికల పై ఒత్తిడి పెరిగి గుండె పరిమాణం పెరుగుతుంది. చిన్న రధ్రం వల్ల దుష్ప్రభావం ఉండదు. పెద్దగా వుంటే శస్త్ర చికిత్స అవసరమవుతుంది. ఇది 4 సంవత్సరాల లోపు మూసుకొని పోతుంది. సయమానోసిస్ రకాన్ని బట్టి వ్యాధుల్ని సయానోటిక్ గుండె జబ్బులు (శరీరం నీలి రంగుగా మారడం) నాన్ సయానోటిక్ గుండె జబ్బులు అని అంటారు.

# అవతార మూర్తిత్వం



**నదీనదాలు, పర్వతాలు** ఉన్నంత కాలంల రామాయణ గాథ సమస్త లోకాలలోను నిలిచి ఉంటుంది. కీర్తింప బడుతూ ఉంటుంది. రామాయణం అందించిన మహెూత్కృష్ట సందేశం మానవాళికి అనుక్షణం అవిచ్ఛిన్నంగా అందుతూనే ఉంటుంది. మాటలలో, చేతలలో, నడకలలో, నడతలో, చర్యలో, ప్రతి చర్యలో, ప్రతీ చర్యలో అణువణువునా, అడుగుడుగునా తన జీవితంలో మహూన్నతమైన మానవ ధర్మాలను ఆచరించి చూపిన అవతార మూర్తి శ్రీరామచంద్రుడు. రామనామం ఎంతో విశిష్టమైనది. ఉత్కృష్టమైనది అని చెబుతారు. నామనామం విశిష్టతీ గూర్చి చెబుతూ 'శబరి ఎంగిలి గంగ తానమాడిన పేరు. హనుమ ఎదలో భక్తి ఇనుమడించిన పేరు.' అని కవితాత్మకంగా చెబుతారు వేటూరి సుందర రామమూర్తి. 'రామో విగ్రహాన్ ధర్మ.' ధర్మం అనేది విగ్రహ ఆకారం పొందితే, ఆ ఆకారం పేరు శ్రీ రాముడు. అయితే 'ధర్మం అంటే ఏమిటి? ఏది ధర్మం?' అనే ప్రశ్నలు మనక కలుగుతాయి. ఇతరులు ఏది చెసినట్లయితే నీకు కష్టం అవుతుందో, అపకారం అవుతుందో, అది నువ్వు యితరులకు చేయక పోవడమే ధర్మం.ఇతరులు నీకేది చేస్తే సంతోషం అవుతుందో, ఉపకారం అవుతుందో, నువ్వు యితరుకలు అదే చేయటం ధర్మం. అందుకే 'శ్రీరాముడు చేసిందంతా ధర్మం. శ్రీరాముడు చేయనిది అధర్మం.' అనంటారో మహనీయుడు. ఓ గురువు వద్దకు ఓ శిష్యుడు వచ్చేడు. 'నాకు మంచివాడుగా, ధర్మ పరునిగా మారిపోవాలని ఉంది. ఉపాయం చెప్పండి.' అని అడిగేడు. 'అదేమంత కష్టమైన పనేమీ కాదు. సులభమైనదే. దానికోసం నువ్వో పనిచేయాలి. ఈ క్షణం నుంచి నువ్వు. శ్రీరామచంద్రుడివి అయిపో' అని సలహా ఇచ్చేరు గురువుగారు. చాలా సులభమైనదిగా కనిపించినా, అనిపించినా, శ్రీరామునిలా మారి పోవటం ఆచరణలో ఎంతకష్టమైనదో, మాటలలో మనం చెప్పలేం. శ్రీరాముని కర్తవ్యదీక్ష. ఓ కొడుకుగా, ఓ భర్తగా, ఓ అన్నగా, ఓ చక్రవర్తిగా.. యిలా తాను ఏ పాత్రలో ఉంటే, ఆ కర్తవ్యాన్ని ఆదర్శప్రాయంగా నిర్వర్తించిన అద్వితీయ అనంత గుణ సంపన్నుడు శ్రీరాముడు. తన కర్తవ్యాన్ని మనిషి నిండు హృదయంతో, స్వచ్ఛంగా నిర్మలంలా నిబద్ధతతో నిర్వర్తించాలి అనే పాఠాన్ని తన జీవనం ద్వారా లోకానికి చాటిచెప్పిన అవతారమూర్తిత్వం శ్రీరామునిది. రామావతార 'అవతార మూర్తిత్వం' మన జీవితాలకు స్ఫూర్తివంతంకావాలి. దీప్తివంతం అవ్వాలి.

- రమాప్రసాద్ ఆదిభట్ల



**ఆధ్యాత్మికం**

# ఆనందాల వేళ.. ఆరోగ్యం జాగ్రత్త

పండగ నాడు తెల్లవారు జామునే మనకు పని మొదలు. పూజ, పిండి వంటలు అయ్యే సరికి ఆలస్యమవుతుంది. అందుకే వేడుక ఆనందం కంటే మన ముఖాల్లో అలసటే ఎక్కువగా కనిపిస్తుంది.



**అలా కాకూడదంటే..**

- మరుసటి రోజుకి అన్నీ సద్ధం చేసుకోవాలని ఆలస్యంగా పడుకుంటాం. ఉదయాన్నే త్వరగా లేస్తాం. నిద్రెక్కడ సరిపోతుంది? నిద్రలేమీ నీరసాన్ని తెస్తుంది. కాబట్టి, పనులన్నీ ముగించుకొని త్వరగా పడుకునేలా ప్లాన్ చేసుకోండి. గోరువెచ్చని నీటిలో ఎప్సమ్ సాల్ట్, నచ్చిన ఎసెన్షియల్ ఆయిల్ వేసుకొని పాదాలను ఉంచితే.. మనసు తేలికపడి త్వరగా నిద్రపడుతుంది.
- పూజ అయ్యే వరకూ మంచి నీళ్లనీ ముట్టుకోని వారెందరో! అది మంచి పద్ధతికాదు. ఉదయాన్నే కోరువెచ్చని నీటిలోనిమ్మరసం, కాస్త తేనె కలుపుకొని తాగితే శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. బ్లాక్ కాఫీ, గ్రీన్ టీ వంటివి తీసుకుంటే త్వరగా ఆకలనిపించదు. సత్తువా ఉంటుంది.
- ఆకలనిపిస్తే నోరు కట్టేసుకోద్దు. నీరసం ఆవరిస్తుంది. పనీ వేగంగా చేయలేం. గంటలపాటు ఖాళీ కడుపుతో ఉండి, ఒకేసారి సుష్టుగా భోజనం చేసినా అది నీర్ణవ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చాలాసార్లు గ్యాస్ పట్టేడం, అజీర్తి వంటివీ వస్తాయి. తిన్నదీ సరిగా అరగదు. పండ్లు, పండ్ల రసాలు. పాలు, నట్స్ వంటివి తీసుకుంటే గ్లూకోజ్ స్థాయులు పడిపోకుండా ఉంటాయి. శరీరానికి అవసరమైన మినరల్స్ కూడా అందుతాయి. ❑

# షీర్ కుర్మా

షీర్ కుర్మా లో.. క్యాలరీలు - 208, ప్రోటీన్-4.2 గ్రామ, ఫ్యాట్-5.85 గ్రా, కార్బోహైడ్రేట్లు - 36.65 గ్రా

**కావలసినవి :** షీర్ సేమ్యా - పావుకేజీ, నెయ్యి - 50 ఎం.ఎల్, పాలు- ఒక లీటరు, జీడిపప్పు-50గ్రా, యాలకులు-రెండు, పంచదార-150 గ్రా, ఖర్జురం-100గ్రా, ఎండుద్రాక్ష-50 గ్రా, పిస్తా- 50 గ్రా, కోవా-20గ్రా, సారపప్పు-50 గ్రా.

**తయారీ విధానం :** ముందుగా సేమ్యాను వేగించి పక్కన పెట్టుకోవాలి. డ్రై ఫ్రూట్స్‌ను ముక్కలుగా కట్ చేసుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి కొద్దిగా నెయ్యి వేయాలి. నూనెవేడి అయ్యాక డ్రై ఫ్రూట్స్ వేసి వేగించాలి. తరువాత పాలు, పంచదార వేసి కలపాలి. ఇప్పుడు కోవా వేసి మరగనవ్వాలి. చివరగా సేమ్యా వేసి మరో రెండు నిమిషాలపాటు ఉడికించి దింపాలి. బౌల్‌లోకి తీసుకుని డ్రై ఫ్రూట్స్‌తో గార్నిష్ చేసి సర్వ్ చేసుకోవాలి. ❑



# సూపర్12 మ్యాచ్‌లకు వరుణుడి ఆటంకం!



**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియా చరిత్రలో తొలిసారి టి20 ప్రపంచకప్‌కు ఆతిథ్యం ఇస్తున్న సంగతి తెలిసిందే. ఐసిసి టి20 ప్రపంచకప్ 2022 ఈనెల 16న ప్రారంభించారు. ప్రస్తుతం గ్రూప్‌మ్యాచ్‌లు జరుగుతుంటే శనివారంనుంచి సూపర్12 మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. ప్రారంభ మ్యాచ్ ఆతిథ్యజట్టు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌ల మధ్య జరుగుతుంది. 22న ఈ మ్యాచ్ జరుగుతుంటే 23న భారత్‌పాక్‌మధ్య మ్యాచ్ జరుగుతుంది.

ఇక మెల్‌బోర్న్‌పరంగా ఆదివారంమ్యాచ్‌కు 90శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. 10 నుంచి 25 మిల్లీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉందని బ్యూరో ఆఫ్‌మ ఎటీరియాలజీ వెల్లడించింది సెప్టెంబరులో ఈ ఏడాది లానియా ఈవెంట్ వేసవి అంతా ఉండకపోవచ్చని చెపుతోంది. దీనితో సూపర్ 12 మ్యాచ్‌లకు వర్షం ఆటంకాలు తప్ప వన్న భావన వ్యక్తం అవుతోంది. మెల్‌బోర్న్‌లోని క్రికెట్‌గ్రౌండ్‌లో ఆదివారం భారత్ తన ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడుతోంది. సిడ్నీలో వర్షం పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, 90శాతం జల్లులుపడతాయని, ఉరుములతోకూడిన వర్షం కురిసే అవకాశం ఉందని స్థానిక వాతావరణశాఖ వెల్లడించింది. ఇదిలా ఉంటే శనివారం సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో న్యూజిలాండ్‌తో ఆస్ట్రేలియా తలపడుతోంది. గత ఏడాది ఐసిసి టి20 వరల్డ్‌కప్ 2021ఫైనల్‌లో ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌ను ఓడించి పొట్టిఫార్మాట్‌లో మొదటిప్రపంచకప్ ఎగరేసుకుపోయింది. ఈపుడు ఈమ్యాచ్‌లో గెలిచి వరల్డ్‌కప్ బోణీకొట్టాలనిచూస్తోంది. అయితే సిడ్నీలో 1నుంచి మూడు మిల్లిమీటర్ల వర్షంకురుస్తుందని, 80శాతం భారీ వర్షాలే ఛాన్స్ అనివాతావరణశాఖ ప్రకటించింది.

ఇక ఇండియా కివీస్‌జట్టుకు వార్మప్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్ వార్మప్‌మ్యాచ్‌కూడా వర్షంతో మధ్యలోనే నిలిచి పోయింది. తర్వాతజరిగే ఆస్ట్రేలియా న్యూజిలాండ్, భారత్ పాక్ మ్యాచ్‌లకు సైతం వరుణుడి గండం తప్పదన్న హెచ్చరికలు అందుతున్నాయి. దీనితో ప్రత్యేకించి భారత్; పాక్, ఆసీస్ అభిమానులకు తీవ్ర నిరాశకలుగుతోంది.



# సూపర్12లోకి జింబాబ్వే ఎంట్రీ

## ఐదు వికెట్ల తేడాతో స్కాట్లాండ్‌పై విజయం

**గీలార్డ్:** టి20 ప్రపంచకప్‌టోర్నీలో పాల్గొన్న జింబాబ్వేజట్టు సూపర్12లోప్రవేశించింది. గ్రూప్బిలో భాగంగా స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో జింబాబ్వే ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. 133 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జింబాబ్వే 18.3 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టంతో టార్గెట్‌ను ఛేదించింది. క్రెయింగ్ ఇర్విన్(58') పరుగులు చేసాడు. కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడితే సికిందర్‌రజా 23 బంతుల్లో 40 పరుగులు కీలక ఇన్నింగ్స్ ఆడాడు. చివరిలో జింబాబ్వే వరుసగా వికెట్లు కోల్పోయినప్పటికీ మిల్టన్ షుంబా 11, రియాన్‌బర్ల్ తొమ్మిది పరుగులుచేసి జట్టును గెలిపించారు. స్కాట్లాండ్ బౌలర్లలో జోష్ డేవీ రెండు బ్రాడ్‌వీల్, మార్క్‌వాట్, మైకెల్ లీస్క్‌లు తలా ఒక వికెట్‌తీసారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్‌చేసిన స్కాట్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరువికెట్ల నష్టానికి 132 పరుగులుచేసింది. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో ఒక్కసిక్సర్‌కూడా లేకపోవడం విచిత్రం. స్కాట్లాండ్ ఇన్నింగ్స్‌లో మున్సీ 54 పరుగులతో టాప్‌స్కోరర్‌కాగా మెక్ లియోడ్ 25 పరుగులుచేసాడు. జింబాబ్వే బౌలర్లలో చతరా, నగర్వాలు తలా రెండు వికెట్లు తీయగా ముజరబాని, సికిందర్‌రజాలు చెరొక వికెట్‌తీసారు. జింబాబ్వే జట్టు గ్రూప్‌బి టాపర్‌గా సూపర్12లో ఇండియా ఆకిస్థాన్‌లు ఉన్న గ్రూప్2లోకి రాగా వెస్టిండీస్‌పై విజయం సాధించిన ఐర్లాండ్ బి2గా ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలున్న గ్రూప్వన్‌లోకి అడుగుపెట్టింది. ఇక సూపర్12లో గ్రూప్‌వన్‌లో ఆస్ట్రేలియా ఇంగ్లండ్, న్యూజిలాండ్, శ్రీలంక, ఐర్లాండ్‌లు ఉండగా గ్రూప్2లో ఇండియా, పాకిస్థాన్, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, జింబాబ్వేలున్నాయి.

# విండీస్‌కు ఐర్లాండ్ షాక్

## తొమ్మిది వికెట్ల తేడాతో విండీస్ ఓటమి

## ఇంటిముఖం పట్టిన వెస్టిండీస్ టీమ్



**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ టోర్నీలో ఐర్లాండ్‌జట్టు అద్భుతాలుచేసింది. టాప్‌జట్టు వెస్టిండీస్‌కు షాక్ ఇచ్చి టి20 ప్రపంచకప్ సూపపర్12లోకి దూసుకువచ్చింది. గ్రూప్‌బినుంచి అర్హత సాధించిన జట్టుగా నిలిచింది. అయితే జింబాబ్వే స్కాట్లాండ్ జట్లలో విజేతను బట్టి స్థానం మారుతుంది. టి20 ప్రపంచకప్‌లో రెండుసార్లు టైటిల్‌ను కొట్టిన వెస్టిండీస్ ఈసారి మాత్రం క్వాలిఫయర్‌రౌండ్‌లోనే ఇంటిముఖం పట్టింది. నికోలస్ పూరన్ నాయకత్వంలోని విండీస్ కీలకమైన పోరులో ఐర్లాండ్ చేతిలోఘోర పరాభవం ఎదుర్కొంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనచేసిన ఐర్లాండ్ తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన విండీస్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 146 పరుగులుచేసింది. బ్రాండన్‌కింగ్ 62 పరుగులుచేసి అర్ధశతకం సాధించగా ఛార్లెస్ 24, ఓడియన్‌స్మిత్ 19 పర్వాలేదనిపించారు. అయితే ఐర్లాండ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులను సంధించడంతో భారీ స్కోరును సాధించలేకపోయారు. ఐర్లాండ్ బౌలర్లలో డెలాని మూడు, బారీ సిమిసింగ్‌చెరోవికెట్‌తీసారు. అల్జారీ జోసెఫ్, జేసన్ హోల్డర్, మెక్కాయ్ వంటిపేసర్లు ఉన్న వెస్టిండీస్‌ను ఎదుర్కొనడం ఐర్లాండ్‌కు కష్టమనే భావనను పటాపంచలుచేస్తూ ఓపెనర్లు అదరగొట్టారు. తొలి వికెట్‌కు పాల్ స్టిర్లింగ్ 66, ఆండ్రూ బాల్బిర్నీ 37, కేవలం 7.3 ఓవర్లలోనే 73 పరుగులజోడించి బోణీచేసారు. బాల్బిర్నీ ఔట్ అయినా ఐర్లాండ్ ఇన్నింగ్స్ స్పీడ్ ఏమాత్రం ఆగలేదు. లోర్కాన్ టక్కర్ 45తో కలిసి స్టిర్లింగ్ విజయతీరాలకు చేర్చారు. ఈ క్రమంలో అర్ధ సెంచరీకూడా పూర్తిచేసాడు. కేవలం ఒక్క వికెట్‌ను మాత్రమే కోల్పోయిన ఐర్లాండ్ 17.3 ఓవర్లలో 150 పరుగులుచేసి విజయం సాధించింది. విండీస్ బలర్ అకీల్ హోసేన్ వికెట్‌తీసాడు.



# వరల్డ్ షూటింగ్‌లో భారత్‌కు రజతం

**కైరో:** ప్రపంచ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ మరో రజతపతకం గెలిచింది. 25 మీటర్ల ర్యాపిడ్‌ఫైర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత ద్వయం రెండోస్థానంలో నిలిచింది. ఫైనల్‌లో అనీశ్, సిమ్రన్‌ప్రీత్‌కౌర్ ద్వయం 14:16 స్కోరుతో ఉక్రెయిన్‌కు చెందిన యులియా కొరస్టైలోపోఓవా మాక్సిమ్ హోరడైనెట్స్ చేతిలో ఓటమి పాలయ్యారు.

తాజా వెండిపతకంతో ప్రపంచ ఛాంపియన్షిప్‌లో భారత్ మొత్తం పతకాలు 26కి చేరాయి. జట్టు రెండోస్థానంలో కొనసాగుతోంది. ఈ పతకాల్లో పది స్వర్ణాలు, ఆరు రజతాలు, పది కాంస్యపతకాలు ఉన్నాయి. జూనియర్ మహిళల ఎయిర్‌పిస్టల్‌లో వర్ష సింగ్ 0.2 పాయింట్లతో కాంస్య పతకం కోల్పోయింది.

వీటిలోమూడు పతకాలను చైనాయే గెలిచింది. క్వాలిఫికేషన్ అగ్రస్థానం సాధించిన ఇషాసింగ్ ఐదోస్థానానికే పరిమితం అయింది.

# ఎంసిఎ అధ్యక్షుడిగా అమోల్ కాలే

## భారత్‌మాజీ క్రికెటర్ సందీప్‌పాటిల్ ఓటమి



**ముంబయి:** ముంబై క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ) ఎన్నికల్లో భారత మాజీ బ్యాటర్‌కోచ్ సందీప్‌పాటిల్ ఓటమి చెందారు. మహారాష్ట్ర అధికారపార్టీ బలపరిచిన అభ్యర్థి అమోల్ కాలే విజయం సాధించారు. గతంలో కాలే ఎంసిఎ ఉపాధ్యక్షుడుగా ఉన్నారు. బిసిసిఐ కోశాధికారిగా కొత్తగా ఎన్నికైన ముంబయికి చెందిన బిజెపి ఎమ్మెల్యే ఆశిష్ షెలార్‌కాలేకు మద్దతిచ్చారు. పాటిల్‌పై కాలే 25 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 370 ఓట్లున్న ఎలక్టోరల్ కళాశాలలో కాలేకు 183 ఓట్లురాగా పాటిల్ 158 ఓట్లుసాధించారు. క్రికెట్‌కు సందీప్ చేసిన సేవలు గౌరవిస్తానని అమోల్‌కాలే అన్నారు. ఆయన అనుభవం ఉపయోగించుకుంటామన్నారు. ఎన్నికల్లోప్రత్యర్థులమే కానీ మంచి మిత్రులమని, సందీప్‌పై తనకున్న గౌరవం చెక్కుచెదరదని కాలే అన్నారు. భారత్‌కు సందీప్ ఒక గొప్ప క్రికెటర్ అని ఆయన నైపుణ్యం, అనుభవం ఎప్పటికీ వినియోగించుకుంటామని కొత్త అధ్యక్షుడు అమోల్‌కాలే అన్నారు. మా బృందం ఓటమిని అంగీకరించామని, ఎన్నికైన ప్యానెల్‌కు సంపూర్ణ సహకారం అందిస్తామని పాటిల్ అన్నారు.

## వాణిజ్యం

# ఇటిఎఫ్ బాండ్‌లకు రెట్టింపు రిటర్నులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** భారత్ బాండ్ ఇటిఎఫ్‌ల పరిధిలోని నిర్వహణ ఆస్తులు (ఎయుఎం) రెండున్నరేళ్లలోనే రికార్డు స్థాయికి చేరాయి. రూ.50వేల కోట్ల మార్క్‌ను అధిగమించాయి. వీటి నిర్వహణ బాధ్యతలు చూస్తున్న ఎడెల్వీజ్ మ్యూచువల్ ఫండ్ ఈ వివరాలను ప్రకటించింది. 2019 డిసెంబర్‌లో భారత్ బాండ్ ఇటిఎఫ్ మొదటి విడత ఇష్యూ రావడం విశేషం. అప్పటి నుంచి ఐదు ఇష్యూలు పూర్తయ్యాయి. వీటి మెచ్యూరిటీ 2023, 2025, 2030, 2031లో తీరనుంది. 'ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక బలం, ఇన్వెస్టర్లలో వాటి పట్ల ఉన్న విశ్వాసానికి భారత్ బాండ్ ఇటిఎఫ్‌ల విజయం నిదర్శనం. మన తొలి డెట్ ఇటిఎఫ్ అద్భుత విజయం సాధించడం పట్ల సంతోషంగా ఉంది' అని కేంద్ర ఆర్థిక శాఖ పరిధిలో పనిచేసే దీపమ్ కార్యదర్శి తుహిన్‌కాంత పాండే తెలిపారు. ఎఎఎ రెటెడ్ కలిగిన ప్రభుత్వరంగ కంపెనీలతో కూడిన నిఫ్టీ భారత్ బాండ్ సూచీల్లో భారత్ బాండ్ ఇటిఎఫ్‌లు ఇన్వెస్ట్ చేస్తాయి. భారత్ బాండ్ ఇటిఎఫ్‌ల ఘన విజయంతో ఇతర అస్సెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలు 2019 తర్వాత సుమారు 30 వరకు టార్గెట్ మెచ్యూరిటీ ఫండ్స్‌ను తీసుకురావడం విశేషం. ప్యాసివ్ డెట్ విభాగంలో రూ.60వేల కోట్ల ఎయుఎంతో ఎడిల్వీజ్ మ్యూచువల్ ఫండ్ అగ్రగామిగా చేరుకోవడానికి భారత్ బాండ్ ఇటిఎఫ్‌లు దోహదపడ్డాయి.



# స్టాక్ సూచీలకు కలిసొచ్చిన వారం



**ముంబై, అక్టోబరు 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరు రోజులు లాభాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటియీ, దేశీయ సూచిలు లాభాల్లో కొనసాగాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సెన్సెక్స్, నిఫ్టీలు దాదాపు చివరి గంటన్నర వరకు అదే దారిలో కొనసాగించాయి. సెన్సెక్స్ ఉదయం 59,381.36 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 104.25 పాయింట్లు లాభపడి 59,307.15 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 12.35 పాయింట్లు పెరిగి 17,576.30 పాయింట్ల వద్ద నిలిచింది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, కోటక్ మహీంద్రా బ్యాంకు, నెస్లే ఇండియా, టైటాన్‌కంపెనీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, ఏసియన్ పెయింట్స్, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్‌టిపిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి.

# ఇపిఎఫ్‌లో పెరిగిన చందాదారులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 21:** దేశంలో వివిధ రంగాలలో ఉద్యోగుల సంఖ్య పెరిగిపోయింది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఆగస్టు 2022 నెలలో 16.94 లక్షల మంది సభ్యులను చేరుకుంది. గతేడాది ఆగస్టుతో పోలిస్తే ఈ సంఖ్య 14.4 శాతం ఎక్కువ. ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన రెగ్యులర్ జీతంపై ఉంచిన ఉద్యోగుల తాత్కాలిక గణాంకాల ప్రకారం, ఆగస్టులో మొత్తం 16.94 లక్షల మంది సభ్యులలో దాదాపు 9.87 లక్షల మంది కొత్త సభ్యులు ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చారు.




ఆగస్టు నెలలో 9.87 లక్షల మంది కొత్త సభ్యులలో 58.32 శాతం మంది 18 నుంచి 25 సంవత్సరాల వయస్సు గలవారేనని నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 7.07 లక్షల మంది సభ్యులు పథకం నుంచి నిష్క్రమించారు. కానీ ఇపిఎఫ్ఒ కింద ఉన్న సంస్థల్లో చేరారు. వారి ఖాతాల నుంచి చివరి ఉపసంహరణ ఆప్షన్‌ను ఎంచుకోకుండా, ఈ వ్యక్తులు తమ నిధులను మునుపటి పిఎఫ్ ఖాతాకు బదలీ చేశారు. పురుషులు, స్త్రీలను విశ్లేషిస్తే 3.63 లక్షల మంది మహిళలు పూర్తిగా పిఎఫ్‌లో చేరారు. అలాగే ఒక సంవత్సరం క్రితంతో పోలిస్తే మహిళల సభ్యత్వం 22.60 శాతం పెరిగింది. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్, బీహార్‌లలో నెలవారీ ప్రాతిపదికన పూర్తిగా ఇపిఎఫ్ఒ పరిధిలోకి వచ్చే సభ్యుల సంఖ్య పెరుగుతోంది.

75 Azadi Ka Amrit Mahotsav

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI)
కార్డ్ హోల్డర్లు తమ కార్డులను టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తుంది

కార్డ్ హోల్డర్ల ప్రయోజనాలను కాపాడేందుకు, అక్టోబరు 1, 2022 నుండి అమలులోకి వచ్చేలా, కార్డ్ నెట్‌వర్క్‌లు మరియు కార్డ్ జారీచేసేవారు కాకుండా ఇతర సంస్థలు కార్డ్ నంబర్, గడువు తేదీ మొదలైన కార్డ్ డేటాను నిల్వ చేయరాదని RBI ఆదేశించింది (కార్డ్-ఆన్-ఫైల్ CoF). అదే సమయంలో, కార్డ్ హోల్డర్లకు అసౌకర్యం కలగకుండా చూసేందుకు, RBI CoF Tokenisationని ప్రవేశపెట్టింది. టోకనైజేషన్ చేయబడింది, తద్వారా కార్డ్ హోల్డర్ ప్రతి లావాదేవీకి కార్డ్ వివరాలను నమోదు చేయకుండా ఈ సౌలభ్యాన్ని ఆస్వాదిస్తూనే ఉంటారు; అదే సమయంలో వ్యాపారి కార్డ్ వివరాలను నిల్వ చేయడు లేదా ఉపయోగించడు, ఇది కార్డ్ వివరాలను కోల్పోకుండా మరియు సంబంధిత దుర్వినియోగాన్ని నిరోధిస్తుంది. టోకెన్ల ఉపయోగం కార్డ్ లావాదేవీల భద్రత మరియు సౌలభ్యాన్ని పెంపొందిస్తుంది మరియు కార్డ్ హోల్డర్ల ఆసక్తిని కలిగి ఉంటుంది.

టోకనైజేషన్ లేదా కార్డ్-ఆన్-ఫైల్ (CoF) టోకనైజేషన్ అంటే ఏమిటి?

1. టోకనైజేషన్ (లేదా CoF Tokenisation) మీకు సౌలభ్యం ఉన్న ఏ సమయంలోనైనా చేయవచ్చు.
2. టోకనైజేషన్ అనేది డెబిట్ లేదా క్రెడిట్ కార్డ్ వివరాలను టోకెన్ అని పిలిచే ప్రత్యేకమైన ప్రత్యామ్నాయ కోడ్‌తో భర్తీ చేసే ప్రక్రియ.
3. టోకనైజేషన్ అనేది ఆన్‌లైన్/ఇ-కామర్స్ లావాదేవీలకు మాత్రమే సూచించబడుతుంది మరియు ముఖాముఖి లేదా పాయింట్ ఆఫ్ సేల్ (PoS) లావాదేవీలకు కాదు.
4. ప్రతి కార్డుకు మరియు ప్రతి ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారి వద్ద టోకనైజేషన్ ఒక్కసారి మాత్రమే చేయాలి. ప్రతి టోకెన్ ప్రత్యేక కార్డ్ మరియు ప్రత్యేక ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారికి ప్రత్యేకంగా ఉంటుంది. కార్డ్ హోల్డర్ ఎన్ని ఆన్‌లైన్/ఇ-కామర్స్ వ్యాపారుల వద్ద అయినా కార్డ్‌ను టోకనైజ్ చేయవచ్చు.
5. టోకెన్ సృష్టించబడిన వ్యాపారికి కాకుండా మరే ఇతర వ్యాపారికి చెల్లింపు కోసం ఉపయోగించబడదు.
6. ఒకసారి టోకెన్ సృష్టించబడిన తర్వాత, భవిష్యత్తులో లావాదేవీలు చేపట్టడానికి కార్డ్ హోల్డర్ టోకెన్ వివరాలను నమోదు చేయనవసరం లేదా గుర్తుంచుకోవాల్సిన అవసరం లేదు. టోకనైజ్ చేయబడిన కార్డ్‌ని గుర్తించడం కోసం, చెక్‌అవుట్ ప్రాసెస్ సమయంలో కార్డ్‌ని చివరి నాలుగు అంకెలు ప్రదర్శించబడతాయి.
7. కార్డ్ హోల్డర్లు వారి స్వంత ఎంపిక ప్రకారం వారి టోకెన్‌లను డి-రిజిస్టర్ చేసుకోవడానికి కూడా ఒక ఎంపికను కలిగి ఉంటారు.

కార్డును టోకనైజ్ చేయడం ఎలా?

1. టోకనైజేషన్ని ఎంచుకోవడానికి, కార్డ్ హోల్డర్ వ్యాపారి వెబ్‌సైట్/అప్లికేషన్‌లో వన్-టైమ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేయించుకోవాలి.
2. నమోదు చేసుకోవడానికి, కార్డ్ హోల్డర్ కార్డు వివరాలను నమోదు చేసి సమ్మతిని అందించాలి. కార్డ్ జారీచేసేవారు OTP వంటి అదనపు ప్రమాణీకరణ కారకం ద్వారా సమ్మతిని ధృవీకరిస్తారు.

కార్డ్ హోల్డర్లు తమ కార్డ్‌ను సురక్షితమైన, అతుకులు లేని మరియు అనుకూలమైన అనుభవాన్ని పొందేందుకు టోకనైజ్ చేయమని ప్రోత్సహిస్తారు.

*ఈ సలహా సమాచారం మరియు సాధారణ మార్గదర్శక ప్రయోజనం కోసం మాత్రమే RBI ద్వారా జారీ చేయబడింది. స్పష్టీకరణ లేదా వివరణ కోసం, ఏదైనా ఉంటే, RBI జారీ చేసిన సంబంధిత సర్క్యులర్‌లు మరియు నోటిఫికేషన్‌ల ద్వారా ఒకరు మార్గనిర్దేశం చేయబడవచ్చు.*

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.